జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 21 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 105 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:53 AM , సూర్యాస్తమయం : 06:49 PM. దిన ఆనందాది యోగము : సౌమ్య యోగము , ఫలితము: సర్వ సౌభాగ్యం, కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భారత్ కోసం గగనతలం తెరిచిన ఇరాన్

**ఇరాన్ నుంచి భారతీయ విద్యార్థులు వెనక్కి**

న్యూఢిల్లీ,జూన్ 20(ప్రజాజ్యోతి): ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ఉధృతమవుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇండియాకు ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తూ ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయ విద్యార్థులు తిరిగి

మిగతా1 2లో..

## ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే

**అమిత్ షా వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్**

న్యూఢిల్లీ,జూన్20(ప్రజాజ్యోతి): ఇంగ్లీష్ మాట్లాడే వాళ్లు త్వరలోనే సిగ్గుపడాల్సి వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ శుక్రవారంనాడు తప్పుపట్టారు. దేశంలోని పేద పిల్లలను ఉన్నత

మిగతా 2లో..

# బేషజాలు లేవు

## బనకచర్లపై ఏపీ సీఎంతో చర్చలకు సిద్ధం

- జలవివాదాల పరిష్కారానికి ముందుంటాం
- ఏపీతో కలసి వెళ్లాలన్నదే మా సిద్ధాంతం
- ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు కోరుకోవడం లేదు
- 23న కేబినేట్‌లో చర్చించి ఏపీని చర్చలకు ఆహ్వానిస్తాం
- బిఆర్ఎస్ హయాంలోనే బనకచర్లకోసం జీవోలు
- హరీష్ ఇవ్వాళ మాటల్లో అర్థం లేదు
- ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్ రెడ్డి

బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎపి సిఎం చంద్రబాబుతో కలసి మాట్లాడేందుకు తనకు అభ్యంతరం లేదన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బనకచర్ల–గోదావరి ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. 23న కేబినేట్ భేటీలో దీనిపై చర్చిస్తామని అన్నారు. ఎపి సిఎంను తామే ఆహ్వానిస్తామని కూడా అన్నారు. 'ఏపీ.. కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైంది. పీఎఫ్ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేదికాదు. ఆంధ్రప్రదేశ్ ప్రీ ఫీజబులిటీ రిపోర్ట్ (పీఎఫ్ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోంది.





న్యూఢిల్లీ,జూన్20(ప్రజాజ్యోతి): బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైంది. ఇద్దరు సీఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం. ఒక రోజు కాదు నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాలమధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయన్నారు. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం. వివాదాల పరిష్కారంలో నాకెలాంటి బేషజాలు లేవు. ఇద్దరు వ్యక్తులు కాదు.. రాష్ట్రాల మధ్య వ్యవహారం ఇది. విభజనచట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలి. విభజన చట్టం ప్రకారం గతంలో సీఎంల స్థాయిలో చర్చలు జరిపాం. అనేక అంశాలను సీఎం స్థాయిలో చర్చించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దు. పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు. కింది రాష్ట్రంగా ఏపీకి హక్కులు ఉన్నాయంటున్నారు. అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయి. ఈనెల 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది. కేబినెట్‌లో బనకచర్లపై చర్చిస్తాం. ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తాం. మోదీ

మిగతా 2 లో..



## అంధ విద్యార్థుల గీతాలాపన..

**భావోద్వేగంతో కంటతడి పెట్టిన రాష్ట్రపతి ముర్ము**

డెహ్రాడూన్,జూన్20(ప్రజాజ్యోతి): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వేదికపైనే భావోద్వేగానికి గురయ్యారు. కంట తడి పెట్టారు. రాష్ట్రపతి తన 67వ పుట్టినరోజు సందర్భంగా డెహ్రాడూన్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు అంధ విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ గీతాలు ఆలపించారు. ఈ క్రమంలోనే ద్రౌపది ముర్ము భావోద్వేగానికి లోనయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఉత్తరాఖండ్‌లో మూడు రోజుల పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి డెహ్రాడూన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విజువల్లీ హ్యాండీక్యాప్డ్ డిసేబిలిటీ (ఎన్ఐఈపీవీడీ)ని సందర్శించారు.

మిగతా 2 లో..

## యోగాతో యోగ్యత వస్తుంది

- ఎల్బీ స్టేడియం యోగాలో వెంకయ్యనాయుడు
- కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్, తదితరులు



హైదరాబాద్,జూన్20(ప్రజాజ్యోతి): యోగా చేస్తే యోగ్యులు అవుతారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. ఎల్బి స్టేడియంలో జరిగిన యోగా కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. మానసిక శక్తులను ఏకం చేసేది యోగా అని ప్రశంసించారు. విశ్వమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, శాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ సంకల్పమని స్పష్టం చేశారు. యోగాకు మతం లేదు జాతి లేదని, యోగా మన జీవన విధానమని తెలియజేశారు. ప్రపంచంలోనే

మిగతా 12 లో..



## ఆమడదూరంలో ఆటవిక రాజ్యం

**బలమైన అభివృద్ధి దిశగా బీహార్ పయనం**

- ఆటవిక రాజ్యం నుంచి బీహార్‌ను బయటపడేశాం
- 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లు వేశాం
- 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్, 26 కోట్ల మందికి మంచినీటి సరఫరా
- పేదలకు మరో మూడుకోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తాం
- మళ్లీ ఆటవిక రాజ్యాన్ని రాకుండా అడ్డుకోవాలి
- బీహార్ పర్యటనలో ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు
- ఒడిశాలో నవశకం ప్రారంభం అయ్యింది
- ఏడాది పాలనలో ఎంతో మార్పు కనిపిస్తోంది
- రూ.18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులకు ప్రారంభం
- జగన్నాథుడి కోసం ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా
- **ఒడిశా పర్యటనలో ప్రధాని మోడీ**

పాట్నా,జూన్20(ప్రజాజ్యోతి): బీహార్‌ను ఆటవిక రాజ్యంలోకి నెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో

మిగతా 2 లో..

## కడియం శ్రీహరిది నల్లికుట్ల వ్యవహారం

**నా మంత్రి పదవి పోతుందని ప్రచారం చేస్తాడా!!**

- టిడిపిలో సాగించుకున్నట్లు ఇక్కడ సాగదు
- నాముందు కూర్చోవాలంటేనే నామోషీ ఫీల్
- 22న జరగాల్సిన భద్రకాళి అమ్మవారి బోనాలు వాయిదా
- మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి కొండా సురేఖ విమర్శలు



వరంగల్,జూన్ 20(ప్రజాజ్యోతి): నా మంత్రి పదవి పోతుందంటూ కడియం శ్రీహరి తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని మంత్రి కొండా సురేఖ మండిపడ్డారు. తన ముందు కూర్చోవడానికి కడియం నామోషీగా ఫీలవుతున్నారని అన్నారు. మీడియాతో ఆమె ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. పలు అంశాలపై స్పందించారు. కడియం శ్రీహరిపై విమర్శలు గుప్పించారు. ఈసందర్భంగా ఉమ్మడి వరంగల్‌లోని కాంగ్రెస్ కీలక నేతలపై మంత్రి కొండా సురేఖ హాట్ కామెంట్స్ చేశారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నల్లికుట్ల మనిషి అని ఆరోపించింది. నేను మంత్రిగా ఉంటే నా ముందు కూర్చోవడానికి నామోషీగా ఫీల్ అవుతున్నాడని పేర్కొనింది. అందుకే నా మంత్రి పదవి పోతుందంటూ తప్పుడు ప్రచారం చేపిస్తున్నాడు అని తెలిపారు. ముఖ్యమంత్రి దగ్గరకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దగ్గరకు వెళ్లి

మిగతా 2 లో..

## కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం

**టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

హైదరాబాద్,జూన్ 20(ప్రజాజ్యోతి): మాజీ ఎమ్మెల్సీ, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరామని, డీసీసీ పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక స్పందిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. కొండా మురళి పరకాల సీటుపై రేవూరి ప్రకాశ్ రెడ్డిపై ఘాటు

మిగతా 12 లో..

## మరోమారు సిట్ కార్యాలయానికి ప్రభాకర్ రావు

**సుదీర్ఘంగా విచారించిన అధికారులు**

హైదరాబాద్,జూన్ 20(ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును శుక్రవారం కూడా సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు.

మిగతా 2 లో..

## అభివృద్ధికి కొత్త నిర్వచనం తెలంగాణ

- ఆర్థిక అభివృద్ధే కాంగ్రెస్ సిద్ధాంతం
- సామాజిక న్యాయం పునాదిపై ఆర్థిక అభివృద్ధి
- పెట్టుబడులకు సరైన వేదిక హైదరాబాద్
- అసోచామ్ సదరన్ కౌన్సిల్ సదస్సులో భట్టి




హైదరాబాద్,జూన్20(ప్రజాజ్యోతి): ఆర్థిక అభివృద్ధి తో పాటు మానవీయ కోణాన్ని జోడిస్తూ తెలంగాణ రాష్ట్రం లోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి ఓ కొత్త నిర్వచనాన్ని రచిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన హైదరాబాదులోని అసోచామ్ సదరన్ కౌన్సిల్ సదస్సు అవార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ, సామాజిక, పర్యావరణ బాధ్యత లతో కూడిన తెలంగాణను నిర్మించేందుకు యావత్ క్యాబినెట్ కట్టుబడి పని చేస్తుంది అన్నారు. మనం ఇప్పుడు అపార వనరులు ఉన్నా కానీ అసమానతలు ఉన్న ప్రపంచంలో జీవిస్తున్నాం అన్నారు. ' ' ట్రికిల్ డౌన్' ఆర్థిక వ్యవస్థలు పనిచేయలేవని స్పష్టం అయ్యింది, ఇప్పుడు కేవలం ' లిఫ్ట్ ఆల్' అందరినీ అభివృద్ధి చేయాలన్నది అనివార్యం అన్నారు. ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం

మిగతా 12 లో..

# సంపాదకీయం


## ఆరోగ్య ప్రదాయిని యోగా !

నవ్వించడం యోగం..నవ్వకపోవడం రోగం అన్నారు. నవ్వుకూడా ఓ ఆరోగ్య ప్రక్రియ అని అందరూ తెలుసుకోవాలి. ఇకపోతే యోగా అన్నది భారతీయ జీవన విధానంలో ఉన్న ప్రాచీన ప్రక్రియ. ఇది శాస్త్రీయంగా రుజువు చేయబడింది. యోగాను పరిచయం చేసిన మనదేశం..ఇప్పుడు అంతర్జాతీయ యోగాను కూడా జరుపుకునేలా చేసింది. మనావులు ఎక్కడ ఉన్నా, ఏ స్థితితలో ఉన్నా యోగా వల్ల అనేకానేక రుగ్మతలను నిర్మూలించవచ్చు. యోగాతో శరీరం క్రమపద్ధతిలో మార్పు చెందడమే గాకుండా, జీర్ణప్రక్రియయతో పాటు, నాడీ వ్యవస్థను అదుపులో ఉ ంచుతుంది.. ఓ రకంగా చెప్పాలంటే యోగా అలవర్చుకున్న వారికి వారి శరీరం చెప్పినట్లుగా నడుచుకుంటుంది. విజ్ఞానశాస్త్ర ప్రకారం యోగా అంటేపరిపూర్ణ జీవనసార విధానం. భారతదేశం చేసిన ప్రయత్నంతో ఐక్యరాజ్యసమితి జూన్ 21న అంతర్జాతీయ యోగగా దినోత్సవంగా గుర్తించింది. దీంతో యోగాకు ప్రాధాన్యంతో పాటు, అంతర్జాతీ యంగా దీనిని ఆచరించే వారి సంఖ్య పెరిగింది. యోగా అనేది 5వేల సంవత్సరాల నుండి భారతదేశంలో ఉన్న జ్ఞానం యొక్కఅంతర్భాగంగా గుర్తించారు. యోగా చేస్తున్న వారిలో మానసిక, ఆరోగ్య సమస్యలు ఉండవని నిరూపితం అయ్యింది. నిత్యం యోగా చేసిన వారు ఆనందంగాను, ఉత్సాహంగానూ ఉండడాన్ని గమనించ వచ్చు. యోగ సూత్రాలను సరళంగా, వివరంగా, అందరికి అందుబాటులోనికి తీసుకురావటమే లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అత్యంత లాభాన్ని నిజజీవితంలో ఎలా అనుభవించగలం అన్న అంశం మీద ఇది కేంద్రీకృతమై ఉంటుంది. ఆరోగ్య సమస్యలు గాని, భావావేశాలు గాని, వ్యక్తిగత జీవితం పైన ప్రభావాన్ని చూపుతుంటాయి. అలాంటి వారు యోగా సాధన ద్వారా ఉపశమనం పొందవచ్చని నిరూపింతం అయ్యింది. జీవన సరళిలో చిన్న చిన్న మార్పులతో సమస్యలని సహజంగానే అధిగామించడం సాధ్యమనికూడా తెలుసుకోవచ్చు. నిత్యంయోగా చేస్తూ ఆనందమయ జీవితం పొందడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఓ అరగంటయినా కేటాయిస్తే మంచి ఫలితం దక్కవచ్చు. ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నంగా భావించాలి. యోగాతో మనస్సు, శరీరం అదుపులో ఉంటుందని కూడా నిరూపితం అయ్యింది. ఇది వేల ఏళ్లుగా ఈ ప్రక్రియ సాగుతోంది. అందుకే ఐక్యరాజ్యసమితి మన వినతిని గుర్తించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రకటించింది. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఆరోజు ఉత్తరార్ధ గోళంలో అత్యధిక పగటి సమయం కావడమే. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపుపొందడంతో అదేరోజును అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. యోగా దినోత్సవం అందుబాటులోకి వచ్చాక దీనిని ఓ కార్యక్రమంగగా కాకుండా నిరంతర ప్రక్రియగా ఆచరించడం మొదల య్యింది. అనేక దేశాలు, దీనిని ఆరోగ్యంలో భాగంగా అమలు చేస్తున్నాయి. ముస్లిం దేశాలు సైతం దీని ప్రాధాన్యాన్ని గుర్తించాయి. దీర్ఘకాలిక రోగాలను సైతం అదుపు చేసే అవకాశం యోగా ద్వారా లభించగలదు. చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము, కేవలం కొన్ని శారీరిక కదలికలు ,ఇంకా శ్వాస పక్రియ అని మాత్రమే అనుకుంటారు. నిజానికి మానవుని అనంత మైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయికగా నిరూపితం అయ్యింది. మానవుల ఆరోగ్యాన్ని,శరీరాన్ని, మనసును అదుపులో పెట్టుకునేలా రూపొందించిన అద్భుత ప్రక్రియ యోగ. ఇది ఎంతో ప్రాచీన కాలం నాటిది. రుషుల సాధనతో యోగా ప్రక్రియను రూపొందించారు. ఇది ప్రపంచానికి భారతదేశం అందించిన మహత్తర ప్రక్రియ. యోగాతో మనిషి శరీరం, మనస్సు, ఆరోగ్యం అదుపులో ఉ ండగలవు. దీనిలోజ్ఞాన యోగము (తత్వశాస్త్రము ), భక్తి యోగము , రాజ యోగం మరియు కర్మ యోగములు ఉన్నాయి. యోగాసనాలు అంటే రాజయోగ పక్రియలో పైన చెప్పిన యోగాలన్నిటిలో సమతౌల్యాన్ని , ఏకత్వాన్ని తీసుకువస్తాయి. యోగా అనేది ఆరోగ్యకరమైన శక్తిని పుంజుకునే ఆనందకర మైన అనుభూతి. ఇది సులభమైన, కష్టతర మైన శ్వాసపక్రియతో కూడుకున్నటువంటి పక్రియ. దీనిద్వారా శారీరక , మానసిక సమతౌల్యం ఏర్పడు తుంది. ఇది ఒక బహుముఖ ప్రజ్ఞానాన్నికలిగించే కార్యక్రమం. ఇందులో యోగాసనాలు, శ్వాస పక్రియ, యోగాకి సంబంధించిన జ్ఞానము. ఇంకా ధ్యానము పొందుపరుచబడి ఉంటాయి. శరీరం సౌష్టవంగా ఉండేందకు కూడా యోగా ఉపయోగపడుతుందిం. ఇది నేర్చుకునే విద్యార్థులకు తమను తాము ఇంటి వద్ద నే చేసుకోవచ్చు. ఇది క్రొతగా నేర్చుకునేవారికి,రోజు సాధన చేసుకునేవారికి అన్నిరకముల వయసుల వారికి ఉ పయోగ పడుతుంది. చేసేవారి జీవన విధానములో ఎన్నో గొప్ప మార్పులు చోటుచేసుకున్నాయి. దీర్ఘ కాలికమైన అనారోగ్యాల నుండి బయట పడ్డారు. నెర్చుకునే వ్యక్తులు వారి అనుభూతులని వివవరించారు. వారు ఎంతో సంతోషంగా, ఆతురత తగ్గి,ఓర్పు పెరిగి,కుశల బుద్ధి కలిగి, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతున్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. యోగాలో ఉన్న అద్భుత మేమంటే యోగాసనాలు శరీరానికి ధృడత్వాన్ని, శక్తిని ఇస్తాయి. అందుకే పెద్దవారైన, చిన్నవారైన, ధృడంగాఉన్నవారైన,లేనివారైన ఆసనాలు వేయడానికి ఇష్టపడతారు. సాధన చేస్తున్న కొద్ది ఆసనాల వెనకాల ఉన్న అంతరార్ధం బాగా అవగాహనకు వస్తుంది. ఆసనంలో ఉంటూనే బాహ్య కరమైన శారీరక క్రమం నుంచి అంతరంగిక పరివక్రుత అనుభూతిలోకి వస్తుంది. యోగ ద్వారా గర్భిణుల ఆరోగ్యం కుదుట పడి, టెన్షన్‌ల నుంచి బటపడుతున్న తీరు చూస్తున్నాం. అలాగే ఎన్నోరకాల మానసిక రుగ్మతలకు యోగా ద్వారా పరిష్కారం దక్కుతోంది. యోగ మన జీవితంలోని అంతర్భాగమే. యోగ అనేది ఒక్కొక్క రకంగా అర్థమవుతుంది. యోగాలో ప్రధానమైనది ప్రాణాయామం. అనగా ఒకరి శ్వాస మీద పట్టు సాధించడం. ఇంకా శ్వాసను పీల్చే శక్తిని పెంచడం. సరైన శ్వాస పక్రియ శరీరంలోని అధిక ప్రాణవాయువును రక్తంలోనికి, మెదడులోనికి ప్రసరింపచేసి ప్రనసక్తిని పెంపొందిస్తుంది. ప్రాణాయామం అనేక యోగాసనాలు వేయటంలో దోహదపడుతుంది. ఈ రెండింటి సమ్మేళనము ప్రాణాయామం. యోగాసనాలు శరీరానికి మనస్సుకు స్వత్ఛతను, వ్యక్తిగత అనుసాసనాన్ని ఇస్తాయి. ప్రాణాయామం మెళకువ మనలను లోతైన లేదా ఘాఢమైన ధ్యానములోనికి తీసుకువెళుతుంది. అందుకే విధిగా అంతా యోగాను అలవాటు చేసుకుంటే ఉత్తమమైన జీవన విధానం అలవడుతుంది.

## అంధ విద్యార్థుల గీతాలాపన..

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ, పిల్లలు ఎంతో అందంగా పాడుతుంటే భావోద్వేగానికి గురయ్యారని చెప్పారు. 'కన్నీళ్లు ఆగలేదు. పిల్లలు చాలా చక్కగా పాడారు. ఇది వారి హృదయం లోతుల్లోంచి వచ్చిన పాట' అని అన్నారు.పుట్టుకతోనే వైకల్యంతో పుట్టిన వారిలో ఏదో ఒక ప్రత్యేకత ఉ ంటుందని, వారిలో ఆత్మవిశ్వాసం నింపి ముందుకు తీసుకువెళ్లే ఒకనాటి నిశ్చయంగా వారు సక్సెస్ అవుతారని రాష్ట్రపతి అన్నారు. వైకల్యంతో ఉన్న పిల్లల సాధికారత, సమాన అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పథకాల రూపకల్పన జరుగుతోందని చెప్పారు. వైకల్యంతో పుట్టిన పిల్లల సాధికారత కోసం పని చేస్తున్న ఎన్ఐఈపీవీడీని అభినందించారు. ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మీత్ సింగ్ (రిటైర్డ్), ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బేషజాలు లేవు

మొదటిపేజీ తరువాయి..

సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలి. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలి. విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు. బనకచర్లపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే. 2016, 2018లో ఏపీ సర్కారు రెండు జీవోలు ఇచ్చింది. ఏపీ జీవోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చింది. గోదావరి-పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగం. 86 రోజుల్లో 400 టీఎంసీలు తరలించేలా బనకచర్ల డిజైన్ చేశారు. గోదావరిలో 968 టీఎంసీలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉంది. కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వట్లేదు. కేటాయింపులు వాడుకునే అవకాశం ఇవ్వక పోవడంతోనే వివాదం. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిది. ఈ వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదు' అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రం ఏపీతో వివాదాలు కోరుకోవట్లేదని.. కానీ ఎవరి కోసమో మా హక్కులు వదులుకోబోమని తేల్చి చెప్పారు. జూన్ 23న కేబినెట్ భేటీ నిర్వహించి.. ఇందులో బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చిస్తామన్నారు. ఆ తర్వాత అవసరమైతే మేమే ఒక అడుగు ముందుకేసి బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ గవర్నమెంట్‌ని చర్చలకు ఆహ్వానిస్తామన్నారు. చర్చల ద్వారానే జల వివాదాలకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రాలతో తెలంగాణ అనవసరమైన వివాదాలను కోరుకోవడం లేదని.. పైన ఉన్న కర్ణాటకతో సత్సబంధాలు కొనసాగిస్తున్నట్లే ఏపీతోనూ మంచి రిలేషన్ కొనసాగించుకోవాలనేది మా విధానమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మళ్లీ తెలంగాణ సెంటిమెంటును అడ్డంపెట్టుకుని రాజకీయం చేయాలని చూస్తోందని.. ఇప్పుడు గోదావరి జలాల ఇష్యూని చచ్చిపోయిన బీఆర్ఎస్ సంజీవనిలా వాడుకోవాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. తెలంగాణకు సాగునీటిలో విషయంలో అన్యాయం చేసిందే కేసీఆర్, హరీష్ రావు అని ఫైర్ అయ్యారు. బనకచర్ల ప్రాజెక్టుకు బీజం పడిందే 2016 బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అని గుర్తు చేశారు. 2016-2018లో బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వే చేయాలని ఏపీ ప్రభుత్వం జీవోలు ఇచ్చిందని.. అప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న



బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అభ్యంతరం చెప్పలేదు..? ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఎందుకు కోర్టులను ఆశ్రయించలేదని ప్రశ్నించారు. గోదావరి వరద జలాలను ఏపీకి తరలించుకుపోయేందుకు అపెక్స్ కౌన్సిల్లో అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదం తెలిపారని అన్నారు. కేసీఆర్, హరీష్ రావు చెప్పే అబద్దాలకు దేవుడు కూడా ఆశ్చర్యపోతాడని, నేనేనా వీళ్లను సృష్టించిదని షాక్ అవుతాడని ఎద్దేవా చేశారు. హరీష్ రావు అతి తెలివితో అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. హరీష్ రావు తాటి చెట్టులా పెరిగాడు గానీ సరియైన నాలెడ్జి లేదన్నారు. నీటి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగడానికి ప్రధాన కారకుడు హరీష్ రావు అని ఆరోపించారు. ఇప్పుడు ప్రధాని మోడీకి చంద్రబాబు నాయుడు అవసరం. ఏపీలో మళ్ళీ ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబుకు గోదావరి వరద జలాల అవసరం. అలాగే తెలంగాణలో పార్టీని బతికించుకోవడానికి బీఆర్ఎస్?కు బనకచర్ల ఇష్యూ అవసరం. వీరంతా కలిసి మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేబినెట్ ఆమోదంతోనే కాళేశ్వరం డిజైన్లు రూపొందించారన్న బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలకు తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డికి ట్యూషన్ మాస్టర్ కేసీఆర్.. కేటీఆర్‌కు లైజనింగ్ ఆఫీసర్ కిషన్ రెడ్డి అని సీఎం రేవంత్ సెటైర్ వేశారు.

## కడియం శ్రీహరిది నల్లికుట్ల వ్యవహారం



మొదటిపేజీ తరువాయి..

నా మీద ఉన్నది లేనిది చెబుతున్నాడని చెప్పుకొచ్చారు. తెలుగు దేశం పార్టీలో నడిపించుకున్నట్లు.. ఇక్కడ కూడా నడిపించాలని అనుకుంటున్నాడు అని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. అయితే, నా అదృష్టం ఉంది నేను మంత్రి అయ్యాను.. ఆయనకు అదృష్టం ఉన్నప్పుడు ఆయన కూడా మంత్రి అయ్యాడని కొండా సురేఖ తెలిపారు. నా కూతురికి అదృష్టం లేదు ఎమ్మెల్యే కాలేదు.. కడియం కూతురికి అదృష్టం ఉంది ఎంపీ అయ్యింది.. నేను ఆమె ఎంపీ పదవి తీయాలని అంటున్నానా అని అడిగారు. అలాగే, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై ఆమె తీవ్రంగా మండిపడింది. భద్రకాళీ టెంపుల్ ఎవరి సొత్తు కాదు.. కొందరు తమ సొత్తు అన్నట్లు ఫీల్ అవుతున్నారు.. నాయిని రాజేందర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం సరికాదు.. ఆయన అభివృద్ధిని అడ్డుకుంటున్నారు.. ఆగమశాస్త్రం ప్రకారమే భద్రకాళి అమ్మవారికి బోనం సమర్పించాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించింది. అక్కడ యాటలు కోస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. అమ్మవారు శాఖాహారి అని అందరికీ తెలుసు.. అక్కడ ఏళ్లుగా పని చేస్తున్న పూజార్ల అభిప్రాయం తీసుకున్నాం.. బల్కంపేట దేవాలయం నుంచి బోనం తీసుకువెళ్లి భద్రకాళి అమ్మవారికి సమర్పిస్తామని మంత్రి కొండా సురేఖ వెల్లడించించారు. అయితే ఈనెల 22న జరగాల్సిన భద్రకాళీ అమ్మవారి బోనాలను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించాం. కొందరి అభ్యంతరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నాం. అసాంఘిక శక్తులతో గొడవలు సృష్టిస్తారనే అనుమానం ఉంది. మాంసాహారంతో బోనాలు చేస్తారని కొందరు తప్పుడు సంకేతాలు తీసుకెళ్లారు. భద్రకాళీ బోనాల నిర్వహణపై సంప్రదింపుల తర్వాత కార్యచరణ ప్రకటిస్తాం. ఆగమశాస్త్రం ప్రకారమే భద్రకాళీ అమ్మవారికి బోనం సమర్పిస్తాం. గోదావరి పుష్కరాల విషయంలో కేంద్రం తెలుగు రాష్ట్రాలను సమంగా చూడాలి. తెలంగాణపై వివక్ష చూపొద్దు. గోదావరి పుష్కరాలకు రూ. 200 కోట్లు ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశాం. భద్రాచల రాముడి పాదాల నుంచే గోదావరి ప్రవహిస్తుంది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చొరవ చూపి.. పుష్కరాల కోసం నిధులు ఇప్పించాలి'అని మంత్రి కొండా సురేఖ కోరారు.

## ఆమడదూరంలో ఆటవిక రాజ్యం

మొదటిపేజీ తరువాయి..

బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బిహార్‌లో తాజాగా మరోసారి పర్యటించిన మోదీ.. కాంగ్రెస్, ఆర్జేడీ కూటమిపై నిప్పులు చెరిగారు. బిహార్‌ను 'లైసెన్స్ రాజ్' సుదీర్ఘ కాలం పేదరికంలోనే ఉంచిందని, ఇందులో దళితులే అతిపెద్ద బాధితులుగా మారారని ఆరోపించారు. రాష్ట్రంలోని సివాన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన.. ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు.ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని, 26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు. పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని, తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. 'బిహార్‌ను ఎన్డీయే అభివృద్ధి చేస్తుందనడానికి మర్హౌరా రైలు ఫ్యాక్టరీ ఓ ఉదాహరణ. ఇప్పుడు ఆఫ్రికాలోనూ బిహార్‌కు ప్రశంసలు వస్తాయి. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు పట్టించుకోని సరన్ జిల్లాలోనే ఈ రైల్వే ప్రాజెక్టు కొనసాగుతోంది. తయారీ, ఎగుమతుల్లో ఈ జిల్లా ఇప్పుడు ప్రపంచ పటంలో స్థానం సంపాదించుకుంది. బిహార్ అభివృద్ధిని సుదీర్ఘకాలంగా 'జంగిల్ రాజ్' అడ్డుకుంది. కానీ, ఇప్పుడు బిహార్‌లో తయారైన ఇంజిన్ ఆఫ్రికన్ రైలుకు శక్తినిస్తుంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని మా ప్రభుత్వం చెబుతుంటే.. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం 'పరివార్ కా సాత్' అంటూ వారి కుటుంబ శ్రేయస్సుకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో పేదరికానికి కాంగ్రెస్ 'లైసెన్స్ రాజ్' కారణమన్నారు. నేతల కుటుంబీకులు ధనవంతులు కాగా.. సామాన్యులు మాత్రం పేదలుగానే మిగిలిపోయారన్నారు. రానున్న రోజుల్లో మూడు కోట్ల ఇళ్లు నిర్మిస్తామన్నారు. ప్రజాసేవ చేయకుంటే తాను ప్రశాంతంగా నిద్రపోలేనని.. రాత్రి-పగలు ప్రజల కోసమే పని చేస్తానని వ్యాఖ్యానించారు.

బీహార్ స్వాతంత్ర్య సమరయోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు. సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ కింద 6,600 మంది లబ్దిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై-యూ లబ్దిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్

ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒడిశాలో మొదటిసారిగా ఏర్పడ్డ బీజేపీ ప్రభుత్వం సుపరిపాలన, ప్రజా సేవలతో విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసిందని.. ఇది ఎంతో ప్రత్యేకమైన రోజని ప్రధాని మోడీ అన్నారు. ఈ వార్షికోత్సవం కేవలం ప్రభుత్వ వార్షికోత్సవం మాత్రమే కాదని.. ఇది సుపరిపాలన స్థాపన వార్షికోత్సవమని అభివర్ణించారు. ఏడాదిలో ప్రజలకు సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి మోహన్ మాఝి, ఆయన మొత్తం బృందాన్ని అభినందిస్తున్నానని అన్నారు. కాగా, 2024 జూన్ లో జరిగిన ఒడిషా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీని మట్టికరిపించి.. ఒడిషా రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా అక్కడ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్రాల్లో సామాజిక ఆర్థిక అభివృద్ధి విషయంలో నవశకం




ప్రారంభమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బిహార్ నుంచి ఒడిశా పర్యటనకు వెళ్లిన ఆయన.. రూ.18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాని మాట్లాడారు. సుపరిపాలన, ప్రజాసేవలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విజయవంతంగా ఒక ఏడాది పూర్తి చేసుకుందని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆహ్వానాన్ని తాను సున్నితంగా తిరస్కరించానని ప్రధాని మోదీ ఈ సందర్భంగా వెల్లడించారు. 'జీ7 సదస్సు కోసం కెనడా వెళ్లినప్పుడు ట్రంప్ ఫోన్ చేశారు. వాషింగ్టన్ మీదుగా వెళ్లాలని సూచించారు. విందులో పాల్గొని చర్చించుకుందామని పిలిచారు. జగన్నాథుడి పుణ్యభూమికి వెళ్లడం నాకు ముఖ్యమని చెప్పా. ఆయన ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించా'అని చెప్పారు. పూరీ జగన్నాథ ఆలయంలోని రత్న భాండాగారాన్ని తెరవాలన్న ప్రజల డిమాండ్‌ను భాజపా ప్రభుత్వం నెరవేర్చిందని మోదీ చెప్పారు. కాంగ్రెస్ పాలనలో భారత్‌లో సుపరిపాలనకు చోటు లేకపోయిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఒడిశా అవినీతి కేంద్రంగా నిలిచిందన్న ప్రధాని.. మౌలిక సదుపాయాల కల్పనలో అప్పటి ప్రభుత్వం విఫలమైందన్నారు. చాలా ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని, క్రమంగా వాటిని అభివృద్ధి చేసేందుకు భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా రూ.18,600 కోట్ల విలువైన 105 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. 'ఒడిశా విజన్ డాక్యుమెంట్'ను ఆవిష్కరించారు. అలాగే పలు కొత్త రైళ్లను ప్రారంభించారు. ఒడిశా పర్యటన అనంతరం.. ప్రధాని విశాఖకు రానున్నారు. రాత్రి అక్కడే బస చేసి, శనివారం ఉదయం ఆర్కే బీచ్‌లో నిర్వహించబోయే యోగా కార్యక్రమంలో పాల్గొననున్నారు.

## భారత్ కోసం గగనతలం తెరిచిన ఇరాన్

మొదటిపేజీ తరువాయి..

స్వదేశానికి వెళ్లేందుకు వీలుగా ఇప్పటికే మూసివేసిన ఎయిర్‌స్పేస్‌ను ఆ దేశం తెరిచింది. దీంతో ఇరాన్ నగరాల్లో చిక్కుకుపోయిన సుమారు 1,000 మంది భారతీయ విద్యార్థులను 'ఆపరేషన్ సింధు' కింద ప్రత్యేక విమానాల్లో న్యూఢిల్లీకి తీసుకువస్తున్నారు. రాబోయే రెండ్రోజుల్లో వీరంతా ఢిల్లీకి చేరుకుంటారు. కాగా, ఇరాన్‌లో ఉంటున్న భారతీయ విద్యార్థులతో వస్తున్న తొలివిమానం శు క్రవారం రాత్రి 11 గంటలకు న్యూఢిల్లీ చేరే అవకాశం ఉంది. రెండో విమానం శనివారం ఉ దయం, మూడో విమానం అదేరోజు సాయంత్రం ఇండియాకు చేరుకుంటాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగుతుండటంతో దాదాపు అన్ని అంతర్జాతీయ విమానాలకు ఎయిర్‌స్పేస్‌ను ఇరాన్ మూసివేసింది. అయితే ఇండియా కోసం ప్రత్యేకమైన క్యారిడార్ ఏర్పాటు చేసి అక్కడి నుంచి తరలించేందుకు ఇరాన్ ప్రభుత్వం అంగీకరించింది. ఇరాన్‌లో 4,000 మందికి పైగా భారతీయులు నివసిస్తుండగా, వీరిలో సగం మంది విద్యార్థులు ఉన్నారు. 'ఆపరేషన్ సింధు' కింద భారత ప్రభుత్వం 110 మంది భారతీయ విద్యార్థులను ఇప్పటికే న్యూఢిల్లీకి తీసుకువచ్చింది. వీరంతా ఇరాన్ నుంచి అర్మేనియా చేరుకోవడంతో అక్కడి నుంచి వారిని ప్రత్యేక విమానంలో ఢిల్లీ తీసుకువచ్చారు. వారం క్రితం ఇజ్రాయెల్ చేసిన మెరుపు దాడులతో ఇరాన్‌లోని అనేక స్థావరాలు ధ్వంసమయ్యాయి. అనంతరం ఇజ్రాయెల్‌పై క్షిపణి, డ్రోన్‌లతో టెహ్రాన్ ప్రతిదాడులకు దిగింది. ఈ నేపథ్యంలోనే తన గగనతలాన్ని మూసివేయడంతో అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిచిపోయాయి. తాజాగా భారతీయ విద్యార్థులను తరలించేందుకు ఇరాన్ ప్రత్యేకంగా మినహాయింపు ఇవ్వడంతో తరలింపు పక్రియ సులభం కానుంది. ఇదిలాఉంటే, ఇరాన్‌లో దాదాపు 4వేల మంది భారతీయులు ఉ ండగా.. అందులో 2వేల మంది విద్యార్థులేనని సమాచారం.

## ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే

మొదటిపేజీ తరువాయి..

విద్యకు దూరం చేసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని అన్నారు. 'ఇంగ్లీష్ అనేది డ్యామ్ కాదు, ఒక బ్రిడ్జి. ఇంగ్లీష్ అంటే సిగ్గు కాదు, పవర్. ఇంగ్లీషు అనేది ఒక చైన్ కాదు, చైన్‌లను బ్రేక్ చేసే పరికరం. ఇండియాలోని పేద పిల్లలు ఇంగ్లీష్ చదువుకోవడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఇష్టం లేదు. వాళ్లను ప్రశ్నించేవారు ఉండకూడదని వారు కోరుకుంటున్నారు. తమతో సమానంగా ఎదగడం కూడా వారికి ఇష్టం లేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రతిరోజూ ఇంగ్లీష్ మాట్లాడవద్దని,హిందీలో మాట్లాడమని చెబుతుం టారని, అయితే ఆర్ఎస్ఎస్, బీజేపీలోని పిల్లల మాత్రం ఇంగ్లీషు విద్యకు వెళ్తుంటారని, దీని వెనుక కారణమేమిటని రాహుల్ ప్రశ్నించారు. ఎందుకంటే పేద పిల్లలు బోర్డ్ రూముల్లోకి ఎంటర్ కారాదని, అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు రాకూడదని వారు కోరుకుంటున్నారని అన్నారు. వాళ్లు ఇంగ్లీషు స్కూళ్లకు వెళ్లి కాంటాక్టులు పెంచుకుంటారని, పేద పిల్లలకు మాత్రం తలుపులు మూసేస్తారని ఆక్షేపణ తెలిపారు. సాధికారతకు మాతృభాషతో పాటు ఇంగ్లష్ చాలా అవసరమని, ఇంగ్లీష్ విద్య విద్యార్థులకు ఆత్మవిశ్వా సాన్ని, ఉపాధిని కల్పిస్తుందని రాహుల్ అన్నారు. దేశంలోని ప్రతి భాష ఆత్మవంటిదని, సంస్కృతి, నాలెడ్జికి ప్రతీక అని అన్నారు. భాషాభివృద్ధి జరగాలని, అదే సమయంలో ప్రతి ఒక్క పిల్లవాడికి ఇంగ్లీష్ బోధించాలని అన్నారు. అప్పుడే ప్రపంచంతో భారత్ పోటీ పడగలుగుతుందని, ప్రతి ఒక్క పిల్లవాడు సమానావకాశాలు పొందగలడని రాహుల్ స్పష్టం చేశారు. తన ఎక్స్ అకౌంట్‌లో హిందీ భాషలో రాహుల్ గాంధీ ఈ పోస్టు చేశారు. ప్రతి భారతీయ భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని, వాటిని ఆదరించాలని, అదే సమయంలో ప్రతి చిన్నారికి ఇంగ్లీష్ భాషను నేర్పాలన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఇండియాకు ఇదో మార్గమని, ఇది ప్రతి పిల్లవాడికి సమాన అవకాశం కల్పిస్తుందన్నారు.

## మరోమారు సిట్ కార్యాలయానికి ప్రభాకర్ రావు

మొదటిపేజీ తరువాయి..

జూబ్లీహిల్స్ పీఎస్‌లోని సిట్ కార్యాలయంలో 8 గంటలకు పైగా ప్రశ్నించారు. ఇప్పటికే ఈనెల 9, 11, 14, 19 తేదీల్లో విచారించిన సిట్ అధికారులు .. శుక్రవారం నిందితులు.. సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా ప్రశ్నించినట్టు సమాచారం. విచారణలో ప్రభాకర్‌రావు సిట్‌కు పూర్తిగా సహకరించలేదని సమాచారం. కీలకమైన ప్రశ్నలకు సమాధానాలు దాటవేసినట్టు తెలుస్తోంది. దర్యాప్తునకు ప్రభాకర్‌రావు సహకరించడం లేదని సిట్ అధికారులు కోర్టుకు తెలిపే అవకాశముంది.

ప్రజాజ్యోతి



# రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన డిసిసిబి డైరెక్టర్ చిక్యాల హరీష్ రావు కిడ్నాప్ కెస్

- ఛేదించిన నిర్మల్ పోలీసులు
- కిడ్నాప్, దొంగతనానికి పాల్పడిన ఆరుగురి అరెస్ట్
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలవెల్లడి





**ఖానాపూర్ జూన్ 20 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన నిర్మల్ జిల్లా మామడ మాజీ మండల పరిషత్ అధ్యక్షులు నీటి సంఘ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ చిక్యాల హరీష్ రావు కేసును నిర్మల్ జిల్లా పోలీసులు ఛేదించి కిడ్నాప్ దొంగతనం పాల్పడిన 6 అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల తెలిపారు శుక్రవారం విలేకరుల సమావేశంలో ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ మామడ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో పొనకల్ గ్రామంలో చోటు చేసుకున్న కిడ్నాప్, హత్యాయత్నం, దొంగతనం కేసును నిర్మల్ పోలీసులు వేగంగా ఛేదించారు. బాధితుడు చిక్యాల హరీష్ కుమార్ రావు, మాజీ నీటి సంఘ చైర్మన్ అనే వ్యక్తిని కిడ్నాప్ చేసి, హత్యాయత్నం కు ప్రయత్నించి, బెదిరించి నగదు డిమాండ్ చేయడమే కాకుండా ఇంటిలోకి చొరబడి బంగారం, నగదును వాహనమును దొంగలించిన కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయటం జరిగిందని అన్నారు. ప్రధాన నిందితుడు షేక్ హైదర్ వృత్తి డ్రైవర్ పోనకల్ గ్రామం గతంలో చిక్యాల హరీష్ రావు వద్ద డ్రైవర్ గా పనిచేసేవాడని అన్నారు ఇతని ప్రవర్తన నచ్చక 6 నెలలకే పనిలోనుండి తీసివేయడం జరిగిందని దీనితో షేక్ హైదర్ పగ పెంచుకున్నాడని అతను తన మిత్రుడు బానాల ప్రిన్స్ తో కలిసి ఈ కుట్రను పన్నాడు. ప్రణాళిక మేరకు బానాల ప్రిన్స్ నివాసం గుంటూరు జిల్లా, తట్టురి రవి నివాసం విజయవాడ, కళకంటి సురేష్ నివాసం విజయవాడ, గూడె కోటేశ్వర రావు నివాసం విజయవాడ, మధుసూదన్ నివాసం పోనకల్ నిందితులుగా ఉన్నారు. కిడ్నాప్‌కు అవసరమైన కత్తులు, తాళ్లు, మాస్కులు, ప్లాస్టర్లు ముందుగానే సిద్ధం చేసుకున్నారని ఎస్పీ జానకి షర్మిల వివరించారు. రెండు సార్లు ఎక్కి నిర్వహించారు. కిడ్నాప్ కోసం నిందితులు పటాన్ చెరువులో లాంగ్ డ్రైవ్ కోసం అని ఒక షిఫ్ట్ కార్ అద్దెకు తీసుకున్నారు. దానిలో అందరూ పొనకల్ కి చేరుకున్నారని అన్నారు అయితే 15జూన్ అర్ధరాత్రి సుమారుగా 1:45 గంటలకు, నిందితులు పోనకల్ గ్రామంలోని బాధితుడి ఇంటి పైకప్పు నుండి ద్వార%ళి% లోపల ప్రవేశించి, అతని చేతులు కాళ్ళు కట్టి, నోరుమూసి బెదిరించారు. బంగారు చైన్, రెండు బంగారు బిళ్ళలు, డైమండ్ ఉంగరం 5వెల నగదును దొంగలించారు. అనంతరం బాధితుడిని అతని కారు ఇన్నోవా లో కిడ్నాప్ చేసి హైదరాబాద్ వైపు తరలించారు. కారులో నిందితులు బాధితుడిని కత్తులతో బెదిరిస్తూ, అతని బంధువులకు ఫోన్లు చేయించి రూ.3 కోట్లు డిమాండ్ చేశారు. బాధితుడు హైదరాబాద్‌లో ఉన్న బంధువులకు ఫోన్ చేసి డబ్బులు ఇచ్చేలా ఒత్తిడి ఎదుర్కొన్నాడు.నిర్మల్ జిల్లా పరిధిలో నిందితుడు హైదర్ బిజెపి మైనారిటీ మోర్చా కన్వీనర్గా పనిచేయడం వల్ల అతనిని గుర్తిస్తారు అని ముందుగానే గుర్తించి టోల్ ప్లాజాలు తప్పించే మార్గాల్లో ప్రయాణించారు. మనోహరాబాద్ టోల్ ప్లాజా వద్ద కార్ ఫాస్ట్ ట్యాగ్ స్కాన్ కాకపోవడంతో కారును ఆపాల్సి వచ్చింది. అదే సమయంలో బాధితుడు కట్లు విడిపించుకొని నిందితులను తోసి కారులో నుంచి బయటికి దూకి పరారయ్యాడు. దొరికిపోతామన్న భయంతో నిందితులు బాధితుని కారును టోల్ ప్లాజా కు కొద్ది దూరంలో వదిలేసి, వారు కిరాయికి తెచ్చుకున్న మరొక కారులో దోచుకున్న సొత్తు తో పరారయ్యారన్నారు. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల స్పందించి కేసును ఛేదించడం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచారు ,ఏఎస్పి నిర్మల్ రాజేష్ మీన నేతృత్వం లో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞాన సహాయం తో చాకచక్యంగా నాలుగు రోజుల్లోనే నిందుతులని పట్టు కోని కిడ్నాప్ క వినియోగించిన కారు తో పాటు రెండు కత్తులు ఆరు సెల్ఫోన్లు 2వెల నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ తెలిపారు. ఈ కిడ్నాప్ రాష్ట్రం లో చాలా సంచలనం సృష్టించింది. కిడ్నాప్ జరిగిన మూడు రోజుల్లోనే ఛేదించి నిందితులను పట్టుకోవటం జరిగిందని జిల్లా ఎస్పి తెలిపారు.

కేసు చెదనలో ఏ.ఎస్పీ నిర్మల్ రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, కృష్ణ, సమ్మయ్య, ఎస్ఐలు ప్రదీప్, శ్రీనివాస్, లింబాద్రి, శ్రీకాంత్, అశోక్, హెడ్ కానిస్టేబుల్ తాహేర్ ఖాన్,కానిస్టేబుల్స్ రాజేందర్, ముత్యం, సంతోష్, రాజు, సాయి కృష్ణ, ప్రవీణ్ దయాకర్, రమేష్, రాజ్ కుమార్, హోమ్ గార్డులు తక్కన్న, తిరుపతి, రమణలను టీం లు చాకచక్యంగా పనిచేశారని జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల ప్రత్యేకంగా ప్రశంసించి అభినందించారు.

# నల్ల మాస్కులతో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన

ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించిన అఖిలపక్షం





**ఖానాపూర్ జూన్ 20(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం నిర్మల్ జిల్లాపేరిట మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని ఉట్నూరు తరలించడానికి నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించ తలపెట్టిన మానవహారం కార్యక్రమాన్ని కాంగ్రెస్ తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆంక్షలు విధించడం సరికాదని అఖిలపక్షం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన తెలిపే హక్కును హరించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నిరంకుషత్వ వైఖరిని ఖండిస్తూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ఎదుట నోటికి నల్ల గుడ్డలను కట్టుకుని నిరసన వ్యక్తంచేసారు ఈ సందర్భంగా పలువురు అఖిలపక్షం నాయకులు మాట్లాడారు అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి తహసిల్ధార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. పట్టణ శివారులో నాటి ప్రభుత్వం కొనుగోలు చేసిన 110 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇదివరకే పలు ప్రభుత్వ కార్యాలయాల కోసం కేటాయించిన స్థలాలలో ఆయా శాఖల కార్యాలయాలు మంజూరు కానీ నేపథ్యంలో ఆ స్థలాన్ని రద్దుచేసి రూ 200 కోట్లు మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి కేటాయించాలని కోరారు.

ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూలును ఖానాపూర్‌కు మంజూరు చేస్తే ఇక్కడి పాలకులు ఉట్నూర్ తరలించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ బిజెపి సిపిఐ ఎమ్మెల్ మాస్లేన్ పార్టీ నాయకులు ఆకుల శ్రీనివాస్ పుప్పాల ఉపేందర్ మనోజ్ ప్రణయ్ సాయి లక్ష్మణరావు కొండాడి గంగారావు కొక్కుల ప్రదీప్ శనిగారపు శ్రవణ్ నంది రామయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో సుజాత మాట్లాడుతూ ఇచ్చిన ఫిర్యాదును పై అధికారులకు పంపి విచారణ జరిపిస్తామని అన్నారు.

# జీవో 49ను కుంరంభీం టైగర్ కారిడర్ రద్దు చేయాలి

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలను అడవులనుండి దూరం చేసే కుట్ర
- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎంపీ
- తమ్మినేని వీరభద్రం





**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 20 (ప్రజాజ్యోతి) :** టైగర్ కారిడర్ పేరుతో ఆదివా సీలు సాగుచేస్తున్న భూముల నుండి వారు నివసిస్తున్న ప్రాంతాలనుండి దూరం చేసి కార్పొరేట్ కంపెనీలకు అడవులను కట్టబెట్టేందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీవో 49 తీసుకొచ్చాయని జీవో 49 టైగర్ కారిడర్ ను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. 20-6-2025(శుక్రవారం) సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఆదిలాబాద్, కుంరం భీం ఆసిఫాబాద్ మంచిర్యాల నిర్మల్ జిల్లా పార్టీ కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం 3 క్లాసులను ప్రారంభిస్తు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ అటవీ విధానం షెడ్యూల్ ప్రాంతాల్లోని గ్రామ సభ పేసా షెడ్యూల్ హక్కులను కాలరాసి ఆ అటవీ లోని ఖనిజా సంపదలను పెట్టుబడి దారులకు, కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పెందుకు విధానం తీసుకొచ్చింది అందులో భాగంగా ఛత్తీస్ ఘడ్ ప్రాంతంలోని హసదే అటవీ ప్రాంతంలోని 4 లక్షల ఎకరాలను ఆదానికి అప్పాజెప్పింది దేశంలో అటవీ ప్రాంతం లోని ఆది వాసీలను అక్కడి నుండి వెళ్లగొట్టి టైగర్ కారిడర్ల పేరుతో భూములను తీసుకొంటుంది దీనిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గత రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని దరఖాస్తులు వస్తే, 4 లక్షల ఎకరాలకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. ఇంకా 8 లక్షల ఎకరాల భూమి సాగు చేస్తున్న పోడు సాగుదారులకు హక్కు పత్రాలు ఇస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టో లో చెప్పిన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటుతున్న దాని జాడ లేదని తిరిగి పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారులతో దాడులు చేయించడం దుర్మార్గం అని తక్షణమే సాగులో ఉన్న పోడు సాగుదారులకి హక్కు పత్రాలు ఇవ్వాలని వారిపై అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతం లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌళిక సౌకర్యాలు కల్పంచి ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్, ల్యాబ్ టెక్నీషన్ నర్సుల పోస్టులను భర్తీ చేయాలనీ డిమాండ్ చేసారు ఈ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవి కుమార్ రాష్ట్ర కమిటీ భూపాల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ కోట.శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్, గోడిసెల కార్తీక్. టికానంద్,రాజేందర్ మాలాశ్రీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయ్యుమ్ అకాల మృతి తీరని లోటు

- పార్థివ దేహానికి పార్టీ జెండాను కప్పి, నివాళులర్పించిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్





**ఖానాపూర్ జూన్ 20 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని మూటూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఖయ్యూం అకాల మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారుశుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఇంటికీ వెళ్ళి పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించి, కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూచిరునవ్వుతూ పలకరించే స్వభావం అబ్దుల్ ఖయ్యూం దని, అనునిత్యం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాలుపంచుకునే నాయకుడన్నారు.ఆయన పార్టీకి అందించిన సేవలు మరవలేనివన్నారు.నేడు కాంగ్రెస్ పార్టీ గొప్ప నాయకుడిని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు.అనంతరం తండ్రి మరణ వార్త విని స్పృహ కోల్పోయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫహీంను ఎమ్మెల్యే పరామర్శించి,మనో ధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు తదితరులు ఉన్నారు.

## రహమతుల్లా పార్థివ దేహానికి నివాళులర్పించిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్ జూన్ 20 (ప్రజాజ్యోతి) :** ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ హోంగార్డు రహమతుల్లా శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఇంటికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రజలను మభ్య పెడుతున్న బిఆర్ఎస్ బీజేపీ పార్టీలు

- గతంలో మంజూరైన పాఠశాలలకు ఎందుకు స్థలం చూపలేదు



**ఖానాపూర్ జోన్ 20 (ప్రజాజ్యోతి) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టేందుకు బి ఆర్ఎస్ బిజెపి పార్టీలు ధర్నాలు చేపట్టడం హాస్యాస్పదమన్నారు. ఖానాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఖానాపూర్ నియజవర్గానికి మంజూరైన యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ను ఎమ్మెల్యే ఉట్నూరుకు తరలించారని ఆరోపిస్తూ ధర్నానిరసన కార్యక్రమం చేపట్టి చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొని కేనిదయానంద్ మార్కెట్ వైస్ చైర్మన్ మాజీద్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు గతంలో ఇక్కడ మంజూరైన మోడల్ స్కూల్ డైట్ కాలేజ్ డిగ్రీ కాలేజ్లకు స్థలాలు ఎందుకు చూపలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా లాంటి అభివృద్ధి పథకాల్లో దూసుకెళుతున్న విషయాన్ని జీర్ణించుకోలేక అబద్ధపు ధర్నాలు అవస్తవపు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఖానాపూర్ నియోజకవర్గనికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాల మొదటి విడతలోనే కట్టించాలనే ఏకైక ఉద్దేశ్యం తో పట్టణంలో స్థలం లేకపోవడంతోనే ఉట్నూరు లో సర్వే చేయించారని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఖయ్యూం మృతి పట్ల సంతాపం



**ఖానాపూర్ జూన్ 20(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ కు చెందిన పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ కయ్యం గుండెపోటుతో హఠాన్ మరణం పొందడం పట్ల ఖానాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం క్యాంపు కార్యాలయంలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వెలిబుచ్చారు ఖయ్యుమ్ సేవలు మరువలేని వని పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధోని దయానంద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మజీద్ మాజీ జిల్లా పరిషత్ కొప్షన్ మెంబర్ యూసుఫ్ ఖాన్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్ రాజుర సత్యం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగ నరసయ్య తోట సత్యం లక్ష్మిపతి గౌడ్ సలీం ఖాన్ షబ్బీర్ షౌకత్ పాషా మధిర సత్యనారాయణ జూని రాజేందర్ రమేష్ బాబు బెజ్జ షారు జంగిల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు ఆవరణలో మొక్కలు నాటుతున్న ఏంఎసీ చైర్మెన్ పడిగెల భూషణ్



**ఖానాపూర్ జూన్ 20 (ప్రజాజ్యోతి) :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ పడిగెల భూషన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో కార్యదర్శి సయ్యద్ అజాంతో కలిసి పలు మొక్కలు నాటారు. పచ్చదనం పెంపొందించడంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి విద్యార్థులకు పలక బలకం ఆట వస్తువుల పంపిణి




**ఖానాపూర్ జూన్ 20 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ అంగన్వాడి సెంటర్‌లో శుక్రవారం వాసవి బంధం గ్లోబల్ ఫౌండేషన్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పలకలు ఆట వస్తువులు బలపాలు ఖానాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ గోలి పద్మజ ట్రెజరర్ కటకం సరూప రాణి సభ్యులు సామ ప్రతిభ అక్షంతల భార్గవి పంపిణీ చేశారు అమ్మ ఒడి తర్వాత తొలి బడి అంగన్వాడి కేంద్రాలని వాసవి క్లబ్ సభ్యులు కొనియాడారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సరళాదేవి ఆయా ఎం అనూష నువ్వు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 20 ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణ సదుపాయం కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్లు, మెప్మా సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణ సదుపాయం కల్పించి ఆర్థిక అభివృద్ధి సాధించే దిశగా ప్రోత్సహించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ 170 లక్ష్యం కాగా ఇప్పటివరకు 12 గ్రూపుల వారు లింకేజీ పూర్తి చేశారని, మిగిలిన 158 స్వయం సహాయక సంఘాల లింకేజీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, నూతన సంఘాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. క్రొత్తగా వివాహం అయిన వారిని గ్రూపులో సభ్యురాలుగా చేర్పించాలని, గ్రూపు సభ్యుల ఆధార్ సీడింగ్ ప్రక్రియలో 823 మందికి గాను 819 మంది ఆధార్ సీడింగ్ పూర్తి చేశారని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా గ్రూప్ ఎంటర్ప్రైజెస్, వ్యక్తిగత ఎంటర్ప్రైజెస్ నిర్వహించాలని ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద పి.వి.టి.జి. లలో సభ్యులు లేని వారిని గుర్తించి గ్రూపులలో చేర్పించాలని తెలిపారు. ప్రధానమంత్రి జుగా క్రింద ఇతర గిరిజన మహిళలను సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని, ప్రధానమంత్రి స్వ నిది సమృద్ధి నిధి, విశ్వకర్మ పథకాలపై మహిళలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 170 మహిళా సంఘాలు ఉన్నాయని, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ నూతనంగా ఏర్పాటు అయినందున మెప్మా సిబ్బంది గ్రూపుల వివరాలను సమీక్షించాలని తెలిపారు మహిళల ఆర్థిక అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ మోతిరామ్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ డి పి ఎం లు, స్త్రీ నిధి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు

## తప్పుడు ధ్రువీకరణ పత్రం అంశంపై పూర్తి విచారణ సంబంధిత నివేదిక సమర్పణ

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 20 ప్రజా జ్యోతి :** కొమరం భీమ్ జిల్లా ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారి రావూరి శ్రీనివాస్ రావు తప్పుడు ధృవీకరణ పత్రముతో ఉద్యోగం చేస్తున్నారని పలు పత్రికలలో వచ్చిన కథనాలు దరఖాస్తుల ప్రకారంగా రావూరి శ్రీనివాసరావు కుల ధ్రువీకరణ పత్రము విషయంలో పూర్తి విచారణ జరిపి తదుపరి చర్యల కొరకు జిల్లా కలెక్టర్ ద్వారా డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ హైదరాబాద్‌కు ఈ నెల 9వ తేదీన నివేదిక సమర్పించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.వి.రమేష్

**కొమరంభీం జిల్లా ప్రతినిధి జూన్ 20 ప్రజాజ్యోతి :** ఈ నెల 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం జిల్లాలో ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.వి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, ప్రతిరోజు యోగ కొరకు కొంత సమయం కేటాయించుకోవాలని ఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలని తెలిపారు. జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేసే దిశగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

- డ్రై డే ఫ్రై డే భాగంగా ప్రజలకు అవగాహన



**వనపర్తి ప్రతినిధి, జూన్ 20 (ప్రజా జ్యోతి):** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ లో డ్రై డే ఫ్రై డే లో భాగంగా శుక్రవారం పరిసరాల పరిశుభ్రతపై మున్సిపల్ వార్డు అధికారులు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో ఇంటి కప్పు పై, పాత టైర్లు, పాత బకెట్లు, సీసా మూతలు, మూతల్లేని ట్యాంకుల్లో నిలువ నీరు లేకుండా చూసుకోవాలని ప్రజలకు అర్థమయ్యే విధంగా ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు. పరిశుభ్రత పాటించపోతే దోమలు ప్రబలి మలేరియా, డెంగ్యూ, చికన్ గునియా లాంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుందని ఇలాంటి ప్రాంతాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు చంద్రకాంత్, గంగాధర్, వినయ్, ఆకాష్, శిల్ప, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- ఇందిరమ్మ ఇండ్లు నిరంతరం ప్రక్రియ - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్







**నాగర్ కర్నూల్ : జూన్ 20 ప్రజా జ్యోతి** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధి లోని అల్లీపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం ద్వారా తగిన సాయాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇందిరమ్మ ఇల్లు పేదవాడికి ఉపయోగ పడేలా ఒక వంట గది,ఒక టాయిలెట్ తో కలిపి 400-600 చదరపు అడుగుల్లో నిర్మించాలని, బేస్ మెంట్ పూర్తి అవ్వగానే 1 లక్ష,స్లాబ్ లెవల్ వరకు గోడలు పూర్తి అవ్వగానే 1 లక్ష,స్లాబ్ పూర్తి అవ్వగానే 2 లక్షలు,మొత్తం ఇల్లు పూర్తి అయి గృహ ప్రవేశం చేసే నాటికి 1 లక్ష రూపాయలు మొత్తం 5 లక్షలు నాలుగు విడతలుగా ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లో డబ్బులు పడతాయని తెలిపారు.ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొనసాగుతుందని ఎవరికీ ఇల్లు రాలేదని అభద్రతకి గురి కాకుండా ఉండాలన్నారు.లబ్ధిదారులు అలివేలు,కుమార స్వామి నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు.స్లాబ్ లెవల్ పూర్తి అయిన ఇండ్లను పరిశీలించి,రెండు విడతలలో రెండు లక్షలు వచ్చాయా అని అడగగా ఒక లక్ష వచ్చాయని మరో లక్ష కొరకు ఆన్లైన్ చేశామని తెలపగా సోమవారం లోపు మంజూరు అవుతాయాని అధికారులు వారికి వివరించారు.ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా సరఫరా చేస్తుందని, ప్రతి దశ నిర్మాణానికి రెండు ట్రాక్టర్ల ఇసుకను అందేలా చర్యలు తీసుకోవాలని,ఇందిరమ్మ ఇండ్లకి నాణ్యతతో కూడిన ఇసుకను సరఫరా చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.

# దోస్త్ ప్రవేశాలకు ఫేజ్-3 రిజిస్ట్రేషన్ జూన్ 25 చివరితేది

- ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు వేతనం అందుకునే గొప్ప అవకాశం



**మహబూబ్ నగర్ జూన్ 20 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** స్థానిక ప్రభుత్వఎన్టీఆర్ మహిళా డిగ్రీ , అటానమస్ కళాశాలలో దోస్త్ ప్రవేశాలకు ఫేజ్ 1, ఫేజ్ 2 లలో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకుని కళాశాలలో కన్ఫర్మేషన్ చేసుకున్న విద్యార్థులు జూన్ 26 నుండి 30 వరకు కళాశాలలో సర్టిఫికెట్స్ ధృవీకరణ చేసి రిపోర్టింగ్ చేయాలలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి.రాజేంద్ర ప్రసాద్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా దోస్త్ ఫేజ్-2 లో సీట్ల కేటాయింపు అయిన విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 25 వరకు చేసుకావాలని, ప్రస్తుతం దోస్త్ ఫేజ్-3 లో రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు మరియు వెబ్ ఆప్షన్స్ ఇవ్వడానికి చివరి తేది జూన్ 25 వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. మా కళాశాలలో నూతనంగా అప్రెంటిసిప్ సెక్టార్ స్కిల్ కోర్సులైన బి.కామ్ లో బి. ఎఫ్.ఎస్.ఐ, బి.యస్సీ లో మార్కెటింగ్ సేల్స్ అండ్ ఫార్మా మెడిటెక్ కోర్సులను ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభించామని ఈకోర్సులో జాయిన్ అయిన విద్యార్థులకు రెగ్యులర్ క్లాసులతో పాటు నైపుణ్యశిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కోర్సుల్లో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కావున విద్యార్థులంతా ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, అలాగే విద్యార్థులు దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకోవడంలో ఏదైనా సమస్యలు ఎదురైనచో వారు మా కళాశాలలోని వాలంటరీ హెల్ప్ లైన్ సెంటర్ కోఆర్డినేటర్ మధుసూదన్ శర్మ (9440842201) ను సంప్రదించి పరిష్కారం పొందవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తెలిపారు.

# ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు సమాంతరంగా అభివృద్ధి చెందాలి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్ బ్యూరో ( ప్రజా జ్యోతి) జూన్ 20 :** ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు సమాంతరంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నగరపాలక పరిధి లోని తిరుమల హిల్స్ లో ప్రతిభ విద్యాసంస్థలు మహంతి పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి శుక్రవారం నాడు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో పాటు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మహబూబ్ నగర్ కు ఎలాంటి వనరులు లేవని మనకు ఉన్న ఏకైక వనరులు మన జ్ఞానమే అని ఆయన తెలిపారు.మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలనే సంకల్పం మాకే కాదు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందన్నారు. అందుకే మన మహబూబ్ నగర్ కు ఐఐఐటి కళాశాలను బహుమతి గా ఇచ్చారన్నారు అన్నారు.మహబూబ్ నగర్ ను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలపాలనే ఆలోచన ఎమ్మెల్యే లకే కాదు సామాన్య పౌరుడికీ ఉండాలని ఆయన స్పష్టం చేశారు.అకుంఠిత దీక్షతో పనిచేస్తే ఏదైనా సాధ్యమే అని ఆయన తెలిపారు. మన ఆలోచనల్లో మార్పు రావాలన్నారు.మన మహబూబ్ నగర్ పిల్లలు ఆల్ రౌండ్ డెవలప్మెంట్ సాధించాలని చదువుతో పాటు కళలు.సాహిత్యం. క్రీడలు లలో మన మహబూబ్ నగర్ పిల్లలు రాణించాలని ఆయన అన్నారు. ప్రతిభా జూనియర్ కళాశాల విద్యార్థిని మంజుశ్రీ నీట్ ఎంట్రెన్స్ నందు ఆల్ ఇండియా లో 1902 ర్యాంకు సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి అభినందించారు. అంతకుముందు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ చదువు మీద ప్రత్యేక శ్రద్ధను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు చూపిస్తున్నారని ముఖ్యమంత్రితో చర్చించి ఒప్పించి మహబూబ్ నగర్ జిల్లాకు ఐఐఐటి కళాశాల రావడానికి ప్రధాన భూమిక పోషించారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్. మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్. ఐఎన్టీయుసి రాములు యాదవ్.మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జాజి మొగ్గ నర్సింహులు. మహతి పాఠశాల చైర్మన్ మంజుల దేవి.డైరెక్టర్లు వేంకటేశ్వర రెడ్డి జనార్ధన్ రెడ్డి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో వారి పేర్లను తొలగించాలి

- ప్రభుత్వానికి డిమాండ్ చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక



**వనపర్తి ప్రతినిధి, జూన్ 20 (ప్రజా జ్యోతి):** అక్రమార్కులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో వారి పేర్లను తొలగించాలనీ అఖిల పక్ష ఐక్య వేదిక తరపున ప్రభుత్వాని డిమాండ్ చేస్తున్నామని సతీష్ యాదవ్ అన్నారు. వనపర్తి పట్టణ కేంద్రంలోని సతీష్ యాదవ్ తన స్వగృహంలో ఐక్య వేదిక సభ్యులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు పత్రికా ప్రకటనలో తెలియజేస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో 33 వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను ప్రకటించి వారికి ఇండ్ల పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. కానీ అందులో కొందరు కోటీశ్వరులు, కొందరు రాజకీయ నాయకులు, కొందరు మాజీ కౌన్సిలర్లు కొందరు కౌన్సిలర్ అభ్యర్థులకు జాబితాలో చోటు కల్పించారనీ, అక్రమార్కులను జాబితా నుండి వారి పేర్లను తొలగించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. అందుకు స్పందించిన కొందరు తమకు ఇందిరమ్మ ఇల్లు వద్దని అర్హత ఉన్న పేదలకు ఇవ్వాలని తిరిగి ప్రభుత్వానికి అందించిన వారికి అఖిల పక్ష ఐక్య వేదిక తరపున ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో దాదాపు 150 మంది వరకు అక్రమార్కులు ఉన్నారని వారిని తొలగించాలని ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందనీ, నిర్లక్ష్యం వహించిన అధికారులను, నాయకులను బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకోవాలని అఖిల పక్ష ఐక్య వేదిక తరపున సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదవారికి ప్రవేశపెట్టిందని అక్రమార్కుల కోసం కాదని, లేనియెడల చట్ట ప్రకారం అనుమతి తీసుకుని ధర్నా చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. పోరాటం చేసే వారి గొంతు ఎవరూ నొక్కలేరని, ఐక్య వేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ వాట్సాప్ బ్లాక్ చేసినంత మాత్రాన మా పోరాటం ఆగదని ఇంకా మా గొంతుకలు పెరుగుతాయని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, కొత్తగొల్ల శంకర్, బొడ్డుపల్లి సతీష్, రాజనగరం రామస్వామి, కురుమూర్తి, రాము, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటి కెసిఆర్‌కు అండగా నిలుద్దాం
- ఘనపూర్ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, జూన్ 20 (ప్రజా జ్యోతి):** ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని మండల నాయకులు గ్రామాలలో పర్యటించి ప్రజలతో మమేకం కావాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ అన్నారు. వనపర్తి జిల్లా ఘనపూర్ మండలంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య స్వగృహంలో ముఖ్య నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా నిరంజన్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని మండల నాయకులు గ్రామాలలో పర్యటించి ప్రజలతో మమేకం కావాలని 19నెలల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి ప్రజలకు చేరువకావాలని పిలుపునిచ్చారు. ప్రజల మన్ననలను పొందిన నాయకులను గుర్తించి వారికి అవకాశం కల్పించాలని అన్నారు. పార్టీ పట్ల నిబద్ధత నాయకుని పట్ల విశ్వాసం ఉన్న నాయకులకు పార్టీ అవకాశం ఇస్తుందని తెలిపారు. పార్టీలో ఉంటూ ఇతర పార్టీలకు సహకరించే నమ్మకద్రోహుల పట్ల పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజలు స్థిర నిర్ణయానికి వచ్చారని కెసిఆర్ హయాంలో జరిగిన సంక్షేమం నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఎట్లా నిర్వీర్యం అయ్యాయో స్పష్టమైన అవగాహనతో ఉన్నారని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ వారికి అండగా నిలవాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ ఎంపిపి కృష్ణా నాయక్, మాజీ మార్కెట్ చైర్మెన్ లక్ష్మారెడ్డి, మాజీ జడ్పిటిసి సామ్యా నాయక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బాలేశ్వర్ రెడ్డి, ఎస్టి సెల్ జిల్లా నాయకులు జాత్రు నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలి

- సిపిఐ కార్యవర్గ సభ్యులు కొమ్ము భరత్



**నాగర్ కర్నూల్ :20 జూన్ ప్రజా జ్యోతి** తాడూరు మండల పరిధిలోని సిరుసవాడ,నెల్లి కుదురు గ్రామాలలో సిపిఐ శాఖ మహాసభలు శుక్రవారం హుస్సేన్,కార్యదర్శి ఊషన్నల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ము భరత్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రజా సమస్యలు అనేకం మరుగున పడి ఉన్నాయని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యా లయాల ముందు సమరశీల ఉద్యమాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మిషన్ కగారు పేరున హింసకాండకు పాల్పడుతూ ప్రాణాలను బలి తీసుకుంటుందని ఆదాని,అంబానీ ల కోసం అడవి సంపదను విలువైన వేల కోట్ల ఆస్తులను కట్టబెట్టే దాని కోసం గిరిజనులను చెంచులను తరిమివేయడం కోరుకుంటున్నారని ఈ చర్యలను తక్షణమే మానుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల,దళితుల, గిరిజనుల మానప్రాణాలకు రక్షణ కరువైందని,కనీస నిత్యవసర వస్తువుల ధరలను,చమురు ధరలను అడ్డగోలుగా పెంచుతు ప్రజలపై భారం మోపుతుందని ప్రజల జీవన స్థితిగతులను పట్టించుకునే పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో గత పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పలఊబిలో నెట్టి దళితులకు,గిరిజనులకు మూడెకరాల భూ పంపిణీ, డబల్ బెడ్ రూమ్, రుణమాఫీ, గిట్టుబాటు ధర, నీళ్లు, నియామకాలు నిధుల వీటి సాధన కోసం 1200 మంది యువత విద్యార్థులు బలిదానాలు జరిగాయని,సబ్బండ వర్గాల పోరాటాలవల్ల తెలంగాణ తెచ్చుకుంటే ఏ ఒక్క హామీని సక్రమంగా అమలుపరచలేదన్నారు. ప్రజల వ్యతిరేకతతో మార్పు కోరుకున్న ప్రజలు ఈ సారి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఈ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న రెండు లక్షల రుణమాఫీ గొప్పగా హోర్పాటంగా ప్రకటించింది కానీ 1,50,000,1,80,000 కూడా మాఫి కాని రైతాంగం రాష్ట్రంలో 40 శాతం పైగా ఉన్నారని, రెండు లక్షల వరకు రుణమాఫీ ఏ ఒక్కరికి జరగలేదని,రైతు భరోసా కు సంబంధించి గత సంవత్సరం వానాకాలంసీజన్లో నయా పైసా రైతులకు పెట్టుబడి కోసం సాయం చేయలేదని యాసంగి సీజన్లో మూడు ఎకరాల వరకు ఉన్న రైతులకు సాయం చేసిందని,ఈ సంవత్సరం వానాకాలం సీజన్ కు సంబంధించి ఇప్పటివరకు నాలుగు ఎకరాల పైచిలుకున్న వారికి పెట్టుబడి సాయం చేసిందని మిగతా వారికి కూడా పెట్టుబడి సాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చేవెళ్ల దళిత డిక్లరేషన్ అమలు పరచాలని గొప్పగా ప్రకటించిన అంబేద్కర్ అభయ హస్తం 12 లక్షలు ప్రకటించి ఇప్పటికీ ఆ స్కీం కు సంబంధించిన విధివిధానాలు రూపొందించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉషన్న, కృష్ణయ్య, రామస్వామి, చంద్రయ్య, బాలయ్య, కృష్ణయ్య, నరసింహ, ఇందిరా, సుగుణమ్మ, నాగేశ్వరమ్మ, రాజు, చిన్నయ్యలు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీ 100% సజావుగా జరగాలి

- రేషన్ డీలర్లు నిబంధనలు పాటించాలి - ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వాలి
- ఈ నెల 30 వరకు పంపిణీ కొనసాగుతుంది - మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ పురోగతి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ : జూన్ 20 ప్రజా జ్యోతి** రేషన సన్న బియ్యం పంపిణీ సజావుగా 100% నిర్వహించాలని,అక్రమాలకు తావులేకుండా చూడాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ డీలర్లను, అధికారులను ఆదేశించారు.శుక్రవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని బిజినపల్లి మండలం వెలుగొండ గ్రామంలో 16వ, నెంబర్ రేషన్ షాపును జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు.గ్రామంలో 2 రేషన్ దుకాణాలు ఉన్నాయని,16వ, నెంబర్ రేషన్ దుకాణం లో 504 కార్డులు,38వ,దుకాణంలో 499 రేషన్ కార్డులు ఉన్నాయని అధికారులు కలెక్టర్ కు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రేషన్ డీలర్ ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ పంపిణీ సజావుగా జరగాలని,తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు 100% సన్న బియ్యం పంపిణి చేయాలని ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో,రవాణా మరియు ఇతర ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం జూన్‌లోనే మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించిదని,ఈ ప్రక్రియలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో ఇప్పటికే 65.69% పంపిణీ పూర్తయిందని,ఇప్పటి వరకు 1,60,351 మంది లబ్ధిదారులు మూడు నెలల సన్న బియ్యం అందుకున్నారని,జిల్లాలో ఉన్న 2,43,720 రేషన్ కార్డులకు గాను జూన్,జూలై,ఆగస్టు నెలలకు బియ్యం పంపిణీ జరుగుతోందని ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున మొత్తం 14169.405 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సాధారణంగా ప్రతి నెల 15వ తేదీ వరకు మాత్రమే పంపిణీ జరిగే విధానాన్ని మార్పు చేసి ఈ నెల 30వ, తేదీ వరకు పంపిణీ కొనసాగించాలనే ఆదేశాలు జిల్లా వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లకు ఇచ్చినట్లు కలెక్టర్ చెప్పారు.ఇంకా బియ్యం అందుకోని లబ్ధిదారులు ఈ నెలాఖరు వరకు బియ్యం తీసుకోవచ్చని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.కలెక్టర్ వెంట బిజినపల్లి తహసిల్దార్ మునీరోద్దీన్,అధికారులు ఉన్నారు.



# ముగిసిన బాస్కెట్ బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్





**గార్ల, జూన్ 20(ప్రజా జ్యోతి) :** గార్ల మండల కేంద్రం జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణం పరిధి లో ఉన్న బాస్కెట్ బాల్ ఆట సమ్మర్ కోచింగ్ క్యాంప్ నీ ఘనం గా ముగింపు కార్యక్రమం చేశారు. మహబూబాబాద్ జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో 45 రోజుల పాటు సాగిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ బాస్కెట్ బాల్ క్రీడలు శుక్ర గురువారం నాడు ముగిసాయి. గార్ల బాస్కెట్ బాల్ కోచ్ అలవాల పవన్ కుమార్ నేతృత్వం లో ప్రారంభమైన బాస్కెట్ బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగిసింది. బాస్కెట్ బాల్ సమ్మర్ క్యాంప్ క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులకు గార్ల మండలంలో ఉన్న ముఖ్య నాయకులు అతిథులు గా వచ్చిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హతిరాం నాయక్,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అలవాల సత్యవతి ,సీపీఐ జిల్లా కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ జెడ్పిఎస్ఎస్ హెడ్మాస్టర్ శీలంశెట్టి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ యాకూబ్ పాషా లు మరియు సీనియర్ క్రీడాకారులు మారేడు రమేష్ తదితరులు కలిసి సమ్మర్ కోచింగ్ క్యాంప్ సర్టిఫికెట్లను క్రీడాకారులకు అందజేశారు. వారు క్రీడకారులకు వారి యొక్క విలువైన సందేశాన్ని అందించారు. శాప్ జిల్లా ప్రాదికార సంస్థ సౌజన్యంతో సమ్మర్ కోచింగ్ క్యాంప్ బాస్కెట్ బాల్ క్రీడలు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో బాస్కెట్ బాల్ కోర్టులో బాస్కెట్ బాల్ క్రీడలు మే ఒకటో తేదీ నుండి జూన్ 9వరకు 8 సంవత్సరాల బాలబాలికలు 16 సంవత్సరాల లోపు క్రీడాకారులు వాలీబాల్ లో శిక్షణ పొందారు. ఈ శిక్షణ శిక్షణ శిబిరంలో 50 మంది బాల, బాలికలు శిక్షణ తీసుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో గార్ల బాస్కెట్ బాల్ కోచ్ అలవాల పవన్ కుమార్ ఆధ్వర్యం లో సమ్మర్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం అనంతరం బాస్కెట్ బాల్ కోర్టు పునర్నిర్మాణం లో ముఖ్య భూమిక పోషించిన బాస్కెట్ బాల్ సీనియర్ ఆటగాడు సూత్రపు జయశంకర్ కు వచ్చిన అతిథులు అందరూ కలిసి శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ క్రీడాకారులు బుర్ల శేఖర్, గద్దపాటి నరసింహరావు,రెడ్డిమల్ల ఉమేష్, వడ్డేపల్లి మహేష్,నాగరాజు,ఉప్పరి ధనుష్,రవీందర్, ఏసుమల్ల రాజశేఖర్, నవీన్, యాకూబ్ పాషా, రీజ్వాన్, ఈజస్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బహిరంగసభను జయప్రదం చేయండి

**- గార్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,గార్ల సొసైటీ చైర్మన్**
**- ధనియాకుల రామారావు,వడ్లమూడి దుర్గా ప్రసాద్**



**గార్ల, జూన్ 20(ప్రజా జ్యోతి) :** శనివారం సాయంత్రం 4 గంటలకు ఇల్లందు పట్టణంలో జరిగే భారీ బహిరంగ సభను ప్రజలు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దనియాకుల రామారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని స్థానిక వర్థకసంఘ భవనంలో శుక్రవారంనాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దనియకుల రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి గారు. పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తరువాత మొట్టమొదటి సారి ఇల్లందు గడ్డపై నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామానికి వంద మంది తో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ బహిరంగ సభకు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు ముఖ్య అతిది గా పాల్గొనున్నారు. శనివారం సాయంత్రం 3 గంటలకు స్థానిక నెహ్రూ సెంటర్ కూడలి నుండి భారీ వాహనాలతో ర్యాలీగా బయలు దేరాలన్నారు. పార్టీ నాయకులు, బూత్ అధ్యక్షులు, మహిళా సంఘల నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మండల పంచాయతీల అత్యధిక సంఖ్యలో ప్రజలను పాల్గొనేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మలోత్ వెంకట్ లాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్, జిల్లా ఎస్సి సెల్ కన్వీనర్ బాపనపల్లి సుందర్, జిల్లా నాయకులు గంగవత్ రాంసింగ్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, శ్రీను, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, అందనాల రాజీవ్ నాయుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,భూక్య నాగేశ్వరరావు,యువజన నాయకుడు యాకుబ్ పాషా, లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో ఏజెన్సీ చట్టాలకు తూట్లు


**- పేసా చట్టానికి లోబడి భూ భారతి చట్టాన్ని అమలు చేయాలి**
**- గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్**



**వెంకటాపురం జూన్ 20 (ప్రజా జ్యోతి) :** భూ భారతి గ్రామసభల్లో రెవిన్యూ అధికారులు గిరిజనేతరుల దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించాలని, భూ భారతి చట్టంతో షెడ్యూల్ చట్టాలను అధికారులు కాలరాయవద్దని,గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ అన్నారు.శుక్రవారం వెంకటాపురం మండల కేంద్రంలో ఆయన మీడియా ముఖంగా మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో భూములపై గిరిజనేతలకు హక్కు కల్పించవద్దని,ఆదివాసీ హక్కుల పరిరక్షణ చట్టాలను రెవెన్యూ అధికారులు కాపాడాలని సూచించారు.అలాగే షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూములు మొత్తం అన్యాక్రాంతం అవుతున్నాయని,అలాంటి భూములు గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నాయని,గిరిజనేతరుల దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పూర్తిగా పరిశీలించి ఏజెన్సీ చట్ట పరిధిలో ముందుకు పోవాలని సూచించారు.గత ప్రభుత్వం షెడ్యూల్ ప్రాంతంలో సాదాభాయినామ పేరుతో పార్లమెంట్ చట్టం 1/70 ఉల్లంఘనకు పాల్పడి షెడ్యూల్ ఏరియాలో 40 సంవత్సరాలుగా గిరిజనేతలకు కానీ పట్టాలు గత ప్రభుత్వం హయాంలో అయ్యాయని గుర్తు చేశారు.మండల వ్యాప్తంగా గిరిజనేతరుల నకిలీ సెటిల్మెంట్ పట్టాలను నియంత్రించాలని,షెడ్యూల్ ఏరియాలో వలస గిరిజనేతరుల అక్రమ పట్టాలను ముందుగా గుర్తించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు.1/59,1/70,చట్టాలు అమల్లోకి వచ్చాక వలస గిరిజనేతరులు వేలాది ఎకరాల భూములు కబ్జా చేసారని అన్నారు.అందుకే షెడ్యూల్ ఏరియాలో సమగ్ర భూ సర్వే నిర్వహించాలని అన్నారు.రాజ్యాంగ చట్ట బద్దత కలిగిన 1/70 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలు ఉల్లంఘిస్తున్నాయని తెలిపారు.ఆబాది,గ్రామకంఠ భూములకు షెడ్యూల్ ఏరియాలో నూతన చట్టం ద్వారా గిరిజనేతరులకు పట్టాలు జారీ చేయరాదని రెవిన్యూ అధికారులను హెచ్చరించారు.ప్రభుత్వ భూములు వలస గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నాయని,ఆ భూముల దరఖాస్తులను రెవిన్యూ అధికారులు చట్టపరిధిలో పరిశీలించాలని అన్నారు.భూ భారతి చట్టంతో షెడ్యూల్ చట్టాలను రెవిన్యూ అధికారులు కలరాయవద్దని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయ భేరి మోగించాలి

**- ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి,** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు. ఈ సన్నాహక సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న శ్రీ రాజరాజేశ్వర ఫౌండేషన్(ఎస్ఆర్ఆర్)చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీ ఆర్ ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, సంధి వంశీధర్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ బాధ సారయ్య, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పెరటి యాదవ రెడ్డి గబ్బేట యాకయ్య, గుగులోత్ చందు నాయక్, బైరు యాకయ్య, సంపత్ రెడ్డి, బోయిని కుమార్, ఎల్లస్వామి, కోలా సంపత్, గాడిపెల్లి రాములు, కోలా కుమార్, బాధ సుధాకర్, చిర్ర దర్గయ్య, బాధ రవి, కోలా సంపతు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాటినం జూబ్లీ హై స్కూల్ ఆధ్వర్యంలో యోగాపై అవగాహన ర్యాలీ




**వరంగల్ సిటీ, జూన్ 20(ప్రజాజ్యోతి) :** నగరంలోని చింతల్ అబ్బని కుంటలోని ప్లాటినం జూబ్లీ హై స్కూల్ (అగఖాన్ ఎడ్యుకేషన్ సర్వీస్ ఇండియా వారి సంస్థ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. ఎన్.సి.సి 10(టి) బెటాలియన్ వరంగల్ వారి సూచన మేరకు ఆఫీసర్ బసికే నవీన్ సన్ ఆధ్వర్యంలో స్కూల్ ప్రాంగణము నుండి అబ్బని కుంట పరిసర ప్రాంతాలలో పాఠశాల, ఎన్.సి.సి విద్యార్థిని విద్యార్థులు కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జగదీష్ పేచే మాట్లాడుతూ యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత కలిగి ఉంటారని తద్వారా విద్యపై ఏకాగ్రత కలుగుతుందని తెలిపారు. అలాగే అనేక రకాల వ్యాధులకు యోగ వల్ల ఉపశమనం కలుగుతుందన్నారు. ఈ విధంగా యోగా ప్రయోజనాల గురించి విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వస్కుల బాబు, నాయకులు జన్ను వివేక్, జాషువా, వినోద్, ప్రీతి మరియు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఉత్తం చటర్జీ, సెక్షన్ హెడ్స్, ఉపాధ్యాయ బృందం, అడ్మిన్ ఆఫీస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతునీ కుటుంబాన్ని పరామర్శించి 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, జూన్ 20, ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలయాపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వంగాలయాకయ్య భార్య వంగళ మణెమ్మ ఈ రోజు అనారోగ్యం తో మరణించగా,వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 ఆర్థిక సహాయం అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, అమ్మిరెడ్డి,మాజీ సర్పంచ్ గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ నాయకులు కర్ర రవీందర్ రెడ్డి, ఎండీ యూసఫ్, సాయి గౌడ్, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు దోకుడు దేవేందర్, వశపాక మల్లయ్య, వసపాక బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అసర్ ఖాన స్లాబ్ పనులను ప్రారంభించిన శ్రీనివాస్ రెడ్డి

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి, జూన్ 20, ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో ఇటీవల ముస్లిం సోదరులు, గ్రామస్తులకు ఇచ్చిన హామీ ప్రకారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆసరా ఖాన స్లాబ్ పనులను ఈ రోజు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, ఎండీ యూసఫ్ పార్టీ ముఖ్య నాయకులు ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, జాటోత్ అనిల్,స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వర్, పార్టీ ముఖ్య నాయకులు ఎండీ నాసర్, బూడిద శ్రీధర్ ముస్లిం కులస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# డిస్నీల్యాండ్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు




**దామెర, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** డిస్నీల్యాండ్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకుని డిస్నీల్యాండ్ పాఠశాలలో విద్యార్థులు 'యోగ 2025' ఆకారంలో కూర్చుని ప్రపంచవ్యాప్త యోగా దినోత్సవంను ఘనంగా జరుపుకోవాలని కోరుతూ ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్స్ దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీ నివాసం, పాఠశాల డైరెక్టర్స్ దయ్యాల శోభారాణి, దయ్యాల రాకేష్ భాను, దయ్యాల దినేష్ చందర్ లు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది

**- మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు**



**ఆత్మకూరు, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కొమ్ముల స్వరూప నూతన ఇండ్ల నిర్మాణ పనులను పాల్గొని కొబ్బరి కాయ కొట్టి ఇందిరమ్మ ఇళ్లకు నూతన నిర్మాణ పనులు ప్రారంభించారు. మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, ఆత్మకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బయ్య కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి వెల్దె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, ప్యాక్స్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి, ఆత్మకూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్, గ్రామ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, మైనారిటీ అధ్యక్షుడు ఎండి ఖాజా, మాజీ వార్డు సభ్యుడు కాడబోయిన రవి, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మంగ రాజు, నాయకులు మార్తా కేధారి, రేవూరి రణదీర్ రెడ్డి, వడ్డేపల్లి ప్రసాద్, బరుపట్ల అయ్యోధ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆపద వస్తే ...వాలిపోతాడు

**- అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేస్తున్న భూక్యా రామ్ కుమార్**



**గార్ల,జూన్ 20( ప్రజా జ్యోతి) :** ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ లో అత్యవసర సర్జరీ నిమిత్తం బి పాజిటివ్ బ్లడ్ గ్రూపు ఉన్నవారు ఎవరైనా ముందుకు రావాలని బాధిత కుటుంబం తెలుపగా నాది బి పాజిటివ్ బ్లడ్ గ్రూప్ నేను ఇస్తా అని ముందుకు వచ్చి రక్తదానం చేశారు. గార్ల మండలం పెద్ద కిష్టాపురంకు చెందిన యువ నాయకుడు భూక్య రామ్ కుమార్ అత్యవసర పరిస్థితుల్లో ఆపరేషన్ సమయం లో రక్తదానం చేసి ఉదారతను చాటుకున్నాడు గతం లో కూడా చాలా సందర్భాలలో రక్తదానం చేసినట్లు తెలిపారు.యువత స్వచ్ఛందగా రక్తదానం చేయాలని అలచేయటం వల్ల రక్తం మరల కొత్త రక్తం తయారవుతుందని పేర్కొన్నారు.యువత తమ బాధ్యత గా ఆపద లో ఉన్న వారికి రక్త దానం చేసి ప్రాణాదాతలుగా నిలువలని కోరారు.రామ్ కుమార్ సమయానికి రక్తదానం చేయటంతో బాధిత కుటుంబం ఊపిరిపీల్చుకున్నారు రక్తదానం చేసిన రక్త దాతకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. గార్ల మండలం పెద్దకిస్టాపురం గ్రామానికి చెందిన భూక్యా రామ్ కుమార్ రక్తదానం లోనే కాదు అన్ని స్వచ్ఛంద కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ఆర్థిక సహాయం అందిస్తాడు.గార్ల పరిధి లో ఉన్న గ్రామాలలో ఎలాంటి కార్యక్రమం అయిన ముందుండి తన సాయసహకరాలు అందిస్తాడు.ఆధ్యాత్మిక మైన కార్యక్రమాల్లో కూడా ముందు ఉంటారు.

# ఎంజేపీ మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ కొనసాగింపు

**- వెల్లడించిన కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి**



**జనగామ, స్టేషన్ ఘనపూర్ జూన్ 20 (ప్రజాజ్యోతి) :** జనగాం జిల్లా పెంబర్తిలో గల స్టేషన్ ఘనపూర్ బ్రాంచ్ కి సంభందించిన మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ కొనసాగుతున్నాయని కళాశాల ప్రిన్సిపల్ డా. కె. భాగ్యలక్ష్మి శుక్రవారం తెలిపారు. బి ఎస్సి, ఎంపీసీ, ఎంఎస్సిఎస్, ఎంఇసిఎస్, ఎంపిసిఎస్, బీజెడ్సి , బి కాం ( సిఏ) మరియు బి.ఏ (ఇ పిహెచ్ ) కోర్సులు ఉన్నాయని తెలిపారు. ఇంటర్ పాస్ అయిన ఆసక్తి గల విద్యార్థినిలు ఈ నెల 24లోగా కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన విద్యార్థులకు హాస్టల్ వసతి, యూనిఫామ్, నోటుబుక్స్, ట్రాక్ సూట్, బెడ్ షీట్లు, ప్రతి నెల కాస్మోటిక్ అమౌంట్ 275/-రూపాయలు, అందజేస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 7013310928, 9441255110 నంబర్లకు సంప్రదించాలని ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి కోరారు.

# టి డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా నారబోయిన గోపాల్




**స్టేషన్ ఘనపూర్, జూన్ 20, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా జనగామ జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ ద్వితీయ మహాసభలలో స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు నారబోయిన గోపాల్ ను నియమించడం జరిగిందని టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గా నూతనంగా ఎన్నికైన నారబోయిన గోపాల్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తూ జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, జాతీయ కార్యదర్శి పులిపల్పుల ఆనందం, జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు, కృష్ణమూర్తి, జగన్, జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సనాతన హిందు సేవా సమితి చేయూత



**వరంగల్ సిటీ,జూన్ 20 (ప్రజాజ్యోతి) :** ఇటువంటి ఆధారం లేక అనారోగ్య సమస్యలతో బాధపడుతూ కడు పేదరికంలో జీవిస్తున్న ఒక కుటుంబానికి సనాతన హిందూ సేవాసమితి వారు చేయూత అందించారు. శుక్రవారం హనుమకొండ నగరంలోని పోచమ్మకుంటకు చెందిన సారపాక ఆనంద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు. ఇది హిందూ సనాతన సేవా సమితి వారి 79 వ సహాయ కార్యక్రమమని బాధ్యులు తెలిపారు. కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, ఉపాధ్యక్షుడు అనుమాండ్ల రాజేందర్, గ్రూప్ సభ్యులు నోముల మహేష్ బాబు, పడకంటి రామ్ చందర్, కుందారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**వరంగల్ సిటీ,జూన్ 20(ప్రజాజ్యోతి):** చిన్నతనంలో తమతో కలిసి చదువుకున్న మిత్రుడు అకాల మరణం చెందితే ఆ కుటుంబానికి అండగా నిలిచారు తన తోటి మిత్రులు. వివరాలలోకెళితే నగరంలోని రంగశాయిపేటకు చెందిన కత్తెరపల్లి హరీష్ (39) అనారోగ్య సమస్యతో ఇటీవల అకాల మరణం చెందాడు. హరీష్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తనతో 2001 సం. వరకు రంగశాయిపేట శారద విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న బాల్య మిత్రులు హరీష్ కుటుంబానికి చేయూతనందించాలనే ఉద్దేశంతో అందరూ కలిసి రూ. 33,000లను శుక్రవారం హరీష్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ చిన్న వయసులోనే మరణించడం బాధాకరం అని, అతని కుటుంబానికి భవిష్యత్తులో ఎల్లవేళలా తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో హరీష్ బాల్యమిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

గరిడేపల్లి,జూన్ 20(ప్రజా జ్యోతి):
100కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో గ్రామంలో లోవోల్టేజీ సమస్య తీరుతుందని కాంగ్రెస్ పార్టీ మండల మైనారిటీ అధ్యక్షుడు షేక్ చాంద్ మియా పేర్కొన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం



అంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చాంద్ మియా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా లోవోల్టేజీ సమస్యతో ఉండి గ్రామంలోని ఇండ్లలో ఫ్రీజ్ లు,మోటార్స్, ఫ్యాన్స్ పలు ఎలక్ట్రికల్ పరికరాలు కలిపోవటం జరిగిందన్నారు. ఈ విషయాన్ని మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకువెళ్లాగా వెంటనే స్పందించి ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేయడం పట్ల నాయకులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి పుట్టిన రోజు ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు విద్యుత్ శాఖ,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొర్లకాపర్ల సంఘం నాయకులకు ఘన సన్మానం

ఆలేరు, జూన్ 20(ప్రజాజ్యోతి):
జిల్లా గొర్లకాపర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన జల్లి నరసింహులు, జిల్లా డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన గాజుల చంద్రయ్య మరియు చుక్కల బాలయ్యలను శాలువాతో సత్కరించి ఘనంగా



సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిఆర్ఎస్ ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాసు యాదవ్ మాట్లాడుతూ గొర్లకాపరుల సంఘం గ్రామీణ పశుపాలకుల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తోంది. కొత్తగా బాధ్యతలు చేపట్టిన నేతలతో జిల్లా స్థాయిలో మరింత బలోపేతం సాధ్యం అవుతుంది అన్నారు. సన్మాన కార్యక్రమంలో జూకంటి ఉప్పలయ్య, మండల రామ్మూర్తి, బండ జహంగీర్, జింకల భరత్, రాజుల వెంకటేష్, కటిక వెంకటేష్, చిన్నం నాగయ్య, మాయ నరసయ్య, మల్గ స్వామి తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్, జూన్ 20 ( ప్రజా జ్యోతి):
భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పారాసీతయ్య ల ఆధ్వర్యంలో



కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకొని ప్రజలకు మరింత కాలం వారు సేవలందించాలని భగవంతుడు వారికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, సుధీర్, వైస్ చైర్మన్ బషీర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాసరావు, రహీం, తెప్పని శ్రీను, గంధం యాదగిరి, షాబుద్దీన్, బాజాన్, బాగ్దాద్, ముస్తఫా మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తారక్ నాథ్ సేవలు చిరస్మరణీయం

### ఘనంగా ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగుల ఆవిర్భావ దినోత్సవం

కోదాడ టౌన్, జూన్ 20 (ప్రజా జ్యోతి):
ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తారక్ నాథ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు బ్యాంకు ఉద్యోగులు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగుల యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణ ఎస్బిఐ బ్యాంకులో తారక్ నాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అనాధ ఆశ్రమంలో మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పట్ల తారకనాథ్ రాజీ లేని పోరాటం చేశారని వారు చేసిన సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, వెంకటరత్నం, చిట్టిబాబు, షరీఫ్,సూర్యా, దేవదాసు, శైలజ, సౌజన్య, సాయి శ్రీ,నందన రెడ్డి, పవన్ శర్మ,ఉమామహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.




# అనుమతుల పేరుతో జోరుగా మట్టి దందా

**జిల్లాలు దాటతున్న నల్ల వండ్రుమట్టి**
**కుంటలు కాలి చేస్తున్న పట్టించుకోని అధికారులు**
**చింతపల్లి మండలంలోని నల్లమట్టి నయాదందా**
**జిల్లాలు దాటతున్న నల్ల వండ్రుమట్టి**
**కుంటలు కాలి చేస్తున్న పట్టించుకోని అధికారులు**
**చింతపల్లి మండలంలో నల్లమట్టి నయాదందా**

చింతపల్లి జూన్ 04 (ప్రజాజ్యోతి)
ఇప్పటికే చింతపల్లి మండలం కాలుష్య కోరల్లో కొట్టుమిట్టాడుతుంది ఇటుక బట్టీలకు మట్టిని తరలించాలంటే అనుమతులు తప్పనిసరి ఉండాలి. మట్టిని తరలించే ముందు ఇటుక బట్టీల నాలకు సంబంధించిన తీసుకొని వాహనాలకు వే బిల్లు పత్రాలు ఉంచుకొని మట్టి తరలించాలి. కానీ ఇక్కడ గోరంత అనుమతులతో కొండంత తవ్వకాలు చేస్తూ మట్టి తరలిస్తున్నారు. చింతపల్లి మండలంలోని వింజమూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బద్దవారి గూడెం చెరువు నుండి వండ్రు నల్లమట్టిని అనుమతుల పేరుతో జోరుగా మట్టి తరలిస్తున్నారు. చెరువు నుండి సాగర్ –హైదరాబాద్ రహదారి నుండి రంగారెడీ జిల్లాకి టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. గోరంత అనుమతులతో రాత్రి పగలను తేడా తెలవకుండా నిత్యం పద్దులకొద్ది టిప్పర్ల ద్వారా మట్టి తరలిస్తున్న పట్టించుకుంటే నాధుడే కరువయ్యారు. తిప్పర్ల ద్వార అధిక లోడు నల్లమట్టితో సాగర్ –హైదరాబాద్ ప్రధాన రహదారి జోరుగా రాకపోకలు





కొనసాగిస్తున్నారు. ఇప్పటికే చింతపల్లి మండలంలోని ఇటుక బట్టలకు సంబంధించి విషయం హాట్ టాపిక్ గా మారింది. గత ప్రభుత్వం హాయంలో ఇటుక బట్టీల నిర్వహణ గ్రామాలకు శాపంగా మారింది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కుంటల మట్టిని ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అన్ని అనుమతులు తీసుకున్నకే మట్టిని తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మైనింగ్ ఏ.డి శ్యామ్యూల్ జాకబ్ వివరణ:అనుమతులు లేకుండా ఎక్కడైనా ఇటుక బట్టీల కోసం మట్టిని నిల్వ చేస్తే ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏ.డి శామ్యూల్ జాకబ్ హెచ్చరించారు.

# రుద్రమ చెరువు రిజర్వాయర్ నిర్మాణంతో రైతులకు మేలు

**రుద్రమ చెరువు గుట్టలలో రాణి రుద్రమదేవి ఆనవాళ్లు**
**రిజర్వాయర్ పనులు పూర్తయితే లక్ష ఎకరాలకు సాగునీరు**
**సీఎం, ఉమ్మడి జిల్లా మంత్రుల కృషితో నియోజకవర్గ ఎంతో ప్రగతి**
**సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు**
**రిజర్వాయర్ నిర్మాణానికి క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే సామెల్**

తుంగతుర్తి, జూన్ 20,(ప్రజా జ్యోతి):
రుద్రమ చెరువు రిజర్వాయర్ నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజల రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని శాశ్వత పరిష్కారం



లభిస్తుందని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు. మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలోని రుద్రమ్మ చెరువు రిజర్వాయర్ 1.5 టిఎంసి మరియు డిబిఎం – 70 నుండి 1.5 కిలోమీటర్ ఎస్సారెస్పీకాలువ పొడిగింపు కొరకై క్షేత్ర స్థాయిలో సంబంధిత నీటిపారుదల శాఖ డీ ఈ,మరియు అధికారులతో ఎమ్మెల్యే సామెల్ శుక్రవారం పర్యవేక్షించారు. అనంతరం సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..రుద్రమ్మ చెరువులో 800 మీటర్లు తవ్వితే ఆఫ్ టిఎంసి నీటి నిల్వ ఉండి లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. రుద్రమ చెరువు రిజర్వాయర్ పూర్తయితే తాగు సాగు నీటితోపాటు రాష్ట్రంలో నెంబర్ వన్ పర్యాటక ప్రాంతం అవుతుందనీ ఆశాభావం వ్యక్తం చేశారు. రుద్రమ చెరువు గుట్ట లలో రాణి రుద్రమదేవి తిరిగిన ఆనవాళ్లు ఇప్పటికీ ఉన్నాయనీ పేర్కొన్నారు. కాకతీయుల రెడ్డి రాజులు నిర్మించిన రుద్రమ చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎస్సారెస్పీ సెకండ్ ఫేజ్ లో బయ్యన్న వాగు నుండి మూడు డి ఎం బీ లుగా విభజించడం జరిగిందనీ తెలిపారు. 70 డిబీఎం నుండి దాదాపు తొమ్మిది కిలోమీటర్ల దూరం నుండి రుద్రమ్మ చెరువులోకి నీరు రానుందన్నారు. రుద్రమ చెరువు పనులు పూర్తయితే దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. రుద్రమ చెరువు ప్రాంతాన్ని టూరిస్ట్ ప్రాంత కేంద్రంగా చేయాలని టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ ను కోరానని తెలిపారు. రుద్రమ్మ చెరువును రిజర్వాయర్ చేయడం నా సంకల్పం దానికోసం నిర్విరామంగా కృషి చేస్తాననీ అన్నారు. ఎస్టిమేషన్ రిపోర్టు తయారుచేసి అందజేయాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి డి ఈ హరిబాబు కు ఫోన్లో ఆదేశించారు. ల్యాండ్ ఆక్యుపేషన్ కోసం రైతులతో నేను మాట్లాడి ఒప్పిస్తాననీ అన్నారు. 13 కోట్ల వ్యయంతో నైజం కాలం నాటి కేతిరెడ్డి కాలువ పనులు జరగనున్నాయనీ,బునాది గాని కాలువ కోసం 267 కోట్లతో నిర్మించనున్నారన్నారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో, సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా తుంగతుర్తి నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే తో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలియజేశారు. భారీ బహిరంగ సభను ఎక్కడ ఏర్పాటు చేయాలో చూడాలని ఎమ్మెల్యేకు ఉత్తంకుమార్ రెడ్డి కోరగా స్పందించిన ఎమ్మెల్యే దాదాపు 40 నుండి 50 వేల మంది భారీ బహిరంగ సభకు ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రారంభించడం ఆనందదాయకమని గొప్ప వరమని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి, తిరుమలగిరి నాగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరీ గోవర్ధన్, ఎల్సోజు నరేష్, తోడుసు లింగయ్య, జిల్లా నాయకులు సుంకరీ జనార్ధన్, దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, పాల్వాయి నాగరాజు, ఉప్పుల రాంబాబు యాదవ్, మాచర్ల అనిల్,రామడుగు నవీన్, సృజన్,గంగరాజు యాదవ్, నాతి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రం పనులను నాలుగైదు రోజుల్లో పూర్తి చేసి అప్పగించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ జూన్ 20(ప్రజాజ్యోతి ప్రతినిధి):
చందూరు మండల కేంద్రంలో చేపట్టిన భవిత



కేంద్రం పనులను నాలుగైదు రోజుల్లో పూర్తి చేసి అప్పగించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె చండూరు మండల కేంద్రంలో భవిత కేంద్రం, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ పి హెచ్ సి లోని ఓ పి,ఏ ఎన్ సి రిజిస్టర్ లను, ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి ప్రసవం కోసం వచ్చిన కేసులు, ఆస్పత్రి నుండి ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసిన కేసుల వివరాలు పరిశీలించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లతో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై చర్చించారు. పీహెచ్ సి పరిధిలో ఎలాంటి మాతా, శిశు మరణాలు సంభవించకుండా చూసుకోవాలని, గర్భిణీస్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ,ముఖ్యంగా మహిళల్లో రక్తహీనత లేకుండా ఐరన్ మాత్రల పంపిణీ వంటివి చేపట్టాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,ఇన్చార్జ్ ఆర్డిఓ రమణారెడ్డి లతో కలిసి ఏరియా ఆస్పత్రి కోసం చండూరు పెట్రోల్ పంపు పక్కన ఉన్న స్థలాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. నాలుగైదు రోజుల్లో పనులు పూర్తిచేసి అప్పగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంతే కాక కేంద్రంలోని ప్రత్యేక అవసరాలున్న పిల్లలను పరిశీలించారు. పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాల రేకుల షెడ్ లో నిర్వహిస్తుండగా, 2 రోజుల్లో రేకుల షెడ్ నుండి పిల్లలను పక్కా భవనంలోకి మార్చాలని తహసిల్దార్ లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు నాగమల్లేశ్వరరావు, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.



### మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్, జూన్ 20 ( ప్రజా జ్యోతి):
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణలో ఏర్పాటుచేసిన వేడుకలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య ల చేతుల మీదుగా కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పేదల కోసం నిరంతరం





పనిచేస్తున్న తమ అభిమాన నాయకుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోని రాజకీయాల్లో ఉన్నతమైన పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, సుధీర్,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్కెర చిన్నపరెడ్డి, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు వెంపటి మధుసుదన్, మిల్లర్స్ నీలా సత్యనారాయణ, జయప్రకాష్,కొత్త బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జన్మదిన వేడుకలు

**కోదాడలో అంబరాలను అంటిన సంబరాలు**
**రోగులకు పండ్లు పంపిణీలు**

కోదాడ టౌన్, జూన్ 20 (ప్రజా జ్యోతి):
అభివృద్ధి ఆశయంగా కోదాడ, హుజూర్ నగర్ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కోదాడలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం



బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కారింగుల అంజి గౌడ్ పాల్గొని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... వేలకోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గన్నీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కందుల కోటేశ్వరరావు, రావెళ్ల కృష్ణారావు,విద్యాసాగర్, నల్లజాల శ్రీనివాసరావు,కొనతం శ్రీనివాసరెడ్డి, బాగ్దాద్,యాదగిరి, వంటిపుల్లి శ్రీను రమ,నెమ్మది దేవమని,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న సభ్యులకు సంఘం అండగా ఉంటుంది

**బడే బాబు మృతి బాధాకరం**

కోదాడ టౌన్, జూన్ 20 (ప్రజా జ్యోతి):
ఆపదలో ఉన్న పండ్ల వ్యాపారస్తుల సంఘ సభ్యులను ఆదుకోవడానికి సంఘం అండగా ఉంటుందని ఆ సంఘం అధ్యక్షులు షేక్ షమ్మీ తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణంలో పండ్ల వ్యాపారస్తుడు షేక్ బడే



బాబు అనారోగ్యంతో వారి నివాసంలో మృతి చెందాడు. కాగా ఈరోజు వారి నివాసానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ తో కలిసి వెళ్లి బడే బాబు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇస్మాయిల్, కోశాధికారి సుభాని, బాబా, సున్ని, శేషు, నరసింహారావు, కరుణ, తాజ్ బాబా, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు, బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

చందూరు జూన్ 20(ప్రజా జ్యోతి):
చండూరు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో బాలల యొక్క చట్టాలపై, సమస్యలపై బాల్యవివాహాలపై, ఫోక్స్ చట్టం, పర్సనల్ హైజినిక్ న్యూట్రిషన్, బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ ఆర్ తేజశ్రీ , జె యాదమ్మ , సూపర్వైజర్, మహిళా శిశు సంక్షేమ శాఖ సంధ్య బ్లేస్సి మెడికల్ ఆఫీసర్ పి హెచ్ సి , సూపర్వైజర్ హెల్త్ డిపార్ట్మెంట్, కస్తూర్బా గాంధీ సిబ్బంది, పిల్లలు పాల్గొనడం జరిగింది.



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దార్లకు మోటివేషన్ కార్యకమం

### ఎంపీడీఓ రాజా శ్రీనివాస్



**కమ్మర్ పల్లి జూన్ 20,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలంలోని గ్రామపంచాయతీలో శుక్రవారం రోజున ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులతో మోటివేషన్ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ రాజా శ్రీనివాస్ తెలిపారు. ఇందులో మార్కౌట్ ఇవ్వని వాళ్లు తొందరగా మార్కోవుటు చేయించుకోగలర నీ, మార్కౌట్ పూర్తి అయిన వాళ్లు వెంటనే పనులు వేగంగా పూర్తి చేసి బేస్మెంట్ సోమవారం లోగా కంప్లీట్ చేయగలర నీ కోరనైనది. ఇసుక, మొరం కావలసినవారు తక్షణమే సంబంధిత తాసిల్దార్ ద్వారా ఇప్పించబడునని తెలిపారు. ఇట్టి మోటివేషన్ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుకెట్ రవి, నూకల బుచ్చి మలయ్య, ప్రసాద్. మరియు గ్రామ ప్రముఖులు హాజరై ఇందిరమ్మ ఇల్లు త్వరితగ తీ న చేపట్టుటకు తగు చర్యలుతీసుకోవాలని కోరారు.

## మహిళా సంఘాల బలోపేతానికి శిక్షణా కార్యక్రమాలు



**కమ్మర్ పల్లి జూన్ 20,ప్రజా జ్యోతి.** మహిళా సంఘాలను భలోపేతం చేయాలన్న సదుద్దేశంతో గ్రామ సమాఖ్య పాలకవర్గ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసిందని ఏపిఎం కుంట గంగాధర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఐకెపి శిక్షణ కేంద్రంలో మండలంలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి హాజరైన 29 గ్రామ సమాఖ్యల పాలకవర్గ సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సామాజిక కార్యకర్తల పేరుతో సి.ఆర్.పి లను ఎంపిక చేసి వారికి హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి నాణ్యమైన శిక్షణను అందించారని ఈరోజు ఆ టీం లోంచి పెద్దపల్లి జిల్లాకు చెందిన అంజలి మరియు లత అనే ఇద్దరు మహిళా సంఘాల సీనియర్ సభ్యులు సి ఆర్ పి లుగా శిక్షణ ఇవ్వడానికి వచ్చారని అన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాకు చెందిన సీనియర్ మహిళా సంఘ సభ్యులు అంజలి, లత మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ మహిళా సంఘాల్లో చేరాలని ఆర్థిక స్వయం సాధికారత సాధించేందుకు మహిళా సంఘాలను వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కుటుంబం యొక్క ఆదాయం పెంచుకోవాలని అలా ప్రతి ఒక్క మహిళ పేదరికంలోంచి బయటకు వచ్చి సాధికారత దిశగా పయనించాలని సూచించారు. ఈ దిశగా గ్రామ సమాఖ్య పాలకవర్గ బాధ్యులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు రవికుమార్ శ్రీనివాస్ నవీన్ భాగ్యలక్ష్మి పీరియ అలేఖ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు కమల కార్యదర్శి వాసవి కోశాధికారి రోజా రాణి, సిబ్బంది ధనలక్ష్మి అనసూయ సత్తెమ్మ పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఏర్గట్ల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు



**ఏర్గట్ల: జూన్ 20: (ప్రజాజ్యోతి)** పచ్చదనం పరిశు భ్రత కార్యక్రమంలో భాగంగా, మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు సుమారు 30కి పైగా వేప చెట్లు, కానుగ చెట్లను నాటడం జరిగింది. పాఠశాల ఆవరణ పచ్చదనంతో పాటు భవిష్యత్తులో చక్కని నీడను,చల్లని గాలిని అందించడం కోసం ఈ చెట్లను నాటడం జరిగిందని, వీటి సంరక్షణ కోసం ట్రీ గాడ్స్ నీ కూడా ఏర్పాటు చేస్తున్నామని, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి తెలిపారు. విద్యార్థులు ఈ మొక్కలకు ప్రతినిత్యం నీటిని అందించాలని, వాటి సంరక్షణ కోసం పిల్లలతో కమిటీని కూడా ఏర్పాటు చేసి, ఆ మొక్కల బాగోగులు విద్యార్థులకు అప్పచెప్పడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునిరుద్దీన్, ప్రసాద్, పవన్, రాజశేఖర్, శ్రీనివాస్, ప్రవీణ్ శర్మ, గంగాధర్, రాజనర్సయ్య, గంగా మోహన్, ట్వింకిల్, జ్యోతి, సబితా పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు లాభాలు బాగు



**ఏర్గట్ల : జూన్ 20: (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో అయిల్ పామ్ సాగు విస్తరణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. వానాకాలం ఆరంభమైన నేపథ్యంలో వరికి ప్రత్యామ్నాయంగా రైతులను ఆయిల్ పామ్ సాగువైపు మళ్లించేందుకు అవగాహన కలిపిస్తుంది. ఇందులో భాగంగా జిల్లా ఉద్యాన శాఖ, ప్రీ యూనిక్ ఆయిల్ పామ్ కంపెనీ, సంయుక్తంగా మెగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఏర్గట్ల మండలంలోని గుమ్మిరియల్ గ్రామంలో రైతు సోమ రాజారెడ్డి 4 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమానికి కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెం నర్సయ్యా, డైరెక్టర్ లింగారెడ్డి, తాళ్ల రాంపూర్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఉద్యాన అధికారి రుద్ర వినాయక్ రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సయ్య మాట్లాడుతూ.... ఆయిల్ పామ్ సాగు కోసం రైతుకి ప్రభుత్వం నుండి సబ్సిడీ లో మొక్కలు అలాగే డ్రిప్ పరికరాలు అందిస్తున్నారని అంతే కాకుండా ఆయిల్ పామ్ నాటుకున్న రైతులకు పంట యాజమాన్యం మరియు అంతర పంట నిర్వహణ కోసం ఎకరానికి 4,200 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలు 16,800 రూపాయలు నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాలోకి ప్రభుత్వం జమ చేస్తుందని వివరించారు. ప్రతి రైతు అపోహలు మానుకొని విరివిగా ఆయిల్ పామ్ సాగు చేయాలని ఆయన ఆకాంక్షించారు. డివిజనల్ ఉద్యాన అధికారి రుద్ర వినాయక్ మాట్లాడుతూ.... మండలంలో 2022 సంవత్సరంలో నాటుకున్న ఆయిల్ పామ్ పంటకు గెలల కోత మొదలయిందని ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా కోసిన పంట ఆశాజనకంగా ఉందని తెలిపారు. ఆయిల్ పామ్ సబ్సిడీ స్కీమ్ ఈ సంవత్సరంతో అయిపోతుందని వచ్చే సంవత్సరం నుండి కొత్తగా పంట పెట్టుకొనే రైతులకి సబ్సిడీ రూపంలో మొక్కలు, డ్రిప్ పరికరాలు, నిర్వహణ ఖర్చులు ఇవ్వకపోవచ్చు అని కావున రైతులు ముందుకు వచ్చి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్, విస్తరణ అధికారి సాయి సచిన్, రైతులు సోమ దేవరెడ్డి రాజారెడ్డి, లింగారెడ్డి, సంజీవ్ యాదవ్, అనిల్ రెడ్డి, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధి ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్వన్నగా మారిన మురికి కాలువలు.. పట్టించు కొని అధికారులు..

### – మురికి కాలువల మధ్యలో పెరుగుతున్న మొక్కలు



**కమ్మర్పల్లి జూన్ 20, ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని మురికి కాల్వలు అద్వాన్నంగా మరి దోమలు, పాము లకు నిలయం గా మారాయి. మురికి కాల్వ మధ్య లో మొక్కలు మొలవడం తో మురికి నీరు వెళ్లడం లేదు. మురికి నీరు ఆగి పోవడం వలన దోమలు వృద్ధి చెందుతున్నాయి. దీనివల్ల నా ప్రజలు డెంగ్యూ. మలేరియా లాంటి వ్యాధ్దుల బారిన పడే అవకాశాలు వున్నాయి. మురికి కాల్వ లు ఎపటికప్పుడు శుభ్రం చేస్తే నీరు నిల్వ లేకపోతే ఎలాటి దుర్గంధం రాదని ప్రజలు అంటూ నారు. దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ కూడ వేయడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తము చేశారు. ఎన్ని ప్రభుత్వలు. అధికారులు మారిన గ్రామానికి చివరకు వున్న మా రోడ్డు, మురికి కాల్వ లు పట్టిచుకోవడం లేదన్నారు. గ్రామం లోని మురికి నీరు రైల్వే బిడ్జ్ ప్రక్కనే వున్న నిర్మాణం లేని కాల్వ గుండా మురికి నీరు ప్రవహించి చెట్ల లోకి వెళ్తాయి అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలో ఓట్లు కోసం నాయకులు వస్తే రోడ్లు. మురికి కాల్వ చూపిస్తామన్నారు.



## ఇందిరమ్మా ఇండ్లకు ఇసుక, మొరం సరఫరా

### ఎంపీడీఓ రాజా శ్రీనివాస్

**కమ్మర్పల్లి జూన్ 20,ప్రజా జ్యోతి.** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఒక్కొక్కరికి అవసరమైనంత ఇసుక, మొరము కావలసినవారు పంచాయతీ కార్యదర్శి ద్వారా ఇండెంట్ సమర్పించినట్లయితే వారికి అవసరమైన ఇసుక, మొరం ఇసుకైనట్లయితే కమ్మర్పల్లి నాగపూర్ ఉప్పులూరు ఆర్ఆర్ నగర్ గ్రామపంచాయతీలకు ఏరుగట్ల మండలంలోని భట్టాపూర్ నుండి మిగిలిన గ్రామపంచాయతీ లబ్ధిదారులందరికీ భీంగల్ మండలంలోని ఇసుక రీచ్ ద్వారా ఇసుక ఇప్పించబడునాన్ని ఎంపీడీఓ రాజా శ్రీనివాస్ తెలిపారు.

### దోమకొండ గడికోట, గ్రామ

## అభివృద్ధి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (దోమకొండ) జూన్ 20.** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని శనివారం జరిగే ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా దోమకొండ కోట, గ్రామ అభివృద్ధి సంస్థ నందు జరిగే యోగా దినోత్సవం కు భారీ సంఖ్యలో హాజరుకావాలని ప్రతినిధులు బాబ్జి, నీతుల గణేష్ యాదవులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7:40 నిమిషాలకు యోగాసనాలు ప్రదర్శన, 8 గంటలకు ప్రస్తుతం మన జీవన శైలిలో జరుగుతున్న దానిపై యోగా ప్రాముఖ్యతతో కలిగే లాభాలపై యోగా గురువులు సందేశాలతో పాటు ప్రముఖుల వక్తలతో లాభాలపై సందేశాన్ని ఇవ్వనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. దోమకొండ ఆనంద్ భవన్ లో జరిగే యోగ ప్రదర్శనకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని పేర్కొన్నారు.

## బిబిపేటలో నేడు యోగా దినోత్సవం



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (బిబిపేట) జూన్ 20.** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రేపు ఉదయం 6:30 గంటలకు బీబీపేట టి ఎస్ ఎన్ ఆర్ బాలుర పాఠశాలలో యోగా గురువు బండి రాములు, పంపరి శివరాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు శుక్రవారం తెలిపారు. గత ఐదు సంవత్సరముల నుండి క్రమం తప్పకుండా మిత్రులు కీర్తిశేషులు మన్నే నర్సింలు ప్రేరణచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగా సాధకులు,యోగా ప్రేమికులు, అభిమానులు అందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలు విజయవంతం చేయగలరని యోగ సమితి సభ్యులు బాసెట్టి నాగేశ్వర్ తెలిపారు. రోజు ఉదయం పాఠశాలకు వచ్చి యోగ అభ్యసించి, ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

### జూలై 7 ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

## ఘనంగా నిర్వహించాలని పిలుపు

### నూతన కమిటీల ఏర్పాటు ప్రక్రియ వేగవంతం



**రాజంపేట జూన్ 20 (ప్రజా జ్యోతి)** రాజంపేట/అర్గొండ: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ముప్పై సంవత్సరాల క్రితం మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ప్రారంభమైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఉద్యమం, అనేక త్యాగాలు, విజయాల ద్వారా ఇప్పుడు అన్ని వర్గాల ప్రజల కోసం మానవతా ఉద్యమంగా రూపాంతరం చెందిందని ఎమ్మార్పీఎస్ పర్యవేక్షకుడు మంథని సామెల్ మాదిగ తెలిపారు. శుక్రవారం రాజంపేట మరియు అర్గొండ గ్రామాలలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా, రాబోయే జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాల్ల లో అన్ని వర్గాల ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించాలని సామెల్ మాదిగ పిలుపునిచ్చారు. గ్రామాలు డప్పులతో దద్దరిల్లేలా ఎమ్మార్పీఎస్ మరియు దాని అనుబంధ విభాగాలైన మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్, మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్, మాదిగ యువ సేన, మాదిగ మహిళా సంక్షేమ సమితి వంటి విభాగాలు ఇప్పటి నుంచే చురుకైన కృషి చేయాలని సూచించారు. సమావేశంలో, మండల స్థాయిలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా సంస్థ యొక్క సామాజిక లక్ష్యాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, గ్రామీణ స్థాయిలో ఉద్యమాన్ని విస్తరింపజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మహిళా విభాగం నాయకురాలు సట్టిగారి లక్ష్మి మాదిగ, సీనియర్ నాయకులు కొత్తోల్ల యాదగిరి మాదిగ, కొత్తూరు సాయిలు మాదిగ, సాయి వరుణ్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం పోరాడుతూ, సమాజంలో న్యాయం మరియు సమానత్వం కోసం కృషి చేస్తోందని సామెల్ మాదిగ వివరించారు. ఈ ఉద్యమం మాదిగ సమాజంతో పాటు ఇతర వెనుకబడిన వర్గాలకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## పద్మ ఉమ్మెడకు మాథెమాటిక్స్‌లో డాక్టరేట్



**డిచ్‌పల్లి ప్రజాజ్యోతి జూన్ 20:** తెలంగాణ విశ్వవిద్యాలయం మ్యాథమెటిక్స్ విభాగంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న పద్మ ఉమ్మెడ ప్రతిష్టాత్మక నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మిజోరాం, నుండి మ్యాథమెటిక్స్ సబ్జెక్టులో డాక్టరేట్ సాధించారు. "మిక్స్ కన్వెక్షన్ ఆఫ్ విస్కో ఎలాస్టిక్ హైబ్రిడ్ నానో ఫ్లూయిడ్స్ ఇన్ పారలెల్ ప్లేట్ చానల్స్: ఎంట్రోపీ జనరేషన్ అనాలసిస్" అన్న అంశంపై తాను సమర్పించిన థీసిస్ కు సంబంధించి ఫైనల్ వైవా సమర్థవంతంగా డిఫెండ్ చేసుకోవడం ద్వారా ఎన్ ఐ టి మిజోరం నుండి డాక్టరేట్ సాధించారు. ఎన్ఐటి మిజోరం మ్యాథమెటిక్స్ విభాగంలో సహాయ ఆచార్యునిగా పనిచేస్తున్న డాక్టర్ ఓ .సురేందర్ పర్యవేక్షణలో పరిశోధన చేసి పద్మ ఉమ్మెడ పీహెచ్డీ సాధించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం ఇస్సపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు కుటుంబంలో పుట్టిన పద్మ ఆర్మూర్ లో ప్రాథమిక విద్యాభ్యాసం, నిజామాబాదులో డిగ్రీ, హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ చేశారు.తెలంగాణ విశ్వవిద్యాలయం మ్యాథమెటిక్స్ విభాగంలో 2014 నుండి గత పదకొండు సంవత్సరాలుగా సహాయ ఆచార్యురాలు ( కాంట్రాక్ట్) గా పని చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చి ఒక ప్రతిష్టాత్మక నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ద్వారా డాక్టరేట్ సాధించడం పట్ల యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి .యాదగిరిరావు, రిజిస్ట్రార్ ఎం యాదగిరి, సైన్స్ డీన్, మ్యాథమెటిక్స్ విభాగం అధిపతి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

### భారతీయ జనతా పార్టీ బిక్కనూర్

## మండల ముఖ్య కార్యకర్తల సమావేశం

### – మండల అధ్యక్షుడు ఉప్పరీ రమేష్ మండల నూతన బీజేపీ కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (బిక్కనూరు) జూన్ 20.** మండల ఉపాధ్యాయులుగా నరేందర్ రెడ్డి, ముదాం శ్రీనివాస్, వి.సాయిరెడ్డి, అరిగే నర్సింలు, రామచంద్రం, ఏనుగు శ్యాం రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు గా అత్తిలి తిరుమలేశ్, పొన్నాల రంజిత్, కార్యదర్శులుగా స్వామి, బల్ల బాల్ లింగం, బోయిని హరిద్ర, రవీందర్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షులుగా భాస్కర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులుగా శ్వేత, కిసాన్ మోర్చా జైపాల్ రెడ్డి లకు బాధ్యతలు ఇస్తున్నట్లు తెలియజేయటం జరిగింది. పార్టీ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ,పార్టీని మండలంలోని ప్రతి గ్రామంలో విస్తరించాలని విజ్ఞప్తి చేయటం జరిగింది.

## ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పటిష్టం కావాలి

### – కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 20.** ప్రైవేటు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో క్రింది స్థాయి నుండి మరింత పటిష్టం చేసి 100% ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం భిక్కనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ లను ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రైవేటు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ బోధన అందిస్తే మరింతమంది పేద ధనిక అనే తేడా లేకుండా స్వచ్ఛందంగా పాఠశాలలో చేరుతారని అన్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వ అందించే అన్ని ప్రోత్సాహకాలను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన విద్యాబోధన అందించే విధంగా చర్యలు చేపట్టాలని వారికి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైతం అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వాలు పనిచేస్తాయని అన్నారు. వీధుల నిర్వహణ లోపం లేకుండా బోధన తరహా కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామంలో చుక్క కనిపిస్తే చుక్కలే

### – రాజంపేట మండలంలో మద్యం నిషేధంతో ఆదర్శ గ్రామాలు
### – గ్రామస్థుల సంచలన నిర్ణయం: మద్యం అమ్మకం, సేవనంపై రూ.1 లక్ష జరిమానా, ఏడు చెప్పుదెబ్బలు



**రాజంపేట జూన్ 20 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలోని గుండారం, ఎల్లాపూర్ తండా, నడిమి తండా గ్రామాల ప్రజలు మద్యపాన నిషేధంతో ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిచారు. "గ్రామంలో చుక్క కనిపిస్తే చుక్కలే" అనే నినాదంతో గ్రామస్థులు మద్యం అమ్మకాలు మరియు సేవనానికి వ్యతిరేకంగా సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంలో భాగంగా, ప్రతి కుటుంబం మద్యపాన నిషేధానికి అంగీకరిస్తూ గ్రామ పెద్దల సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసింది. మద్యం అమ్మకం లేదా సేవనం చేసిన వారిపై కఠిన శిక్షా విధానాన్ని అమలు చేయాలని తీర్మానించారు. ఒకవేళ ఎవరైనా మద్యం అమ్మితే రూ.1 లక్ష జరిమానాతో పాటు ఏడు చెప్పుదెబ్బలు విధిస్తామని గ్రామస్థులు నిర్ణయించారు. ఈ చర్యల వల్ల గ్రామాల్లో మద్యం వల్ల జరిగే గొడవలు, కుటుంబ కలహాలు, అప్పులు, నేరాలు తగ్గుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రగతిశీల నిర్ణయం స్థానిక సమాజంలో సానుకూల మార్పులను తీసుకొచ్చే అవకాశం ఉందని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. ఈ నిర్ణయం ఇతర గ్రామాలకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, సమాజంలో మద్యపాన వ్యతిరేక ఉద్యమానికి బీజం వేస్తుందని నిపుణులు అంటున్నారు. ఈ చొరవకు స్థానిక అధికారులు కూడా మద్దతు తెలిపారు. గ్రామస్థాయిలో తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. రాజంపేట మండలంలోని ఈ మూడు గ్రామాల నిర్ణయం మద్యపాన నిరోధంలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోంది. ఈ చర్యలు గ్రామీణ సమాజంలో సామాజిక, ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడంతో పాటు, ఇతర గ్రామాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆశిద్దాం.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న స్కూల్ బస్సు

### – వ్యక్తికి తీవ్ర గాయాలు

**నాగిరెడ్డి పేట్,జూన్20(ప్రజాజ్యోతి):** విద్యార్థులతో ప్రయాణిస్తున్న స్కూల్ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ ఘటన మండల కేంద్రంలో పోచమ్మ ఆలయం దగ్గర చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కేరళ పాఠశాల బస్సు విద్యార్థులకు ఇంటి నుంచి స్కూల్ తీసుకెళుతుంది మండలంలోని తాటిచెట్టు తండా గ్రామానికి చెందిన అంగోత్ దేవీసింగ్ పని నిమిత్తం మండల కేంద్రంలో గల చీనూరు గ్రామ రోడ్డులో ప్రయాణిస్తుండగా పోచమ్మ గుడి సమీపంలో ఈ వ్యక్తిని పాఠశాల బస్సు ఢీ కొట్టింది. గమనించిన డ్రైవర్ నవీన్ బస్సు వదిలేసి పరారయ్యాడని దీంతో దేవీసింగ్ కు తీవ్ర



గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. దింతో చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం కామారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వైద్యం అందిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని స్కూల్ బస్సు,ద్విచక్ర వాహనానికి పోలీస్ స్టేషన్ కు తరలించారు.



# జిల్లా కేంద్రంలో నాలుగు రోజులుగా సరఫరా కాని మిషన్ భగీరథ నీళ్లు

- ఇబ్బందులు పడుతున్న పట్టణ జనం
- పట్టించుకోని అధికారులు, అధికార ప్రజాప్రతినిధులు
- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపడతాం
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం పద్మ దేవేందర్ రెడ్డి





**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 20 :** మెదక్ పట్టణంలో నాలుగు రోజులుగా మిషన్ భగీరథ మంచినీళ్లు సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లి అడిషనల్ కలెక్టర్ నగేష్ కి వినతిపత్రం అందజేశారు. పైప్ లైన్ మరమ్మత్తు పనులు త్వరి గతిన పూర్తి చేసి మంచి నీటి సరఫరా చేయించాలని అడిషనల్ కలెక్టర్ నగేష్ ని కోరారు. మెదక్ మున్సిపల్ పరిధిలో నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆర్డబ్ల్యూఎస్ మున్సిపల్ అధికారులు అధికార ప్రజా ప్రతి నిధులు పట్టించుకున్న పాపాన పోలేరు, ఇది దురదృష్టకరమైన పరిస్థితి అని అన్నారు. కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో ఏలాంటి ఇబ్బంది లేదని.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సమస్యలు మొదలయ్యాయి అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకంపై ప్రస్తుత సర్కార్‌లో పర్యవేక్షణ కరువైంది. మిషన్ భగీరథకు సంబంధించి గ్రిడ్ లేదా ఇంట్రా నీటి సరఫరా ఆగిపోయినా సంబంధిత అధికారులు స్పందించడం లేదు.గతంలో ఐఏఎస్ అధికారి మిషన్ భగీరథ పథకాన్ని పర్యవేక్షించడంతో సక్రమంగా నీటి సరఫరా జరిగింది. ప్రస్తుతం ఏ అధికారి కూడా సక్రమంగా పర్యవేక్షించక పోవడంతో తాగునీటి కష్టాలు మొదల య్యాయి. పైప్ లైన్ మరమ్మత్తు పనులు నాలుగు రోజులుగా కాకపోవడం అధికారుల సమన్వయ లోపం కనిపిస్తుంది అన్నారు. కనీసం ట్యాంకర్ల ద్వారా కూడా ప్రజలకు నీరు అందించలేక పోతున్నారు. అధికార ప్రజా ప్రతినిధులు కూడా పట్టించుకున్న పాపాన పోలేరు కనీసం సంబంధిత అధికారులతో మాట్లాడి రిపేర్ అయిందా లేదా తెలుసుకోలేక పోతున్నారు. నాలుగు రోజుల నుండి మెదక్ పట్టణంలో తాగునీరు రాకపోవడం దురదృష్టకరం. రేపటిలోగా రిపేర్లు చేసి ప్రజలకు నీరు అందించాలి. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ల. ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్ లు విశ్వం, జయరాజ్, ఆర్కే శ్రీనివాస్, కిషోర్, మాయ.మల్లేశం, పట్టణ పార్టీ కొకన్వీనర్లు లింగారెడ్డి, జుబేర్ అహ్మద్, నాయకులు ప్రభు రెడ్డి, కాసాపురం మధు, జగదీష్, రవి, అమీర్, వేణు, రంజిత్,తరుణ్, తదితరులు ఉన్నారు.


# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పేదల సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండలంలోని రుస్తుంపేట్, ఆత్మపూర్, అహ్మద్ నగర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ అప్పట్లో గరీబి హటావో అనే పేరుతో ఇండ్ల స్థలాలు పంచి, ఇల్లు కట్టించారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల హామీలన్నింటిని దశలవారీగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త,నర్సాపూర్ మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, లలిత నర్సింగ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, రుస్తుంపేట్ మాజీ ఎంపిటిసి అశోక్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తరుణ్, నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, మహిళా నాయకురాలు వినోద, మేఘమాల, రాజు, రాజేందర్, మాజీ సర్పంచ్లు నాయకులు తదితరులు పాల్గొనారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధ్యం

- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య
- విత్తన, వ్యాపార లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి
- విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- పంటల సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి



**సంగారెడ్డి , జూన్ 20 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:-**నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు సాధ్యమని ప్రావీణ్య జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటన లో సూచించారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున జిల్లాలోని రైతులు తమకు కావలసిన ఎరువులు విత్తనాలను విత్తన వ్యాపార లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు సర్టిఫైడ్, ట్రూత్ ఫుల్ లేబుల్ ఉన్న విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల ప్యాకింగ్ పై , ప్యాకింగ్ తేది, గడువు మూసే తేదీ ,పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. పత్తి విత్తనాల గరిష్ట ధర జిల్లాలో రూ . 901 గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అంతకంటే ఎక్కువ డబ్బులు చెల్లించొద్దని అన్నారు. పెసర ,మినుము, కంది, సోయాబీన్, వరి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ప్యాకెట్ పై ముద్దరించిన గరిష్ట ధరకు మించి చెల్లించరాదన్నారు. బట్ట సంచులతో గాని ,విడిగా విత్తనాలను గాని గ్రామాలలో పర్యటించే దళారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేయొద్దన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు విత్తనాలు విక్రయిస్తామంటే సంబంధిత మండల వ్యవసాయ అధికారులకు సంప్రదించాలన్నారు. లైసెన్సు ఉన్న డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రసీదులను తీసుకొని జాగ్రత్తపరచాలన్నారు. విత్తన రసీదులను విత్తన సంచులను సంచులపై ఉన్న ట్రూత్ ఫుల్ లేబుల్ సర్టిఫైడ్ లేబుల్ లను పంట ముగిసే వరకు రైతులు జాగ్రత్తపరచాలని సూచించారు. విత్తనాలు ఎరుగుల కొనుగోలులో రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత మండలాల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని, వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ ,వ్యవసాయ అధికారులు సూచించిన మోతాదులో ఎరువులు వాడి అధిక దిగుబడులు సాధించాలని ఈ సందర్భంగా రైతులకు కలెక్టర్ స్పష్టం చేశారు.

# మల్లన్నను దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు




**కొమురవెల్లి,జూన్ 20, (ప్రజాజ్యోతి)** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జున స్వామిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ కుటుంబ సమేతంగా మల్లికార్జున స్వామి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్, ఆలయ సూపరింటెండెంట్ రాములు, గజ్జె వెంకటేష్,ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ లావణ్యకు పీహెచ్‌డీ

- ఐవోటీతో స్మార్ట్ సిటీలకు నూతన మార్గం



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి (జూన్ 20)** గీతం డీమ్డ్ యూనివర్సిటీ హైదరాబాదు క్యాంపస్ భౌతిక శాస్త్ర (ఎలక్ట్రానిక్స్) విభాగానికి చెందిన పరిశోధకురాలు పిల్లలమర్రి లావణ్య పీహెచ్.డీ. పట్టా పొందారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐ. ఓ.టి) ఆధారిత అప్లికేషన్లలో సెన్సార్ నెట్‌వర్క్‌లు,(ఎల్. ఓ.ఆర్.ఏ) టెక్నాలజీ, క్లౌడ్ ఇంటిగ్రేషన్, మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతికతల సమగ్ర వినియోగంపై ఆమె చేసిన పరిశోధన డాక్టరేట్‌కు అర్హత సాధించింది. 4.5 కిలోమీటర్ల పరిధిలో రియల్ టైమ్ ఆరోగ్యం, గాలి నాణ్యత పర్యవేక్షణకు వీలుగా ఉండే విధంగా ఆమె రూపొందించిన విధానం, స్మార్ట్ సిటీల అభివృద్ధికి కీలకంగా మారుతుందన్నారు పరిశోధనకు మార్గదర్శకుడైన గీతం అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఐ.వి.సుబ్బారెడ్డి. నైవ్ బేయ్స్, ఎఎన్ఎన్, ఎల్ఎస్‌టిఎమ్ వంటి మెషిన్ లెర్నింగ్ మోడళ్లతో డేటా విశ్లేషణ చేసి వృద్ధుల ఆరోగ్య సమస్యలు, కాలుష్య భరిత వాతావరణం ప్రభావాలపై ముందస్తు అంచనాలు చేసేందుకు ఉపయోగపడేలా ఆమె పరిశోధన రూపుదిద్దుకుందన్నారు. బ్లాక్‌చెయిన్ ఆధారంగా సురక్షిత డేటా పరిరక్షణకు మార్గం చూపిందని వెల్లడించారు. ఈ సందర్భంగా గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ డా.ఎం.రెజా, భౌతికశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం తదితరులు డాక్టర్ లావణ్యను అభినందించారు.

# శ్రీ మాత ముత్యాలమ్మ ఆశీస్సులతో పంటలు సమృద్ధిగా పండాలి

- బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి





**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 20:** మెదక్ పట్టణంలోని 26వ వార్డు అజంపూరలో శ్రీమాత ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు ముత్యాలమ్మ వారిని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముత్యాలమ్మ ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ , తాజా మాజీ కౌన్సిలర్ లు గడ్డమీద. యశోద కృష్ణ గౌడ్, మామిళ్ల. ఆంజనేయులు,కొట్టాల. విశ్వం, ఆర్కే శ్రీనివాస్, భీమరి. కిషోర్, వంజరి. జయరాజ్, పట్టణ పార్టీ కోకన్వీనర్లు గడ్డమీద కృష్ణ గౌడ్, లింగారెడ్డి, జుబేర్ అహ్మద్, నాయకులు ప్రభు రెడ్డి, కసాపురం. మధు, వేణు, రంజిత్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ద్వారా

# గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య: కలెక్టర్

- 78 మంది దరఖాస్తుల స్వీకరణ - లక్కీ డ్రా ద్వారా 49 మంది ఎంపిక
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 20 :** బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ద్వారా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అవకాశాలు మెండుగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో గతంలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా 2025-26 సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద గిరిజన విద్యార్థులకు 03,05,08, తరగతులు యందు ప్రవేశాల కొరకు కలెక్టరేట్ కార్యాల యంలో అదనపు కలెక్టర్ నగేష్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థుల సమక్షంలో లక్కీ డ్రా ద్వారా సీట్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాల ప్రవేశాల కొరకు లక్కీ డ్రా ద్వారా విద్యార్థినీ విద్యార్థుల ఎంపిక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ చిన్నారులతో లాటరీ తీయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రైవేటు పాఠశాలల్లో నాణ్యమైన విద్య భవిష్యత్తులో ఉన్నత విద్యకు పునాదులు వేస్తుందని ఎంపికైన విద్యార్థులకు గొప్ప వరంగాపేర్కొన్నారు. మూడో తరగతి యందు 27 మంది దరఖాస్తు చేసుకోగా 25 మంది ఎంపికయ్యారని, ఐదవ తరగతి యందు 38 మంది దరఖాస్తు చేసుకోగా 12 మంది ఎంపికయ్యారని , ఎనిమిదో తరగతి యందు 13 మంది దరఖాస్తు చేసుకోగా 12 మంది విద్యార్థినీ విద్యార్థులను లక్కీ డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేయడ జరిగిందన్నారు .ఈ సందర్భంగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఎంపిక కాని విద్యార్థులు నిరాశ చెంద కుండా కార్పొరేట్ సాయి దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో కూడిన విద్యా బోధన జరుగుతుందని, కాబట్టి అందులో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలకు భూమి పూజ

- కల్హే ర్ ఎంపీడీవో రమేష్ బాబు



**కల్హే ర్. 20.జూన్.ట ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ కాంగ్రెస్ పార్టీ. అధ్యక్షుడు బూర్గుల పోచయ్య తో కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణఖేడ్ శాసన సభ సభ్యులు పి. సంజీవరెడ్డి గారి ఆదేశాలతో మండ లకేంద్రమైన కల్హేర్ గ్రామంలో శుక్రవారం నాడు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు బూర్గుల పోచయ్య మాట్లాడుతూ గత బిఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్పటికి బీద,బడుగు, బలహీన వర్గాలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీద వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న దని అందులో భాగంగానే ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ చెపట్టిందని, అదేవిధంగా నిరు పేదలైన కుటుంబాలకు ఇళ్లు నిర్మాణంలో భాగంగా నేడు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మండల కోప్షన్ మెంబర్ ఎండి సర్దార్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, జి. దేవదాస్, మాజీ పి,ఎ, సి, ఎస్ ఛైర్మెన్ యం. వీర్ శెట్టి, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు పి. వెంకట్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సయ్యద్ ఫయ్యూం, గ్రామ కార్య దర్శి కృష్ణ చారి, పిట్ల. శంకర్, వడ్ల అనిల్,గ్రామ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరుడి. రాఘవేందర్, అరిగే. నాగరాజ్, జి.రఘువీర్, పి.మహేశ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కేశి గొండ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా సాకి చెరువు అభివృద్ధి


ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి(జూన్20)** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువును ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం చెరువులో గుర్రపుడెక్క తొలగింపు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 7 కోట్ల రూపాయలతో చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పటాన్ చెరు పట్టణ ప్రజల కోసం చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి, మత్స్యకార సహకార సంఘం ప్రతినిధులు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

- వెల్దుర్తి, కుకునూరు ప్రధానోపాధ్యాయులు
- సాంబయ్య, సీతారాం



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 20** ప్రభుత్వ బడుల బలోపేతానికి సర్కార్ తీసుకున్న చర్యలు బడిబాట కార్యక్రమం సత్ఫలితాలు ఇచ్చిందని వెల్దుర్తి ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, కుకునూర్ ప్రధానోపాధ్యాయులు సీతారాం అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వెల్దుర్తి మరియు కుకునూరు ఉన్నత పాఠశాలలో స్కూలు ప్రారంభమైన వారం రోజుల్లోనే వెల్దుర్తి ఉన్నత పాఠశాలకు ప్రైవేట్ స్కూల్ నుంచి 20 కొత్త అడ్మిషన్లు వచ్చినట్టు, అలాగే కుకునూరు ఉన్నత పాఠశాలకు 7 అడ్మిషన్ వచ్చాయన్నారు. పాఠశాలలు మళ్లీ పూర్వ వైభవం వైపు దూసుకెళ్తోందని, నాణ్యమైన విద్య అందిస్తున్నందునే తమ పాఠశాలలో పిల్లల్ని చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారని వారు అన్నారు. అంకితభావం కలిగిన ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజల సహకారంతో పాఠశాలలు దూసుకెళ్తోందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# వెల్మకన్న పాఠశాలలో నూతన శౌచాలయాలు

- శుద్ధినీటి యంత్రం ప్రారంభోత్సవం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 20** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లో శుక్రవారం టీచ్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియ,పెగాసిస్టం సంస్థల ఉమ్మడి భాగస్వామ్యంతో పాఠశాల లో బాల బాలికలకు నూతన శౌచాలయాలు,నీటి శుద్ధి యంత్రం ఏర్పాటు చేయడం జరిగింది పాఠశాలలో తీవ్ర మౌలిక వసతుల లేమితో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఈ క్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయుల చొరవతో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ శౌచాలయాల నిర్మాణానికి ముందుకు వచ్చి నిర్మించడం జరిగింది. నేడు సంస్థ ప్రతినిధులు ధరణి సుయోధన్,షేక్ అయుమ్,జిల్లా విద్యాశాఖాధికారి రాధకిషన్,మండల విద్యాధికారి బాలరాజు. ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా దృక్పదమున్న వారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ముందుకు వచ్చి సహాయం చేస్తే ఎంతోమంది విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు దాతలు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు అలాగే మండల కేంద్రమైన కౌడిపల్లి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్బిఐ వారు సిఎస్ఆర్ నిధులతో రెండు టాయిలెట్లను నిర్మాణం చేపట్టడం జరిగింది ఈ టాయిలేట్లను గురువారం డీఈవో రాధా కిషన్ ,ఎంఈఓ బాలరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి సాజిద్ అలీ ఓంప్రకాష్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ ప్రయాణికుల దినోత్సవం

# ఘనంగా నిర్వహించిన డిపో మేనేజర్ మల్లేశం



**కల్హే ర్ .20. జూన్. ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ బస్సు డిపోలో ప్రయాణికుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ప్రతి రోజు తిరిగే ప్రయాణికులకు. ఆఫీస్ సూపర్డెంట్ లక్ష్మి. నవ్య . ఘనంగా సన్మానించి గులాబీ పూలు అందజేశారు ఈ సందర్భంగా ప్రయాణికుల ఉద్దేశించి డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని ప్రైవేట్ వానలు ప్రయాణించకూడదని ప్రమాదాలను కొని తెచ్చుకోకూడదని మల్లేశం తెలిపారు ఇందులో అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు కంట్రోలర్ రాములు మార్కెటింగ్ ఇంచార్జ్ పాండు. బస్సు పాస్ కౌంటర్ ఇన్చార్జి శివ శంకర్ కంప్యూటర్ ఆపరేటర్ డేవిడ్ కారుగో నారాయణ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సెమ్స్ ఒలంపియాడ్ పరీక్షలో శిశుమందిర్ విద్యార్థుల ప్రభంజనం



**పరిగి, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్ పరిగి పాఠశాల విద్యార్థులు సెమ్స్ ఒలంపియాడ్ పరీక్షలో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన ఆర్. రుత్విక్ స్టేట్ 3వ ర్యాంకు సాధించడంతో పాటు జి. పావని జోనల్ ర్యాంకు 5వ, ర్యాంకు, యు. సాయి రక్షిత జోనల్ ర్యాంకు 14వ, కె. సహస్ర జోనల్ ర్యాంకు 14వ, సీహెచ్, ఖ్యాతి శ్రీ 17వ ర్యాంకు సాధించారని ప్రధానాచార్యులు మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు రాచూరి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను అభినందించి స్టేట్ ర్యాంకు సాధించిన ఆర్. రుత్విక్ కు 1000 రూపాయాల నగదును బహుమతిగా అందజేశారు. ఇలాంటి ర్యాంకులు మరిన్ని సాధించాలని విద్యార్థులను ఆచార్యులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆచార్య మాతాజీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు సెల్ ఫోన్లల రికవరీ






**యాలాల్ జూన్ 20 ప్రజాజ్యోతి :** సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సీఈఐఆర్ ఎఫ్ ద్వారా తిరిగి పొందవచ్చని ఎస్ హెచ్ ఓ గిరి అన్నారు. శుక్రవారం యాలాల మండల పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ చోట్ల పోగొట్టుకున్న, చోరీకి గురైన మూడు మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని బాధితు లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ గిరి మాట్లాడుతూ... పోయిన సెల్ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. మొబైల్ పోయినా లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు వెళ్లి దరఖాస్తు ఇవ్వాలని, సిమ్ కార్డ్ బ్లాక్ చేసి అదే నెంబర్ గల కొత్త సిమ్ కార్డ్ తీసుకోవాలని అన్నారు. తద్వారా పోయిన మొబైల్ ఫోన్ల ఐఎంఈఐ వివరాలు సి ఐ ఐ ఆర్ వెబ్సైట్లో బ్లాక్ చేయడం వలన పోగొట్టుకున్న మొబైల్ సులభంగా దొరికే అవకాశం ఉందన్నారు. సెల్ ఫోన్లను రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సభ్యులను ఈ సందర్భంగా అభినందిస్తున్నామన్నారు. ఫోన్ కు సంబంధించిన వివరాలు చూపించి తమ తమ ఫోన్ లను బాధితులు తీసుకోవాలని అన్నారు.


## యోగా కార్యక్రమములో టీషర్ట్స్ రవి కుమార్ యాదవ్ చేతులమీదుగా అందజేత



**శేరిలింగంపల్లి, జూన్ 20 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం మియాపూర్ డివిజన్ నగర్ పార్క్ లో నిర్వహించనున్న యోగ కార్యక్రమానికి భారతీయ పార్టీ సీనియర్ నాయకులు పట్టాభిరామ్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు,పురుషులకు టీ షర్ట్స్ అందించే కార్యక్రమం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభింప చేయడం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ జీవితం ఆరోగ్యంగా, నిత్యం ఉషారుగా, అనారోగ్య రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం ఒక గంట సేపు యోగాసనాలు వేసి ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నించాలని సూచిస్తూ రేపు జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచిస్తూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్, లక్ష్మణ్ ముదిరాజ్, మహేష్ యాదవ్,గణేష్ ముదిరాజ్,ఆంజనేయులు సాగర్, శ్రీనివాస్, కృష్ణ, పాపయ్య, అరవింద్ రాము,రాజేందర్, మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పక్షపాతం చూపకుండా ప్రతి రైతు ఖాతాలో రైతు భరోసా డబ్బులు వేయాలి

– బిఆర్ఎస్ పార్టీ నాయకులు దిద్యాల శ్రీనివాస్



**రాజేంద్రనగర్, జూన్ 20 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం పక్షపాతం చూపకుండా ప్రతి రైతు ఖాతాలో రైతు భరోసా డబ్బులు వేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు దిద్యాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా డబ్బుల విషయంలో పక్షపాతం లేకుండా చూడాలని కోరుతూ శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దిద్యాల శ్రీనివాస్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ఎ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా నిత్యం ప్రజలను మోసం చేస్తూనే ఉందన్నారు. తాజాగా రైతులకు పెట్టుబడి సహాయం కింద విడుదల చేసే రైతు భరోసా డబ్బులు చెల్లించడం కూడా కాలయాపన చేస్తూ కొంతమంది రైతులకు వేసి మరి కొంత మందికి మొండి చేయి చూపుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పథకం తెచ్చిన హడావిడికే తప్ప ఆచరణలో లేదన్నారు. ఇప్పటికైనా శంషాబాద్ మండలం, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రైతుకు వెంటనే రైతు భరోసా పథకం కింద విడుదల చేసే డబ్బులను రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. ఇప్పటివరకు కూడా ఎంతో మంది రైతులకు రుణమాఫీ కాలేదని రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు గ్రామాలలోకి వెళితే ఎంత రుణమాఫీ చేశారో మీకు తెలుస్తుంది అన్నారు. పూర్తిస్థాయిలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని రైతుబరస్ల డబ్బులు వెంటనే విడుదల చేయాలన్నారు లేకుంటే రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ బుర్కుంట సతీష్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మోహన్ రావు, కార్యదర్శి గౌస్ పాషా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తారానగర్‌లో ఆకాష్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను ప్రారంభించిన పిఎసి చైర్మన్ గాంధీ

కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి






**శేరిలింగంపల్లి, జూన్ 20 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ డివిజన్ పరిధిలోని తార నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆకాష్ ఎడ్యుకేషన్ సెంటర్ సీఎం ఎస్ కాలేజ్ నూతన బ్రాంచ్‌ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తార నగర్ లో ఆకాష్ ఎడ్యుకేషన్ సెంటర్, సీఎంఎస్ కాలేజ్ నూతన బ్రాంచ్ ను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ,ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఆకాష్ సీఎంఎస్ విద్య సంస్థలు అగ్రగామిగా ఉన్నాయి. అని విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి దోహదపడుతుంది అని,మెడికల్ (నీట్) ,ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షాల కోసం పోటీ పడే విద్యార్థులకు ఇక్కడి విద్య బోధన ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు.విద్యార్థులు జీవితంలో గొప్ప గొప్ప లక్ష్యాలు పెట్టుకొని వాటిని సాధించే క్రమంలో సడలని పట్టుదల,మంచి క్రమ శిక్షణ,కఠోర శ్రమ తో పట్టుదల తో అనుకున్న లక్ష్యం చేరుకునేవరకు విశ్రమించకూడదు అని,మంచి చదువులు చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, తల్లిదండ్రులకు, సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి, జీవితంలో గొప్పగా ఎదగాలని కలలను సాకారం చేసుకోవాలని పిఏసి చైర్మన్ విద్యార్థులకు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఆకాష్ దక్షిణ ఆపరేషన్ హెడ్ నిశాంత్ శ్రీ వత్సవ, చీఫ్ ఆకాడమిక్ బిజినెస్ హెడ్ అమిత్ కుమార్ ఉరిటీ, సీఎంఎస్ కాలేజ్ చైర్మన్ చంద్రశేఖర్, నాయకులు మారబోయిన రాజు యాదవ్, నాగరాజు, మల్లేష్ యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, శశాంక్, పవన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా యోగ దినోత్సవం



యోగ కార్యక్రమంలో పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ యోగ డే ఎల్బీనగర్ స్టేడియంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో యోగా గురువులు,పెద్ద ఎత్తున తరలి వెళ్లిన యోగా శిక్షకులు గుల్ మోర్ పార్క్ పతాంజలి ఉచిత యోగా గురువులు నూనె సురేందర్ గురూజీ గారెల వెంకటేష్ గురూజీ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భం పురస్కరించుకొనిబేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ... ప్రతిరోజు ప్రతి ఒక్కరూ తప్పనిసరి యోగ తమ ఇంటిలో అయిన చేయాలి అని చెప్పారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. ఆరోగ్యం ఉంటే మనం సుఖంగా బ్రతుకుతాం. అందుకని ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు.ప్రతిరోజు 24 గంటల లో ఒక గంట మన ఆరోగ్యం కోసం యోగాకు కేటాయించాలి అని ఆయన తెలిపారు.యువత ఫోన్లు,మిగతా వ్యసనాలకు బానిసలు కాకుండ వ్యాయామము నడక యోగ వైపున దృష్టి మళించాలని అని పేర్కొన్నారు.మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి అని అన్నారు.జూన్ 21న ఉదయం 6 గంటల నుండి 7 గంటల 30 నిమిషాల వరకు ఇంటర్నేషనల్ యోగ డే గుల్మోర్ పార్క్ లో జరుగుతుంది కాబట్టి చుట్టుపక్కల ఉన్న ప్రాంత ప్రజలు నేతాజీ నగర్ గుల్మోర్ పార్క్ ప్రజలు ఆదర్శనగర్ ప్రజలు బాపూనగర్ ప్రజలు శేరిలింగంపల్లిలో ఉన్న వివిధ ప్రాంతాల ప్రజలందరూ , తప్పనిసరి పతాంజలి ఉచిత యోగ ఇంటర్నేషనల్ డే కార్యక్రమంలో పాల్గొని యోగా గురువులు చెప్పే ప్రతి విషయాన్ని విని మనము ఆచరించాలని మన ఆరోగ్యాలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు భేరి రామచందర్ యాదవ్ ఈ కార్యక్రమంలో యోగా గురువులు నూనె సురేందర్ గురూజీ గారెల వెంకటేష్ గురూజీ బిల్డర్ వెంకటేశ్వర్లు, సినిమా ప్రొడ్యూసర్ రాజేంద్రప్రసాద్, సాయినాథ్, నాగరాజు, బాలకృష్ణ రెడ్డి, కిమ్ చంద్ హరి ఓం, తివారి జి,గాయత్రి, విజయ, ఉదయ్ కుమారి, రమాదేవి, రాధ, పద్మ, రాధా రాణి రెడ్డి,మమత, అమృత, సాయి ప్రియ, గోపి, యువత ప్రసాద్, గణేష్,యోగా శిక్షకులుతదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

– రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు – తాగునీటి కొరత లేకుండా, మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల – రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

– శంషాబాద్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మొక్కలు నాటిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు





**రాజేంద్రనగర్, జూన్ 20 (ప్రజా జ్యోతి) :** ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి, మున్సిపాలిటీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి మొక్కలు నాటిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి. అనంతరం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడలో నిర్మాణంలో ఉన్న హెచ్ఎండిఏ ఎకో పార్కును సందర్శించి అక్కడి పక్షుల పార్కులోని వివిధ దేశాల పక్షులు, గార్డెనింగ్ ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయని నిర్వాహకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ చుట్టు పక్కల వేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీల అభివృద్ధిని పరిశీలించుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గాను ఈ పర్యటన ఉద్దేశమని అన్నారు. ఇటీవల కొన్ని గ్రామాలు ఓఆర్ఆర్ అవతలి వైపు, ఓఆర్ఆర్ పక్కన గల గ్రామాలు, జిహెచ్ఎంసిలో విలీనమైనందున ఆయా గ్రామాల మౌలిక సదుపాయాలు ఏమేరకు అభివృద్ధి చెందుతున్నాయో తెలుసుకోవటానికి ఈ మున్సిపాలిటీని సందర్శిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాలనీలలో పైప్ లైన్లను వేయాలని అందుకు సంబంధించిన ఎస్టిమేట్లను వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.జిల్లాలో ఎక్కడ తాగునీటి కొరత లేకుండా కావలసిన నిధులను గ్రామపంచాయతీ లకు, మునిసిపాలిటీలకు విడుదల చేస్తున్నట్లు వివరించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ ఇల్లంబర్తి మాట్లాడుతూ పన్ను వసూళ్లలో ఈ సంవత్సరము 23 శాతంఅతి తక్కువగా చేయడంపై లక్ష్యాలను అధిగమించాలని, కొత్త ఇండ్ల అసెస్మెంట్ లను చేయించి మున్సిపాలిటీల ఆదాయం పెంచాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధం నిర్వహణ ఏ విధంగా ఉందని, ప్రజల నుండి సమస్యలు రాకుండా చూడాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వాటి పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ పరిధిలో విద్యుత్ దీపాలు వార్డుల్లో నాలాల శుభ్రత తదితర అంశాల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పని చేయాలని అధికారులకు ముఖ్య కార్యదర్శి సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఎ సెక్రటరీ సర్ఫరాజ్ అహ్మద్, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ఆర్డిఓ వెంకట్ రెడ్డి, పీడి హౌసింగ్ నాయక్, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఆందోళన, ధర్నా

- ఇంటర్వ్యూ ఉందని ప్రకటించి, తీరా వాయిదా వేశామని చెప్పడంతో ఆగ్రయించిన నిరుద్యోగులు
- పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో రంగంలోకి దిగిన పోలీసులు
- పోలీసులకు ఇంటర్వ్యూకి వచ్చిన యువకుల మధ్య వాగ్వివాదం
- కాలయాపన చేయకుండా తక్షణమే ఇంటర్వ్యూ జరపాలి– నిరుద్యోగులు







**రాజేంద్రనగర్, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** యూనివర్సిటీ అధికారులు కాలయాపన చేయకుండా తక్షణమే ఇంటర్వ్యూ జరపాలని ఇంటర్వ్యూకు వచ్చిన నిరుద్యోగులు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న 20 అసిస్టెంట్ వార్డ్ పోస్టులకు యూనివర్సిటీ అధికారులు వెబ్సైట్లో 20వ తేదీ ఇంటర్వ్యూలు ఉంటాయని డేట్‌లను ప్రకటించారు. దీంతో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి దాదాపు రెండు వందల పైగా యువతి యువకులు నిరుద్యోగులు పెద్ద ఎత్తున రాజేంద్రనగర్ లోని వ్యవసాయ యూనివర్సిటీ పరిపాలన భవనానికి చేరుకున్నారు యూనివర్సిటీ అధికారులు మాత్రం ఇంటర్వ్యూ వాయిదా వేశామని చెప్పడంతో ఒక్కసారిగా ఆగ్రహించిన నిరుద్యోగులు పరిపాలన భవనం ముందు ఆందోళన చేస్తూ ధర్నాకు దిగారు దీంతో పరిస్థితి ఉధృతంగా మారడంతో రాజేంద్రనగర్ పోలీసులకు యూనివర్సిటీ అధికారులు సమాచారం ఇవ్వడంతో వెంటనే రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ పోలీస్ బృందంతో అక్కడ చేరుకొని నిరుద్యోగులను సముదాయించే ప్రయత్నం చేయడంతో మాకు వెంటనే ఇంటర్వ్యూలు జరపాలని పెద్ద ఎత్తున అందరూ ఆందోళన దిగారు. ఇంటర్వ్యూలు ఉన్నాయని యూనివర్సిటీ అధికారులే డేటు ప్రకటించి ఇప్పుడు తీరా కష్టపడి ఇక్కడికి చేరుకుంటే ఇంటర్వ్యూ వాయిదా వేశామని చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు. నిరుద్యోగుల జీవితాలతో యూనివర్సిటీ అధికారులు చెలగాటమాడుతున్నారని ఖాళీగా ఉన్న పోస్టులను లోపాయికారా ఒప్పందాలతో ఎవరికో ఇచ్చుకున్నట్లు అనుమానాలు వస్తున్నాయన్నారు. ఇప్పటికైనా యూనివర్సిటీ అధికారులు నిష్పక్షపాతంగా ఇంటర్వ్యూలు జరిపి అరులైన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ అధికారులు మాట్లాడుతూ యూనివర్సిటీలో 20 అసిస్టెంట్ వార్డ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని 9వ తేదీన వెబ్సైట్లో పెట్టడం జరిగిందని, దీనికి సంబంధించి 20వ తేదీన ఇంటర్వ్యూ ఉందని నమోదు చేయడం జరిగిందన్నారు. కానీ 17వ తేదీనే తిరిగి ఇంటర్వ్యూ ని వాయిదా వేస్తున్నట్లు కూడా వెబ్సైట్లో పోస్ట్ చేశామన్నారు. దీనికి సంబంధించిన ఇంటర్వ్యూ మళ్లీ ఎప్పుడు పెడతామనేది ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు మరో తేదీ ప్రకటిస్తామన్నారు.

## మున్సిపల్ సిబ్బంది బాగుంటే పారిశుధ్యం

- మణికొండ మున్సిపల్ కమీషనర్ ప్రదీప్ కుమార్
- మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు, మున్సిపల్ సిబ్బందికి మణికొండలో ఉచిత ఆరోగ్య శిబిరం
- ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ




**రాజేంద్రనగర్, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** మున్సిపల్ సిబ్బంది బాగుంటే పారిశుధ్యం నెంబర్‌వన్ గా ఉంటుందని మణికొండ మున్సిపల్ కమీషనర్ ప్రదీప్ కుమార్ అన్నారు. వందరోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు,వాటర్మెన్స్, మున్సిపల్ సిబ్బందికి ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటుచేసి రక్త పరీక్షలు, బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలు, గుండె పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది ప్రతిరోజూ తెల్లవారుజాము నుంచి మున్సిపాలిటీలో దుమ్ము ధూళి డ్రైనేజీ శుభ్రత లాంటి పనులు చేస్తూ పారిశుధ్యం పై నిరంతరం పనిచేస్తూ ఉంటారన్నారు వారి ఆరోగ్యం బాగుంటేనే మున్సిపాలిటీ కూడా అందంగా ఉంటుందన్నారు. అలాంటప్పుడు వారి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం మున్సిపల్ అధికారుల పైన కూడా ఉందన్నారు. దానిలో భాగంగానే వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ సానిటరీ సిబ్బంది, మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయము దశమ వార్షికోత్సవము



జగిత్యాల టౌన్, జూన్ 20,(ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని స్థానిక కరీంనగర్ రోడ్డులో కొలువై ఉన్న భక్తుల పాలిటి కొంగుబంగారమై నిలుస్తునటు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయం దశమ వార్షికోత్సవము సందర్భముగా స్వామి వారి కళ్యాణమహోత్సవ జరిగినది 2025 జూన్ 20 శుక్రవారం రోజున ఉ 07:45 గం లకు గణపతి ఆధర్వ శీర్ష హవణము, సుబ్రహ్మణ్య స్వామి మూల మంత్ర సహిత రుద్రచండి హవనము ఆలయ ప్రాగణంలో ప్రారంభము చేసి సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయ దశమ వార్షికోత్సవము జేష్ఠ మాస కృష్ణ పక్ష దశమిని పురస్కరించుకొని.2025 జూన్ 20 శుక్రవారం రోజున శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణ మహోత్సవమును ,హోమము ను బ్రాహ్మణోత్తములు నిర్ణయించిన సరియగు సమయము ఉ 10:45 ని లకు జరిపినరు ఈ కళ్యాణనికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు కళ్యాణ అనంతరము విచ్చేసినటువంటి భక్తులకు స్వామి వారి ప్రసాదంగా అక్షింతలు ఇచ్చారు.

## బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలి

కోనరావుపేట, జూన్ 20(ప్రజాజ్యోతి): మండలం లోని సుద్దాల గ్రామంలో బడి బాటలో బాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కచ్చకాయల అశ్విత్ ను ఎనిమిదవ తరగతి ఆంగ్ల మాధ్యములో చేర్పించిన పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య బోధన లభిస్తుందని అనుభవము అంకిత భావము కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తారని తెలిపారు అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివినట్లయితే ప్రభుత్వ పరంగా అందిస్తున్న ఉచిత సౌకర్యాలు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యురాలు మంజుల దేవి. కచ్చకాయల మహేష్ భాస్కర్ వంగల భూమేష్ గౌడ్ ఎర్రవెల్లి మహేందర్ మాజీ విద్యాకమిటీ చైర్మన్ ఎర్రవెల్లి విజయ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం

### అనుభవం కలిగిన అధ్యాపకులచ్చే విద్యా బోధన ప్రిన్సిపాల్ కే.రాజి రెడ్డి

వీణవంక, జూన్ 20(ప్రజాజ్యోతి): వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 2025 ౨26. గాను ఎంపీసీ,బైపీసీ, సిఇసి. గ్రూపులలో ప్రవేశాలు ప్రారంభమైనవి.అని ప్రిన్సిపాల్ కే. రాజి రెడ్డి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత విద్య ఉచిత




పాఠ్యపుస్తకాలు ఉచిత ప్రవేశం.కలదని ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.పదవ తరగతి పాసైన విద్యార్థులను ఇంటింటికి వెళ్లి కలిసి కళాశాలలో చేరే విధంగా ప్రచారం చేస్తున్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ గ్రూపు పాసైన విద్యార్థిని విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఉచితంగా పొందడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు.కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు ఎన్. రామ్మోహన్,అధ్యాపకులు సిహెచ్ భాస్కర్,బి.రవీందర్, ఓ.కత్తెర శాల.పీ.కల్పన ఏం.శైలజ,కే.శోభన్ బాబు, ఏ.జైపాల్ రెడ్డి,పి సుమలత, కే.కరుణ,స్వప్న బోధనేతర సిబ్బంది ఎండి జమీల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని సౌకర్యాలతో ఖని మార్కెట్ ను ఆధునీకరిస్తాం

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని , జూన్ 20 (ప్రజా జ్యోతి): గోదావరిఖని శివాజీ నగర్ డైలీ మార్కెట్‌ను అన్ని సౌకర్యాలతో ఆధునికరిస్తామని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు.టి యు ఎఫ్ ఐ డి సి ద్వారా రూ.కోటి 20 లక్షల వ్యయంతో రోడ్లు,డ్రైనేజ్ వ్యవస్థ,షెడ్స్ నిర్మాణ పనులు శు



క్రవారంప్రారంభామయ్యాయి.ఎమ్మెల్యే హాజరై అభివృద్ధి పనుల ప్రారంభించారు.మార్కెట్‌ను తాత్కాలికంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్ కు తరలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్ వ్యాపారులకు అన్ని రకాలుగా సౌకర్యం కల్పించే లక్ష్యంగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు కొంతకాలం సమయమనం పాటించాలని కోరారు.ఎమ్మెల్యే వెంట ఆయన సతీమణి మనాలి ఠాకూర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యాపారస్తులు ఉన్నారు.

## కూతురుతో మహిళ అదృశ్యం

కరీంనగర్ క్రైం,జూన్ 20,ప్రజాజ్యోతి: కూతురుతో మహిళ అదృశ్యమైన ఘటన బుధవారం కరీంనగర్ 3 టౌన్ పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది.సిఐ జాన్ రెడ్డి కథనం మేరకు కరీంనగర్ కు చెందిన కమరపు సమత (35), ఈనెల 18న సాయంత్రం ఆమె కూతురు అనన్య (3),తీసుకొని ఇంటి నుంచి



వెళ్ళిపోయి మళ్ళీ తిరిగి రాలేదు,దాంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీసినా ఫలితం లేకపోయింది.సమత వెళ్ళే సమయంలో గులాబీ రంగు చీర ధరించి ఉంది, ఎత్తు 5-3",చామనచాయి రంగులో ఉంటుంది, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు,మిస్సింగ్ అయిన మహిళ ఎక్కడైనా కనిపిస్తే కరీంనగర్ 3టౌన్ పోలీస్ స్టేషన్లో కానీ లేదా ఫోన్ నంబర్ 9494980080,9948596365 కు సమాచారం అందించాలన్నారు.

# మేడిపల్లి రూపదేవి యాదిలో కాంగ్రెస్ కార్యకర్తలు

### ప్రథమ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

మల్యాల ,జూన్ 20 ,ప్రజా జ్యోతి : తమ నాయకుడికి వెన్నుదన్నుగా నిలిచి ఉ



స్మానియా విద్యార్థి నాయకుడి పోరాటం నుండి చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచే వరకు తోడుగా నీడగా ఉన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూప దేవి ప్రథమ వర్ధంతి సందర్భంగా మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు పలు సేవ కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. మేడిపల్లి సత్యం సతీమణి రూపదేవి ని యాదికి చేసుకుంటూ ప్రథమ వర్ధంతి సందర్భంగా మల్యాల ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులను బత్తిని శ్రీనివాస్ గౌడ్ పంపిణీ చేశారు. అలాగే రాజారం గ్రామంలో ఉన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్యాల ప్రభుత్వ దవాఖానకు వచ్చిన రోగులకు పండ్ల పంపిణీ దారం ఆది రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఓబులాపురం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 80 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులను పంపిణీ చేశారు. తాటిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని లంబాడి పెల్లి , సర్వపూర్, రామన్నపేట, గొల్లపల్లె, ముత్యంపేట(కొండగట్టు) గ్రామాలలో పలు





సేవా కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, దారం ఆది రెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, వెల్మ లక్ష్మారెడ్డి, మ్యక లక్ష్మణ్,కంచర్ల లక్ష్మణ చారి, తాళ్ల హరినాథ్, శనిగారం తిరుపతి, దూస వెంకన్న, విశ్వనాథ్, దూడం రామాంజనేయులు,సుర సాయిరెడ్డి, మోత్కుల నరసయ్య, కొత్తకొండ శ్రీనివాస్, తీపి రెడ్డి కిషన్ రెడ్డి, కొప్పెర భూమారెడ్డి, గడ్డం శ్రీనివాస్, యాల స్వామి రెడ్డి,ముత్యాల నరసింహారెడ్డి, కట్కూరి తిరుపతి, చంద్రయ్య, రాములు ,మల్లయ్య, బండి రవి, అనిల్ రెడ్డి, రాజు రెడ్డి, చిరుత మారుతి, ఎండి ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతర దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

### -అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు
### -వర్షాలు సకాలంలో సంవృద్దిగా కురిసి రైతుల కుటుంభాలు ఆనందంగా వుండలని ప్రత్యేక పూజలు

జగిత్యాల, జూన్20, ప్రజాజ్యోతి: జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య



ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో 2025 జూన్ 20 శుక్రవారం జ్యేష్ట మాసం, కృష్ణ పక్షం, నవమి పర్వ దినం పురస్కరించుకొని,అమ్మవారికి కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు తదుపరి వర్షాలు సంవృద్దిగా పడి పంటలు పండి రైతుల ముఖంలో ఆనందం చూడాలని అలాగే మనం ఈ రోజు పుష్టిగా తింటున్నాము అంటే రైతులే కారణం వారే రైతులు ఎండ వాన అనకుండా కష్టపడుతూ వారి యొక్క చేతి వేళ్ళు మట్టిలోకి వెళ్లి మన కొరకు కష్టపడి పండిస్తే మనం ఫ్యాన్ కింద కూర్చుని తింటున్నాము అంటే ఆ ఘనత రైతులదే అలాంటి రైతుల కుటుంభాలు చల్లగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు ముఖ్యంగా మనం రైతుల దగ్గర కూరగాయలు కొన్నప్పుడు బ్యారం అడకుండా వస్తువులను తీసుకుంటే వారిని వృద్ధిలోకి తెచ్చినవారం అవుతాము అని అన్నారు తదుపరి మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు సమర్పించబడతాయని మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించగలరని కోరారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వర్లగట్ట రాజన్న,ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల





శ్రీనివాస్, అర్చకుల,చిలుకముక్కు నాగరాజు, చిలక ముక్కు విష్ణు ఆచార్య, మరియు మహిళా సమితి సభ్యులు లత, స్వాతి, గీత, లత, జయశ్రీ, సంధ్య, శ్రీనిజ, 'తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభం

### వృత్తి నైపుణ్యం అభివృద్ధికి గొప్ప వేదిక: ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల,జూన్ 20, (ప్రజాజ్యోతి): విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం



అవసరమని, నేర దర్యాప్తు, ఆధారాల సేకరణ వంటి అంశాల్లో నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా స్థాయి రెండవ పోలీస్ డ్యూటీ మీట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమం డిజిపి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులకు సిబ్బందికి నిర్వహించబడుతోంది.ఈ డ్యూటీ మీట్‌లో కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్‌ప్రింట్స్, బాంబ్ డిస్పోజల్, ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ విభాగాలు, ఫోటో, వీడియో గ్రఫీ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించబడుతున్నాయి. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచినవారు జోనల్ స్థాయిలో ఎంపికయ్యే అవకాశముంటుందని ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పోలీస్ డ్యూటీ మీట్ వలన సాంకేతిక పరిజ్ఞానం పెరిగే అవకాశం ఉంటుంది. కేసుల




దర్యాప్తులో మెళకువలు నేర్చుకునే అవకాశం కలుగుతుంది. ఇది పోలీస్ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు, ఆలోచనలు మార్పిడి చేసుకునేందుకు చక్కటి వేదిక," అని చెప్పారు.అలాగే, జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్‌లో విజేతలకు గొప్ప గుర్తింపు లభిస్తుందని, రాష్ట్రాలు ఇతర ప్రాంతాల నుండి పోలీస్ అధికారుల మధ్య సహకారం, ప్రోత్సాహం పెరిగే అవకాశం ఉందని చెప్పారు. సంక్లిష్టమైన కేసుల పరిష్కారానికి ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అంతిమంగా, ఈ డ్యూటీ మీట్‌లో పాల్గొనే ప్రతి పోలీసు అధికారి తమ ఉత్తమ ప్రతిభను చూపాలని, రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాలన్న ఆకాంక్షను ఎస్పీ వ్యక్తం చేశారు.

# సొంత ఖర్చులతో రహదారి మరమ్మతులు చేసిన మద్దుల ప్రశాంత్ పటేల్

వీణవంక, జూన్ 20(ప్రజాజ్యోతి): ఆరుగాలం కష్టపడి శ్రమించే రైతన్నలు ప్రతినిత్యం పంట పొలాలకు వెళ్లేందుకు బురదమయమైన మార్గము గుండా వెళుతుండడంతో వారికి



సహాయం చేయాలనే ఉద్దేశంతో యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ ముందడుగు వేశాడు.వీణవంక మండలంలోని గ్రామం నుండి మామిడి తోటకు లస్మక్కపల్లి నుండి కాపులపల్లె వెళ్లే రహదారి తో పాటు ఆ మార్గంలో ఉన్న పొలాలకు ప్రతినిత్యం రైతులు వెళుతూ ఉంటారు.ఈ వర్షాకాలంలో ఆ రహదారి బురద మయంగా మారి ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయని ముందు చూపుతో ప్రశాంత్ తన సొంత ఖర్చులతో దాదాపు 150 ట్రిప్పుల మొరం పోయించి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తన వంతు సహాయంగా రహదారి ఏర్పాటు చేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు రైతులు ప్రశాంత్ సేవా దృక్పథాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు దాసరపు లక్ష్మణ్,వెంకట్ రెడ్డి,సమ్మిరెడ్డి,కోమల్ రెడ్డి, సంపత్,రాజిరెడ్డి,కుమార్, కొండల్ రెడ్డి గ్రామ రైతులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

### కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి

కరీంనగర్ క్రైం, జూన్ 20,ప్రజాజ్యోతి: ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి హెచ్చరించారు,శుక్రవారం కొత్తపెల్లి మండలం బావుపేట గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు,ఈ సందర్భంగా రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం ఉదయం బావుపేట వద్ద కొత్తపల్లి ఎస్సై ,పోలీసు సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమతి లేని అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను,ఇద్దరు డ్రైవర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి తహసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగిందన్నారు,ఇసుక అక్రమ రవాణా ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిస్తే దాని గురించి పోలీసులకు తెలియజేయాలని ప్రజలను సిఐ కోరారు.



## కాంగ్రెస్ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం

చొప్పదండి, జూన్ 20(ప్రజా జ్యోతి): చొప్పదండి లోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం అన్నదాన



కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి స్వర్గీయ మేడిపల్లి రూపాదేవి యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో స్పాట్ అడ్మిషన్స్

ఇల్లందకుంట,జూన్20( ప్రజాజ్యోతి ): ఇల్లందకుంట మండలం టేకుర్తి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ కోసం సోమవారం విద్యార్థులు హాజరు కావాలని ప్రిన్సిపాల్ ఐలయ్య తెలిపారు. 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు మిగిలిన సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్ పొందాలని అన్నారు. బాలికలకు హాస్టల్ సౌకర్యం ఉందన్నారు. ఇంటర్ లో ఎంపీసీ బైపిసి సీఈసీ గ్రూపులతో పాటు వృత్తి విద్య కోర్సులు బ్యూటీ, వెరీ నైస్ ఐటీ మీడియా కోర్సులు కలవు. ఇతర వివరాలకు 9492216333 సంప్రదించగలరని తెలిపారు.



# శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నిర్మాణానికి విరాళం ప్రకటించిన యూఫ్ టీవీ సీఈవో

వీణవంక, జూన్ 20(ప్రజా జ్యోతి): వీణవంక మండలకేంద్రంలో గంగారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నిర్మాణానికై ఆలయ కమిటీ సభ్యులు,గంగారం గ్రామస్తులు ఆర్థికసహాయం చేయాలని యూఫ్ టివి సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి ని సంప్రదించగా ఆలయ నిర్మాణానికి గ్రామ అభివృద్ధిలో భాగంగా 50,116 రూపాయలు తన అనుచరులచే అందజేశారు.గంగారం మాజీ సర్పంచ్ ఆలయ కమిటీ చైర్మన్ పింగిలి కోమల్ రెడ్డి మాట్లాడుతూ వీణవంక ముద్దుబిడ్డ యూఫ్ టీవీ సీఈఓ ఉదయ్ నందన్ రెడ్డి



దగ్గరికి గ్రామస్తులతో వెళ్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అడగగానే నేనున్నానని మీ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని చెప్పడం జరిగింది. గంగారం గ్రామానికి కరోనా విపత్తులో కాలంలో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు కూడా అందజేశారు. మాగ్రామఅభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నందుకు పాడి ఉదయ్ నందన్ రెడ్డి నాతరపున మా గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటీసీ దాసారపు ప్రభాకర్ ఆలయ చైర్మన్- పింగిలీ కోమల్ రెడ్డి,వైస్ చైర్మన్ కాసం సంపత్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు పుల్లూరు కుమార్, కూరపాటి కుమారస్వామి, బైరెడ్డి సాయిరెడ్డి,వెన్నంపల్లి నారాయణ,అమృత ప్రభాకర్, మంతెన శ్రీధర్,గంగారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సొంతింటి కలకు శ్రీకారం: డాక్టర్ మట్టా

సత్తుపల్లి, జూన్20(ప్రజా జ్యోతి):
నిరుపేదలు సొంత ఇంటి కల నెరవేరాలన్నా,అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే అది సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. శుక్రవారం వేంసూర్ మండలం కల్లూరుగూడెం గ్రామానికి చెందిన 25 మందికి ఇటీవల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో



వాటి పట్టాలను పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్ల నుండి సొంతింటి కల గానే మిగిలిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాల లోపే ఎలక్షన్ లో ఇచ్చిన హామీలే కాకుండా,ఇవ్వని హామీలు కూడా అమలు పరుస్తూ నిరుపేదలకు అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, నిరుపేదలకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేసి రాష్ట్ర అభివృద్ధిలో ముందు ఉంచుతున్నారని వారికి ధన్యవాదాలు తెలియజేశారు. మంజూరైన ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని,రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులందరికీ కచ్చితంగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్ర మంత్రులు భవిష్యత్తు ఆలోచనతోటి నిరుపేదలకు చక్కటి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ,ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు,కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, రఫీ,యూనిస్,రామారావు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పెన్షన్ విధానాలను వ్యతిరేకంగా ఈనెల 23న నిరసన

సత్తుపల్లి, జూన్20(ప్రజా జ్యోతి):
పెన్షనర్లను విభజించి, పాలించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈనెల 23న ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపునిచ్చింది. ఆ సంఘం శుక్రవారం సత్తుపల్లి లోని



కార్యాలయంలో కేశవరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించింది.కొత్త పెన్షన్ విధానాన్ని బిల్లు రూపంలో పార్లమెంటులో 2025లో ప్రవేశపెట్టిందని,అది చట్టంగా మారి పెన్షనర్ల ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నదని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.పెన్షనర్లను కొత్త పాతవిగా విభజించి నిర్ణయాలను తీసుకునే అధికారాన్ని కేంద్రం హస్తగతం చేసుకుంటున్నదని,దీన్ని నిరసిస్తూ ఈ నెల 23న దేశవ్యాప్త నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. కేంద్ర విధానాలను అడ్డుకోక పోతే భవిష్యత్తులో రాష్ట్రప్రభుత్వం కూడా ఇదే విధానాలను అనుసరించే ప్రమాదం ఉన్నదని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.సత్తుపల్లిలో నిర్వహించే కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియచేయాలని సమావేశం లో పసల్గొన్న నాయకులు కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తుపల్లి యూనిట్ నాయకులు కేశవరెడ్డి, రామిశెట్టి సుబ్బారావు,కమలకుమారి,అద్దంకి వెంకటరత్నం, సాంబశివరెడ్డి,ఏయస్.ప్రకాశరావు,బోడేపూడి బాబు,బూరుగు దాసు,మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రాష్ట్ర మహాసభలు ప్రారంభం

### టియుసిఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్

సత్తుపల్లి, జూన్20(ప్రజాజ్యోతి):
నేటి నుంచి ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టియుసిఐ) రాష్ట్ర ప్రథమ మహాసభ నిజామాబాదులో ప్రారంభం కానున్నాయని,దీనికి కార్మికులు అధిక సంఖ్యలో



పాల్గొన్నీ విజయవంతం చేయాలని టీయుసిఐ కోశాధికారి అమర్లపూడి శరత్ కార్మికులకు పిలుపునిచ్చారు.స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు, ఎంత కష్టపడి తమ ప్రాణాలను లెక్కచేయకుండా సాధించుకున్న చట్టాలను నేడు స్తబ్దత గా ఉందని,44 చట్టాలను 4 కోడ్స్ గా మార్చాలని కార్మికుల హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని వారు అన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించడంలో పూర్తిగా విఫలమైనదని, ధరలకు అనుగుణంగా వేతనాలు సవరించాలి కానీ ప్రభుత్వాలు గత 12 సంవత్సరాల నుంచి కనీస వేతనాలు జీవో లను విడుదల చేయకపోవడం అత్యంత దారుణమైన విషయమని, రాష్ట్ర ప్రభుత్వం ఫైనల్ చేసిన 5 జీవోలను కూడా నేటికీ ముద్రించకపోవడం సిగ్గుచేటనని అన్నారు. ఒకపక్క తేరాలు ఆకాశాన్ని తాకుతున్నాయని చాలించాలని వేతనాలతో జీవిస్తున్న శ్రమ వర్గానికి తక్షణమే వేతనాలు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత శతాబ్ద కాల ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం కోసం టి యు సి ఐ మొదటి మహాసభ నిజాంబాద్ లో నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్మికులందరూ పాల్గొని శనివారం జరగబోయే బహిరంగ సభను విజయవంతంగా చేయాలని వారు కార్మికులను కోరారు.

## రిలయన్స్ పెట్రోల్ బంకును ప్రారంభించిన డాక్టర్ మట్టా

సత్తుపల్లి, జూన్20(ప్రజా జ్యోతి):
పట్టణ శివారులోని మెయిన్ రోడ్ లో గల రిలయన్స్ పెట్రోల్ బంక్ ను రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి దినదినాభివృద్ధి చెందటం అందరికీ ఉపయోగం అని, ఇలా ఏదో ఒక వ్యాపారం



పెడుతుంటే,ఎంతో కొంత మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయని, మంచి క్వాలిటీ ఆయిల్ ప్రజలకు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని పసుమర్తి శ్రీనివాసరావును అభినందించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు,వనమా వాసు,కమల్ పాషా, దొడ్డ శ్రీనివాసరావు, నడిపల్లి లక్ష్మీనారాయణ,రఫీ,చారి గఫార్,రామారావు, షరీఫ్, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి లు ఉన్నారు.

# విపత్తుల నిర్వహణకు పకడ్బందీగా సన్నద్ధం కావాలి

**3 నెలల పాటు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు జిల్లాలో స్టేషన్ చేసే విధంగా చర్యలు**

**వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను గుర్తించాలి**

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**విపత్తుల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష**

ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:
విపత్తుల నిర్వహణకు పకడ్బందీగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి విపత్తుల నిర్వహణపై ఎన్డిఆర్ఎఫ్ బృందం, సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన భారీ వరదల



నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 3 నెలల పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు స్టేషన్ లో ఉండేలా చర్యలు చేపట్టి, అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా అధికారులు పూర్తి చేయాలని తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్ లను ముందుగా గుర్తించాలని, అవసరమైన పక్షంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లను కూడా రిహాబిలిటేషన్ సెంటర్ గా ఏర్పాటు చేయాలని, ఏ ప్రాంతం ప్రజలను ఏ సురక్షిత ప్రాంతానికి తరలిస్తారు అనే విషయమై మ్యాపింగ్ చేసి సోమవారం నాటికి వివరాలు అందించాలని అన్నారు.వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో హెలికాప్టర్ అందుబాటులో పెట్టుకోవాలని, వరద సమయంలో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు, జేసిబి , క్లినింగ్ ఎక్విప్మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలని అన్నారు.వరద తర్వాత పారిశుధ్య నిర్వహణకు సంబంధించి సిబ్బంది, జవాన్ లను ఇళ్ల వారీగా కేటాయించాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన బ్లాంకెట్, బట్టలు, ఆహార సామాగ్రి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సిద్ధం చేసుకోవాలని అన్నారు.విపత్తుల సమయంలో ప్రజలు ప్యానిక్ కాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, జిల్లా యంత్రాంగంతో ఎలా సహకరించాలి వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ప్రతి మండలంలో విపత్తు నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉంచుకోవాలని, వాటి పనితీరు ఒక్కసారి చెక్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సన్నద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఎన్డిఆర్ఎఫ్ బృందం కమాండర్ ఎస్. గౌతం, ఏ.ఎస్.ఐ మద్దిలేటి, హెడ్ కానిస్టేబుల్స్ జగదీష్, సురేష్ కుమార్, కానిస్టేబుల్స్ రియాజుద్దీన్ , కె. జనార్ధన్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు

### టిజిఏఎన్బి డైరెక్టర్ సందీప్ శాండిల్య

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:
స్థానిక మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని





తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో టి జి ఏ ఎన్ బి డైరెక్టర్ సందీప్ శాండిల్య అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా హైదరాబాదు నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ అధికారులతో తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో టి జి ఏ ఎన్ బి డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది జూన్ 26వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని జూన్ 20 నుంచి 26 వరకు వారం రోజుల పాటు రాష్ట్ర, జిల్లాల స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు, మాదక ద్రవ్య రహిత జీవనం కోసం యువతను, విద్యార్థులకు భాగం కల్పించడం, యోగా, ధ్యాన కార్యక్రమాలు, ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్ షాప్ లు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు, చిత్రలేఖన పోటీ, వ్యాసరచన పోటీలు, సైకిల్, బైక్ ర్యాలీలు వంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు.ప్రస్తుత పరిస్థితులలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, దానివల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని అన్నారు . విద్యాలయంలో డ్రగ్స్ రహిత వాతావరణాన్ని నెలకొల్పడానికి తమ సహకారం ఎల్లవేళలా అందజేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అనేది వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబం, సమాజం, దేశం పైన కూడా ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా నైతిక విలువలు, సరైన జీవన శైలిని అలవర్చుకొని ఉజ్వల భవిష్యత్తుకు,విద్య పురోగతి వైపు చైతన్యవంతం కావాలని విద్యార్థులకు సూచించారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో తీసుకుంటున్న కార్యక్రమాలు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఈ సందర్భంగా వివరించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు ,సిఐ స్వామి పాల్గొన్నారు.

## ఆరోగ్య సమాజానికి యోగా అద్భుత మార్గం

### భారతీయ సంస్కృతికి ప్రపంచ గుర్తింపు తీసుకొచ్చిన యోగా :మాజీ ఎంపీ నామ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
స్థానిక జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష



నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. యోగా మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, శారీరకంగా మరియు మానసికంగా సమతుల్యం సాధించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రోజువారీ జీవనశైలిలో యోగాసనాలు, ధ్యానం, శ్వాసాభ్యాసాలను అనుసరించడం ద్వారా ఒత్తిడి, ఆందోళనల నుంచి విముక్తి లభిస్తుందని వివరించారు. యోగా వ్యక్తిత్వ వికాసానికి, లోతైన ఆలోచనశక్తి పెంపునకు, శాంతి, సౌఖ్యం, ఐక్యతను అందించే శక్తిమంతమైన సాధనమని అభివర్ణించారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతిరోజూ కనీసం ముప్పై నిమిషాలు యోగా చేయాలని సూచించారు. యువత దీన్ని జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. తన దినచర్యలో భాగంగా ప్రతి రోజు యోగా చేస్తానని నామ తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతలో చైతన్యం పెంచేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో యోగా కార్యక్రమాలను ప్రోత్సహించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని నామ ఆకాంక్షించారు.

## సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ఇల్లందు, జూన్ 20, ప్రజాజ్యోతి:
పట్టణంలోని సింగరేణి స్కూల్ గ్రౌండ్ నందు నేడు నిర్వహించనున్న భారీ బహిరంగ సభ స్థలాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొననున్న బహిరంగ సభ ఏర్పాట్లపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా, సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని అధికారులకు, పార్టీ నేతలకు



సూచించారు. ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని ప్రజలు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను, ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎమ్మెల్యే పిఏ రాజేష్, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు డి శివకుమార్, చెన్నూరి కృష్ణ, ఎర్రసంగి ఎంకన్న, సైదా మియా తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఉల్లాసంగా ఒలంపిక్ డే రన్

### –పాల్గొన్న ఎమ్మెల్యే, పీవో, ఏఎస్పీ

భద్రాచలం, జూన్ 20(ప్రజాజ్యోతి ):
జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా





పాల్వంచలో 18న ప్రారంభమైన ఒలింపిక్ రన్ శుక్రవారం భద్రాచలానికి చేరుకుంది. భద్రాచలంలో ఒలంపిక్ జ్యోతిని క్రీడాకారులు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు అందజేశారు. ఈ రన్ లో ఎమ్మెల్యేతో పాటు ఐటీడీఏ పీవో రాహుల్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ లు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో 400 మీటర్ల అథ్లెటిక్స్ ట్రాక్ కోసం ఐదెకరాలు సేకరించాలని, త్వరలోనే ఆ ట్రాక్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు. ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ భద్రాచలం పరిసర ప్రాంతంలో గిరిజన క్రీడాకారులు అద్భుతంగా రాణిస్తున్నారని వారికి తమవంతు సహకారం ఉంటుందన్నారు. ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ యువత గంజాయి వంటి చెడు వ్యసనాలకు లోనుకాకుండా క్రీడల వైపు మళ్లాలని యువతను కోరారు. భద్రాచలం పట్టణాన్ని గంజాయి రహిత పట్టణంగా మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్రెడ్డి, చైర్మన్ కె.మహిధర్, చీఫ్ పాటర్న్ నాగసీతారాములు, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ పి.నాగేంద్రబాబు, భద్రాచలం కన్వీనర్ గిరిప్రసాద్, జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు దాట్ల రాజు, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ట్రెజరర్ కుంచాల రమేష్, ఉదయ్కుమార్, జిల్లా పవర్లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి రామిరెడ్డి, పీడీలు శ్వేత, దుర్గారావు, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న రాజేష్

ఇల్లందు, జూన్ 20, ప్రజాజ్యోతి:
రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా. అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ వీ. పాటిల్ ల చేతుల మీదుగా శుక్రవారం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల



ల్యాబ్ టెక్నీషియన్ ఎస్. రాజేష్ ప్రశంస పత్రం అందుకున్నారు. జిల్లాలోని 7 టివివిపి వైద్యశాలల్లో వివిధ స్థాయిలకు చెందిన 81 మంది కష్టపడి, అంకితభావంతో పనిచేసే సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది.

## 29, 30న ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ చికిత్సా శిబిరాలు

### –శిబిరాల పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్

భద్రాచలం, జూన్ 20(ప్రజాజ్యోతి ):
భద్రాచలం, దుమ్ముగూడెం గ్రామాల్లో 29, 30 తేదీల్లో ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ చికిత్సా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని దీనికి సంబంధించి శిబిరాల పోస్టర్లను కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎల్.కాంతారావు మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కళాశాల, లయన్స్ క్లబ్, వికాసతరంగిణి ఆధ్వర్యంలో ఎస్ఆర్ఎఐ వాసవీ అసోసియేషన్ యూఎస్ఏ సహకారంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మార్గదర్శకత్వంలో పేదప్రజలు, గిరిజన సంక్షేమం ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్సా శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరం 29న భద్రాచలంలో మారుతి నర్సింగ్ కళాశాల, 30న దుమ్ముగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తారని, ఈ శిబిరాల్లో క్యాన్సర్ లక్షణాలు ఉన్న వారికి ప్రఖ్యాత కేన్సర్ వ్యాధి చికిత్సలో నిపుణులైన ఎంఎన్ జే కేన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ 1000 పడకల ఆసుపత్రి బృందంతో పాటు భద్రాచలం స్త్రీ వైద్యనిపుణులు జయభారతి, సర్జికల్ అంకాలజిస్ట్ మధుమోహన్రెడ్డిలచే నిర్వహిస్తారని, ఈ శిబిరంలో ఆరోగ్యశ్రీ వారికి ఉచితంగా వైద్యం అందించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.సూర్యనారాయణ, జగదీష్, బి.రాజారెడ్డి, సుబ్బరాజు, మోహనరావు, కామేశ్వరరావు, సుదర్శనరావు, వెంకటాచారి, రాజశేఖర్, పాకాల దుర్గాప్రసాద్, కమలా రాజశేఖర్, భానుప్రసాద్, ఆదినారాయణలు పాల్గొన్నారు.





## గుండెపోటుతో మరణించిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

టేకులపల్లి,జూన్20,ప్రజాజ్యోతి:
మండలనికి చెందిన రాయల రమేష్ గుండెపోటుతో మరణించారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్యఆయన ఇంటికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని అందించారు.



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్లావత్ రెడ్యా నాయక్ ,బండ్ల శ్రీనివాసరావు, బండ్ల రజిని,భూక్య సర్దార్ నరసయ్య,ధర్మ , తులసీ,సాయి,తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవిన్యూ సదస్సులో భూ సమస్యలకు పరిష్కారం

### తహసిల్దార్ చంద్రశేఖర రావు

రాయపోల్ జూన్ 20 ప్రజా జ్యోతి. భూ సమస్యలకు రెవెన్యూ సదస్సుల ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని దౌల్తాబాద్ మండల తాహసిల్దార్ చంద్రశేఖర రావు అన్నారు. భూభారతి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని మల్లేశం పల్లి గ్రామంలో భూ సమస్యలపై రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని రైతులు భూ సమస్యలపై వివిధ రకాల భూ దరఖాస్తులను అందజేశారు. రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిని ఆన్ లైన్లో నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులు వాటి వివరాలు నమోదులో ఎలాంటి తప్పిదం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించడం



జరుగుతుందని తహసిల్దార్ చంద్రశేఖర రావు తెలిపారు. రెవిన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని సమస్యలను సాధ్యమైనంతవరకు పరిష్కారం చేస్తామని పేర్కొన్నారు. భూభారతి చట్టంలో రైతుల సమస్యలు తప్పనిసరిగా పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా జరిగిన భూభారతిలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడమే లక్ష్యంగా సిబ్బంది కృషి చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్. ఉమ్మడి మండల సీనియర్ నాయకులు మల్లేశం పల్లి మాజీ సర్పంచ్ దార సత్యనారాయణ మండల సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్. జూనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్. సౌజన్య. శ్రావణ్. గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బోనాల జాతర ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

టేకులపల్లి,జూన్20,ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం నాయకుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ కనకాల కట్ట మైసమ్మ అమ్మవారి బోనాల జాతర ఈనెల 26వ తేదీ గురువారం హైదరాబాద్



కనకాల కట్ట మైసమ్మ గుడి లోయర్ ట్యాంక్ బండ హైదరాబాద్ వద్ద జరుగు బోనాల జాతరకు ఆహ్వాన పత్రికలను తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల ఉషారాణి ఆధ్వర్యంలో శుక్రవారం టేకులపల్లి లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆమెడ రేణుక,మండల అధ్యక్షుడు పోరండ్ల రామనర్సయ్య , మండల మహిళ అధ్యక్షురాలు రమ,మండల నాయకులు ఆమెడ నాగభూషణం, సాంబయ్య, భాస్కరు,ఉమా తదితరులు పాల్గొన్నారు.

## నేడు గ్రావిటి స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

టేకులపల్లి, జూన్ 20, ప్రజాజ్యోతి: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా టేకులపల్లి గ్రావిటి స్కూల్లో భద్రాచలం జిల్లా సేవ భారతీ ఆధ్వర్యంలో యోగా ఉ



ంటుందని టేకులపల్లి గ్రావిటి స్కూల్ నిర్వహకులు బోడ పుణ్య నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం 21 జూన్ తేదిన సాయంత్రం 3 గంటలకు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కాళేశ్వరం దండగమారి ప్రాజెక్ట్

### దానిపై మరిన్ని నిధులు వృధా చేయడం తగదు
### సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,జూన్20(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు దండగమారి ప్రాజెక్ట్ అని, దానిపై అనవసరంగా నిధులు వృధా చేయవద్దని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే



జరగాల్సిన నష్టం జరిగిందని, ఇంకా నష్టాలను ప్రజలపై రుద్దవద్దన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు తీసేసి.. వాటిలోని పైపులను వాడుకోవాలని సూచించారు. ఆ మూడు బ్యారేజీల మరమ్మతులకు రూ.20వేల కోట్లు ఖర్చు అవుతోందని, అంత ఖర్చు పెట్టినా వరద ఉధృతి వల్ల బ్యారేజీలు కొట్టుకుపోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారని అన్నారు. ఆ మూడు ప్రాజెక్టులకు పెట్టే ఖర్చుకు బదులు ప్రాణహిత పూర్తి చేస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. 3 ప్రాజెక్టులు తీసేయడం వల్ల కేవలం రూ.10వేల కోట్ల నష్టం వస్తుంది. వీటికి మరమ్మతులు చేసే బదులు శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులో గోదావరిపై 14 చిన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం వృథా అని నేను చెప్పలేదు. కేవలం ఆ మూడు బ్యారేజీలపై మాత్రమే మా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం. తెలంగాణను సంప్రదించకుండా ఏపీ సీఎం చంద్రబాబు ప్రాజెక్టులు చెపడుతున్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఆపేయాలి. పరివాహక ప్రాంతాల వారీగా నిబంధనల మేరకు నీటి వాటాలు జరగాలి. ఇద్దరు సీఎంలు కూర్చొని బనకచర్ల ప్రాజెక్టుపై మాట్లాడుకోవాలన్నారు. నీటి ప్రాజెక్టులపై రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు. పోలవరం ప్రాజెక్టు కడుతున్న ఏపీకి కొత్త ప్రాజెక్టులు ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే కూనంనేని కోరారు. ఉన్న ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలన్నారు.

# కొండలను పిండి చేస్తున్న పారిశ్రామికవేత్తలు..

- వేలంలో అమ్ముడు పోని చిత్తరమ్మ గుట్ట
- దేవాలయ భూమిని అమ్మి సొమ్ము చేసుకోవాలని చూస్తున్న అధికారులు
- పరిశ్రమలకు అక్రమంగా కట్టబెడుతున్న అధికారులు
- ఇదే అదనుగా పరిశ్రమల విచ్చలవిడి తవ్వకాలు
- రాత్రింభవళ్లు బండ, మట్టి రవాణా






మనోహరాబాద్, జూన్ 20 ( ప్రజా జ్యోతి) మండలంలోని కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామిక వార్డులో చిత్తారమ్మ గుట్ట అమ్ముడు పోతలేదని టి జి ఐ సి అధికారులు ఏకంగా భూమి అమ్మకుండానే గుట్టనే అమ్మివేశారు. ఇదే అదునుగా పలు పరిశ్రమలకు సంబంధించిన యజమాన్యాలు మైనింగ్ అనుమతి లేకుండా పట్టపగలే యధేచ్చగా టిప్పర్ లారీలతో బండరాళ్లు, మట్టిని అక్రమంగా తమ పరిశ్రమలకు రవాణా చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా అధికారులు ఆ ఆలయ భూమిని అమ్మి సొమ్ము చేసుకోవాలని చూసారు. కానీ ఆ భూములు కొనడానికి ఎవరు ముందుకు రాకపోవడం తో ఆలయ పరిధిలోని కొండలపై అధికారుల కన్నుపడింది. కొందరు పారిశ్రామిక వేత్తలు ఆ కొండలకు కానీ, ఆలయ భూములకు గాని ఎలాంటి మైనింగ్ అనుమతులు తీసుకోకుండా రాత్రింభవళ్లు కొండను పిండిచేసి అక్రమంగా రవాణా చేస్తున్నారు. కోట్ల విలువచేసే వాటిని అధికారులు పరిశ్రలకు అక్రమంగా కట్టబెట్టడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. దీని వెనుక కొందరు అధికారుల హస్తం ఉందని భావిస్తున్నారు. వేలం వేసి కట్టబెడితే ప్రభుత్వానికి దండిగా ఆదాయం వచ్చేదని, అక్రమంగా గుట్టను పరిశ్రమలకు కట్టబెట్టడం ఏంటని స్థానికులు వాపోతున్నారు. కాగా.. ఈ విషయమై పారిశ్రామికవేత్తలను ప్రజాజ్యోతి రిపోర్టరు ప్రశ్నించగా టి జి ఐ ఐ సి కమిషనర్ వీరస్వామి వద్ద నుంచి అనుమతి పొందామని పారిశ్రామికవేత్తలు తెలిపారు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మాకు సపోర్టుగా ఉన్నారంటూ.. . ఇతర గ్రామాల నుంచి మట్టి రవాణా పారిశ్రామిక వాడలోకి రవాణా జరుగుతే రాత్రికిరాత్రి నిలిపివేస్తారు. ఇప్పుడు నడిపించే మా టిప్పర్ లారీలను ఆపమని ప్రజా జ్యోతి %శ్రీ%తో సవాల్ చేశారు. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకొమ్మని దమ్ముంటే ఆపమని పారిశ్రామికవేతలు ఇష్టా రాజ్యాంగ ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి గ్రామంలో ఉపాధి లేని వారికి ఈ అవకాశం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

**టి జి ఐ సి కమిషనర్ వీరస్వామి వివరణ :**

కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో గుట్టగా మిగిలిపోయిన భూమి చిత్తరమ్మ గుట్టను ఎవరు కొనుగోలు చేస్తలేరని ఆ భూమిలో ఉన్న బండరాళ్లను, మట్టిని ఓ పరిశ్రమకు అమ్మడం జరిగిందని టి జి ఐ ఐ సి కమిషనర్ వీరస్వామి తెలిపారు. అమ్ముడు పోని భూమిని చదును చేసే బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంది కానీ అధికారులైన మీరు ఎలా అమ్ముతారని ప్రజాజ్యోతి నిలదీయగా.. మీకేం అవసరం అంటూ ఓ పత్రిక విలేఖరి అన్న గౌరవం కూడా లేకుండా మాట్లాడారు. సంబంధిత లావాదేవీలపై ప్రశ్నించగా మీరు ఏం రాస్తారో రాసుకోండి అంటూ ప్రజా జ్యోతి విలేకరిపై దురుసుగా ప్రవర్తించారు.. ఈ విషయం ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు జి రమేష్ ఖండిస్తూ. టి జి ఐ సి ఎండి వంశీ రెడ్డి, కమిషనర్ వీరస్వామిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల కమిషనర్ వీరస్వామిపై ఆర్టిఐ చట్టం ప్రకారం విచారణ జరపాలని ప్రెస్ క్లబ్ తరుపున త్వరలో టిజిఐఐసి ఎండీ ని కలిసి కోరనున్నారు.

## మల్లన్న,కొండపోచమ్మ సాగర్ భూ నిర్వాసితులకు అర్ అండ్ ఆర్ ప్యాకేజి అందించాలి

రాయపోల్ జూన్ 20 ప్రజా జ్యోతి: మల్లన్న సాగర్,కొండపోచమ్మ సాగర్ భూ నిర్వాసుతులకు ఉపాధి హమి పనులను అమలు చేయాలని, పెండింగ్ అర్ అండ్ అర్ ప్యాకేజి ని అందజేసి ఆత్మ హత్యలను ఆపాలని జిల్లా ఇన్ చార్జి మంత్రి ,రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కల్పన,గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి కి దళిత బహుజన ఫ్రంట్ విన్నవించింది. శుక్రవారంనాడు ప్రజ్ఞాపూర్ హరిత హెటల్ వద్ద మంత్రి వివేక్ కు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి లు సన్మానించి వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, రాష్ట్ర కార్యదర్శి ఎగొండ స్వామి మాట్లాడుతూ జిల్లాలో ని గజ్వేల్, ములుగు మండలాలకు గత ప్రభుత్వ హయం లో బలవంతంగా తరలించబడ్డ మల్లన్న సాగర్,కొండపోచమ్మ సాగర్ భూ నిర్వాసితులకు పూర్తి స్థాయిలో భూ సేకరణ చట్టం 2013 ప్రకారం అర్ అండ్ ప్యాకేజీ, నష్టపరిహారం అందజేయకపోవడంతో భూనిర్వాసితులు ఆత్మహత్యలకుబపాల్పడుతున్నారన్నారు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితులలో నేటికి 600 మందికి అర్ అండ్ అర్ ప్యాకెజి అందలేదని. అధె విధంగా 800 మంది ఒంటరి స్త్రీల కు సైతం అర్ అండ్ అర్ ప్యాకేజి అందించలేదని. మరో 1000 మంది కి 400 ఎకారాలకు నష్టపరిహారం అందలేదని, 18 సంవత్సరాల నిండిన కొంతమంది వయొజనులకు సైతం అర్ అండ్ అర్ ప్యాకేజి అందలేదు. 1600 మంది నిర్వాసితులకు ప్లాట్లను అందజేస్తు సర్టిఫికేట్ లను ఇచ్చినప్పటికీ ప్లాట్ స్థలాలను చూపలేదన్నారు. ఉపాధిహమి పనులను చూపించాలి. మల్లన్న సాగర్ లోని 14 నిర్వాసిత కాలనిలైన ఎర్రవళ్ళి లో 629 , కుటుంబాలు,సింగారం లో 330 మంది



,లక్ష్మాపూర్ లో మంది,రాంపూర్ లో 110, మంది,వేములఘాట్ లో 610 కుటుంబాలు, పల్లెపహడ్ లో 468 కుటుంబాలకు ఉపాధి కూలీ కుటుంబాలకు జాబ్ కార్డులున్నప్పటికి గత అయిదు సంవత్సరాలుగా పనులు చూపించక పొవడంతో కూలీలు అర్ధాకలితో జీవిస్తున్నారని మంత్రి కి విన్నవించినట్లు డిబిఎఫ్ నేతలు శంకర్,ఎగొండ లు తెలిపారు. ఉపాధి హమి పనులను కల్పించి ఉపాధి హమి చట్టాన్ని పరిరక్షించాలని కోరారు. భూ నిర్వాసితు కాలనిలలో స్మశాన వాటికలు,కమ్యూనిటీ హల్ లు,పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలు,గ్రామ పంచాయతి భవనసలు నిర్మించిన కనీస వసతులను కల్పించాలన్నారు. కొండపోచమ్మ సాగర్ మామిడ్యాల గ్రామం లో నష్టపరిహారం అందక పోవడంతో దాచరం అనిల్ అనే నిర్వాసితుడు ఆత్మహత్య కు పాల్పడ్డాడని, అ కుటుంబాన్ని అదుకొవాలి.కనుక అందరికి నష్టపరిహారం అందజేయాలని కొరారు. ఇందిరమ్మ ఇండ్ల ఎస్సీ లబ్దిదారులకు అడ్వాన్స్ ఇవ్వాలి. ఇందిరమ్మ ఇండ్లు మంజూరై ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఎస్సీ లబ్దిదారులకు అడ్వాన్స్ ఇవ్వాలని జిల్లా ఇన్ చార్జి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ కు డిబిఎఫ్ నేతలు శంకరగ,ఎగొండలు విన్న వించారు. పేదల ఇండ్ల సొంత ఇంటి కళ నేరవేర్చాలని కొరారు.గజ్వేల్ లో గత ప్రభుత్వం నిర్మించిన 1200 డబుల్ బెడ్ రూమ్ లకు లాటరీ ద్వారా ఎంపిక చెసిన లబ్దిదారులకు ఇండ్లను కేటాయించాలని విన్నవించారు.దాచారం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను అందజేయాలని కొరారు

## కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం

**మొదటిపేజీ తరువాయి..**

వ్ఆయఖ్యలు చేశారు. ఇకపోతే సంబంధం లేని పంచాయతీ ఎన్నికలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడటం సరికాదని ఆయనకు సూచించినట్టు తెలిపారు. న్యాయస్థానంలో ఉన్న అంశంపై పొంగులేటి మాట్లాడటంపై తాను అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వివరించారు. పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు మాట్లాడిన మాటలే తప్ప వేరే ఉద్దేశం కాదని పొంగులేటి చెప్పినట్లు వివరించారు. న్యాయస్థానం తీర్పు తర్వాతనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయని పీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు. మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా తమ పరిధిలో లేని అంశాలను మాట్లాడవద్దని సూచించారు. ఇతరుల శాఖల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారు. విధానపరమైన అంశాల విషయంలో పార్టీపరంగా చర్చించి, మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్న అంశాలపై మాట్లాడితే ఎలాంటి అభ్యంతరం ఉండదని వివరించారు. అలా కాకుండా అంతర్గతంగా మాట్లాడుకున్న అంశాలను మీడియాతో మాట్లాడవద్దని మాత్రమే తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో తానే అభ్యర్థిని అని అజహరుద్దీన్ మాట్లాడటంలో తప్పు లేదన్న మహేశ్‌కుమార్‌గౌడ్.. గతంలో పోటీ చేసినందున తిరిగి తననే పోటీలో నిలుపుతారన్న భావనతో చెప్పి ఉంటారని అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలన్న కృతనిశ్చయంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు వివరించారు.

## అభివృద్ధికి కొత్త నిర్వచనం తెలంగాణ


**మొదటిపేజీ తరువాయి..**

పునాదిపై నిలవాలని కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం, తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఆసిద్ధాంతానికి కట్టుబడి పని చేస్తుంది అన్నారు. పారిశ్రామికవేత్తల చర్యలు దానం కోసం కాకుండా బాధ్యత కోసం కావాలి, మీ పని ప్రశంసల కోసం కాదు సామాజిక మార్పు కోసం అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మనందరి ప్రయత్నం సంస్థల నిర్మాణం కోసం మాత్రమే కాకుండా సమాజాల శ్రేయస్సు కోసం కూడా పనిచేయాలని డిప్యూటీ సీఎం ఉద్బోధించారు. కార్పొరేట్ సంస్థలు %జూ=% (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులు ఖర్చు చేసేందుకు తెలంగాణ రాష్ట్రం సరైన వేదిక అన్నారు. ఈ రాష్ట్రంలో మీరు అనుకున్న లక్ష్యాలను నూటికి నూరు శాతం నెరవేర్చడమే కాదు, ప్రతి పైసాను పారదర్శకంగా ఖర్చు చేసేందుకు అవకాశం ఉందని దేశవ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో %జూ=% నిధులు ఖర్చు చేయాలని పిలుపునిచ్చారు. పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం అనువైన ప్రాంతం అన్నారు. ఇక్కడ అనుకూలమైన అందరికీ సరిపోయే వాతావరణం, భాషా సమస్య లేదు, శాంతిభద్రతలు, తక్కువ ధరకు పుష్కలంగా లభించే మానవ వనరులు, అన్నిటికీ మించి ఫ్రెండ్లీ గవర్నమెంట్ ఇక్కడ ఉందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఈ దేశంలోని రాష్ట్రాలతో కాదు అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతుంది అన్నారు. హెల్త్, ఫార్మా, ఐటీ, ఫుడ్ గ్రెన్స్ వంటి రంగాల్లో తెలంగాణ ది తిరుగులేని ప్రస్థానం అన్నారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో పేద విద్యార్థులకు విద్యను అందించాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అని తెలిపారు. ఒక్కో పాఠశాలను 25 ఎకరాల క్యాంపస్లో, ఒక్కో పాఠశాలను 200 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్నాం అన్నారు. మొదటి దశలో నియోజకవర్గానికి ఒక పాఠశాల చొప్పున 100 పాఠశాలలు మంజూరు చేసాం అన్నారు. స్కూల్స్ నిర్మించడం కాదు వాటిని నిర్వహించడమే సమస్య అని ఓ మిత్రుడు సూచించారు. ఈ నేపథ్యంలో నిర్వాణ కోసం కార్పొరేట్ కంపెనీలను సంప్రదించగా గొప్ప స్పందన కనిపించింది ఆ పాఠశాలలన్నిటిని నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని కార్పొరేట్ కంపెనీలు 15 రోజుల వ్యవధిలోనే హామీ ఇవ్వడం గమనార్హం అన్నారు. గతంలో నిర్మించిన 100 ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నాం, ఈ కార్యక్రమానికి ప్రసిద్ధ కార్పొరేట్ కంపెనీలు ముందుకు వచ్చాయని డిప్యూటీ సీఎం తెలిపారు. %జూ=% అంటే లాభాల్లో రెండు శాతం ప్రజాహిత కార్యక్రమాలకు కేటాయించడానికి చట్టపరమైన బాధ్యతగా చూస్తాం, కానీ నేను ఒక భిన్నమైన దృష్టి కొనాన్ని సమావేశానికి హాజరైన వారితో పంచుకోవాలని కోరుకుంటున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సమాజాన్ని పరిగణలోకి తీసుకోని అభివృద్ధి సరైనది కాదు, ప్రయోజనం లేని లాభం శూన్యమే అన్నారు. సుస్థిరత అనేది పర్యావరణానికి మాత్రమే పరిమితం కాదు అది మానవ గౌరవాన్ని కూడా కలిగి ఉండాలన్నారు, అభివృద్ధి ఫలితాలు కేవలం కార్పొరేట్ ఆఫీసులకే పరిమితం కాకూడదు అవి ప్రభుత్వ పాఠశాలలోని బాలికలకు, ఇబ్బందుల్లో ఉన్న రైతులకు, అంతరించిపోతున్న గ్రామీణ కళాకారులకు చేరాలి అన్నారు. ఉపాధి కల్పించే పరిశ్రమలను మేము ప్రభుత్వానికి విరాళాలు ఇచ్చే సంస్థలు గా కాకుండా భాగస్వాములుగా చూస్తున్నాం అన్నారు. పల్లెల్లో యువతకు గ్రీన్ స్కిల్ స్ లో శిక్షణ, మహిళా సంఘాలకు కేవలం నిధులు మాత్రమే కాకుండా యంత్రాలు, శిక్షణ, మార్కెటింగ్ పై అవగాహన కల్పించాలని ఒకేసారి నిధులు కేటాయించడం కాదు దీర్ఘకాలిక అభివృద్ధికి మార్గదర్శకులుగా మారుద్దాం అని డిప్యూటీ సీఎం అన్నారు. మీరు పని చేసే ప్రాంతాల్లో ప్రజల జీవన అనుభవాలను తెలుసుకోవాలని, స్థానిక ప్రజా సంస్థలతో కలిసి పని చేయాలని సూచించారు. నిర్మించిన భవనాలు పాతవి అవుతాయి కానీ ప్రజల నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వం వంటి అంశాలు నిరంతరం ప్రభావాన్ని చూపుతాయి అన్నారు. ప్రతి %జూ=% పథకం ప్రజలు తమ కాళ్ళ మీద నిలబడేలా చేయాలి, చేతులు చాచేలా కాదు, స్వరాజ్య స్ఫూర్తితో స్వయం విశ్వాసంతో నడవాలి అని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, నిర్వాహకులు సురేష్ చుక్కపల్లి, బారుల్ ఇస్లాం, అభిషేక రంజన్, కృష్ణ ఏదుల తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో యోగ్యత వస్తుంది

**మొదటిపేజీ తరువాయి..**

అద్భుత సాహసం ఆపరేషన్ సింధూర్ అని కొనియాడారు. ఒకే భూమి? ఒకటే ఆరోగ్యం కోసం యోగ అని అనే సంకల్పంతో ఈ ఏడాది యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని, మనమంతా ఇదే సంకల్పాన్ని తీసుకుని వసుధైవ కుటుంబ భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది యోగ మార్గాన్ని సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారని, విదేశీయులంతా యోగ మార్గాన్ని తలకెత్తుకుని ముందుకు సాగుతుంటే, ఈ నేల మీద పుట్టిన మనం యోగ మార్గానికి ఇంకెంత గౌరవం ఇవ్వాలో ఒక్కసారి ఆలోచించుకోవాలని, యోగ మార్గాన్ని అనుసరించవలసిందిగా వెంకయ్యనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, వెంకయ్యనాయుడు..కిషన్‌రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, సినీనటులు కుష్బూ, మీనాక్షి చౌదరి హాజరయ్యారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967